సాక్షి 24|7

సంగారెడ్డి

శుక్రవారం 5-1-2018


నారాయణఖేడ్‌లో పోలీసులు స్వాధీనం చేసుకున్న గుట్కా నిల్వలు

❖ జోరుగా గుట్కా రవాణా
❖ కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దుల మీదుగా జిల్లాకు..
❖ పల్లె, పట్నం తేడా లేకుండా విక్రయం
❖ అక్రమ నిల్వలు, విక్రయాలపై కొరడా
❖ 2013 నుంచి 2016 వరకు 29 కేసులు
❖ 'కల్తీ నియంత్రణ'లో వేధిస్తున్న సిబ్బంది కొరత

హద్దు మీరి..

గుట్కా విక్రయం, రవాణాపై నిషేధం ఉన్నా కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దుల మీదుగా జిల్లాకు చేరుతోంది. ఇక్కడ నుంచి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు సరఫరా జరుగుతోంది. అక్రమ రవాణా ఘటనలు తరచూ పోలీసు తనిఖీల్లో వెలుగు చూస్తుండగా, కేసులు నమోదు చేసి ఆహార కల్తీ నియంత్రణ విభాగానికి అప్పగిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా గుట్కా విక్రయాలు జోరుగా సాగుతున్నా, వాటిని నిరోధించాల్సిన ఆహార కల్తీ నియంత్రణ విభాగం సిబ్బంది కొరతను ఎదుర్కొంటోంది. దీనిని ఆసరాగా చేసుకుని గుట్కా అక్రమ రవాణా, విక్రయ ముఠాలు చెలరేగిపోతున్నాయి. -సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి

గుట్కా ఉత్పత్తి, విక్రయం, రవాణా, వినియోగం తదితరాలపై సుప్రీం కోర్టు నిషేధం విధించింది. దీని అమలు బాధ్యతను రాష్ట్రాల విచక్షణకు వదిలేయడంతో తెలంగాణతో సహా కొన్ని రాష్ట్రాల్లో నిషేధం కొనసాగుతోంది. నిషేధాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని ముఠాలు గుట్కా అక్రమ రవాణా, విక్రయాలను సంపాదన మార్గాలుగా మలుచుకున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి జిల్లాలోకి గుట్కాను చేరవేస్తూ.. ఇక్కడ నుంచి జిల్లాతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నాయి. కర్ణాటకలోని బీదర్ ప్రాంతం నుంచి ఎక్కువగా గుట్కా అక్రమంగా జిల్లాలోకి చేరుతున్నట్లు సమాచారం. గుట్కా అక్రమ రవాణా, విక్రయాలకు సంబంధించి ఆహార కల్తీ నియంత్రణ విభాగం 2013 నుంచి 2016 వరకు 29 కేసులు నమోదు చేసింది. వీటిలో కొన్ని

- మిగతా 2లో ▸

ఆరోగ్యయోగం



✧ నిత్యం యోగాతో రుగ్మతలు దూరం
✧ రోజంతా ఉత్సాహం.. హుషారు
✧ నడవడికలో సానుకూల మార్పులు
✧ విద్యార్థులకు చదువుపై ఏకాగ్రత
✧ సాధనపై ఆసక్తి చూపుతున్న జనం
✧ పెరుగుతున్న శిక్షణ సంస్థలు

వివరాలు 8-9లో ▶

బ్రెయిలీకి ఘన నివాళి



సంగారెడ్డిలో లూయీ బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న అంధులు
(ఇన్‌సెట్) స్మార్ట్ ఫోన్ వినియోగిస్తూ కనిపించిన అంధుడు

వివరాలు 16లో ▶

జీరో దందా!

★ జహీరాబాద్ కూరగాయల మార్కెట్‌లో తంతు
★ రైతుల నుంచి ఇష్టారీతిన కమీషన్ వసూలు
★ మొక్కుబడి ధరలతో నష్టపోతున్న అన్నదాతలు
★ ఆదాయానికి భారీగా గండి
★ చోద్యం చూస్తున్న అధికారులు

జహీరాబాద్:

జహీరాబాద్ కూరగాయల మార్కెట్‌లో జీరో వ్యాపారం జోరుగా సాగుతోంది. ఐదేళ్లుగా ఈ వ్యవహారం యథేచ్ఛగా నడుస్తోంది. జీరో దందాను అరికట్టి మార్కెట్ ఆదాయాన్ని పెంచే దిశగా అధికారులు చర్యలు చేపట్టక పోవడంతో వ్యాపారుల అక్రమాలకు అడ్డుఅదుపూ లేకుండా పోతోంది. రైతుల నుంచి కమీషన్ సైతం భారీగానే వసూలు చేస్తున్నారు. జహీరాబాద్‌లో ప్రత్యేకంగా మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో చెన్నారెడ్డినగర్ కాలనీకి వెళ్లే రహదారిపై వ్యాపారులు దుకాణాలను అద్దెకు తీసుకుని కూరగాయల క్రయ విక్రయాలు నిర్వహిస్తున్నారు. గతంలో సుభాష్‌గంజ్‌లో కూరగాయాల మార్కెట్ యార్డు నిర్వహించగా, కమీషన్ ఏజెంట్లతో మార్కెట్‌ను నిర్వహించే వారు. ఈ విధానంతో పలు ఇబ్బందులు వస్తున్నాయనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ వ్యవస్థకు స్వస్తి చెప్పి కమీషన్ ఏజెంట్లకు కొనుగోలు దారు లైసెన్సులను జారీ చేసింది. ఈ విధానంలో వ్యాపారులు కూరగాయలను రైతుల నుంచి కొనుగోలు చేసి ఇతర వ్యాపారులకు విక్రయించాల్సి ఉంటుంది. ఈ పద్ధతి ఎక్కడా అమలు కావడం లేదు. కొనుగోలుదారులు అనధికారికంగా కమీషన్

- మిగతా 2లో ▸


జహీరాబాద్‌లోని కూరగాయల మార్కెట్

సమాచారం

రేపు జాబ్‌మేళా

సంగారెడ్డి జోన్: జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకుల ఈనెల 6న (శనివారం) జిల్లా గ్రామీణాభివృద్ధి, సెర్ప్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు డీఆర్‌డీఓ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో రెండు ప్రైవేట్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పదో తరగతి ఆపై అర్హత కలిగి 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువకులు 6న ఉదయం 10 గంటలకు పాత డీఆర్‌డీఏ కార్యాలయంలో హాజరుకావాలన్నారు. ఆసక్తి గల యువకులు విద్యార్హత జిరాక్స్, అనుభవ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కార్డు, రేషన్ కార్డు పాస్‌పోర్టు ఫొటోలతో హాజరుకావాలన్నారు. క్లిక్ 2క్లినిక్ హెల్త్ కేర్‌లో 200, నిపూర్ సర్వీసెస్‌లో 40 ఖాళీలకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నాయి. మరిన్ని వివరాలకు 90002 58266 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

తాటిచెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి


తొలగించిన చెట్లను పరిశీలిస్తున్న గీత కార్మిక సంఘం నాయకులు

సంగారెడ్డి రూరల్: ఈత, తాటి చెట్లను నరికి వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న డిమాండ్ చేశారు. కంది మండలంలోని చిద్రుప్ప గ్రామంలో తాటిచెట్లను తొలగించిన కేఆర్ రాజుపై ఎక్సైజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. నక్కవాగు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు కేఆర్ రాజు తాటి, ఈత చెట్లను నరికి వేస్తున్నాడని ఆరోపించారు. ఒక వైపు ప్రభుత్వం తాటి, ఈత వనాలు పెంచుతుంటే కొందరు తొలగించడాన్ని తప్పుబట్టారు.

భూమి కోసం నిరసన


భూ రికార్డుల మార్పు కోసం నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

పటాన్‌చెరు: పటాన్‌చెరు పట్టణ శివారులోని సర్వేనంబర్ 369 భూమిని స్థానిక దళితులకే ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్రారం శంకర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని దళితులు కొందరు గురువారం ఆ భూమి వద్ద నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొన్ని దశాబ్దాల క్రితం పట్టణంలోని మాదిగలకు ఆ భూమిని కేటాయించారని గుర్తు చేశారు. మాదిగతనం(వెట్టిచాకిరి) చేసిన కారణంగా ఆ భూమినిచ్చారని, అప్పటి నుంచి తాము ఆ భూమిలో కబ్జాలో ఉండి సాగు చేస్తున్నామన్నారు. రెవెన్యూ రికార్డుల్లో మాత్రం 1985 తర్వాత మార్పిడి జరిగిందన్నారు. ఇది పూర్తిగా అన్యాయమని తాము అప్పటినుంచి తమ వాదనను వినిపిస్తున్నామన్నారు. నేటికీ కబ్జాలో ఉన్న తమ పేరిట రికార్డులు మార్చలన్నదే తమ డిమాండ్‌గా ఉందని వివరించారు. రికార్డులు తారు మారు చేయడంతో తాము ఆందోళనకు గురవుతున్నామన్నారు. దళితులను అన్యాయం చేదయం తగదన్నారు. ఆ భూమిని తమ కుటుంబాలకే కేటాయిస్తూ రికార్డులను సవరించాలని కోరారు. పురాతన రికార్డుల ప్రకారం స్థానిక దళితులకు ఆ భూమి రికార్డుల సవరణ అయ్యేంత వరకు ఉద్యమిస్తామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో దళిత నాయకులు గడ్డమీది సామయ్య, కర్ని లక్ష్మయ్య, కర్ని యాదయ్య, కొమురగూడెం అంజయ్య, కొమురగూడెం నర్సింలు పాల్గొన్నారు.

‘హద్దు’ మీరి..

▶మొదటిపేజీ తరువాయి

కేసుల్లో నిందితులకు జరిమానా విధించగా, మరికొన్ని కేసులు జిల్లా సంయుక్త మెజిస్ట్రేట్ (జేసీ) కోర్టులో నడుస్తున్నాయి. పోలీసుల దాడుల్లో పట్టుబడుతున్న అక్రమ నిల్వ, రవాణా, విక్రయం తదితర కేసులను కూడా ఆహార కల్తీ నియంత్రణ విభాగానికి అప్పగిస్తున్నారు. 2017లో జిల్లా పోలీసులు గుట్కా విక్రయాలకు సంబంధించి అమీన్‌పూర్, జిన్నారం మండలాల పరిధిలో మూడు కేసులు నమోదు చేసి, ముగ్గురిని అరెస్టు చేశారు. అడపాదడపా కేసులు నమోద వుతున్నా నిఘా, పర్యవేక్షణ లోపంతో గుట్కా అక్రమ రవాణా, విక్రయాలు మాత్రం జిల్లాలో కొనసాగుతూనే ఉన్నాయి.



సంగారెడ్డి ఆహార కల్తీ నియంత్రణ విభాగంలో నిల్వ చేసిన గుట్కాలు

సిబ్బంది కొరతే అడ్డంకి

రాష్ట్ర పునర్విభజన తర్వాత ఆహార కల్తీ నిరోధక విభాగాన్ని అధికారులు, సిబ్బంది కొరత పట్టి పీడిస్తోంది. రాష్ట్రంలో 31 జిల్లాలకు కేవలం 15 మంది సిబ్బంది మాత్రమే ఉన్నారు. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా కల్తీ నియంత్రణ విభాగం అధికారి ఒక్కరే సంగారెడ్డితో పాటు రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్, సిద్దిపేట, మెదక్ జిల్లా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, వికారాబాద్ జిల్లాలకు ఒక్కరే ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఉండడంతో కనీసం తనిఖీలు చేసే పరిస్థితి కూడా లేదు. పోలీసులు నమోదు చేసిన కేసులను జేసీ కోర్టులో ఫాలోఅప్ చేయడం వరకే పరిమితం అవుతున్నారు. ఆహార కల్తీ నియంత్రణ విభాగం సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో దాడుల్లో పట్టుకున్న రూ.40లక్షల విలువ చేసే గుట్కాను నిల్వ చేశారు. గుట్కా వాసనతో కనీసం కార్యాలయంలో కూర్చునే పరిస్థితి కూడా లేదని సిబ్బంది వాపోతున్నారు. జేసీ ఆదేశాల మేరకు స్వాధీనం చేసుకున్న గుట్కాను కాల్చడమో, పూడ్చడమో చేయాలి. స్థానికుల అభ్యంతరాలతో గుట్కాను ధ్వంసం చేసే పరిస్థితి లేదు. మరోవైపు జిల్లాలో గుట్కా తయారీ, రవాణా, విక్రయాలపై పోలీసులు నమోదు చేసిన కేసులపై ఈ నెలాఖరులోగా ఆహార కల్తీ నియంత్రణ విభాగం నివేదిక సమర్పించాల్సి ఉంది. ప్రస్తుతం వివరాల సేకరణలో అరకొరగా ఉన్న ఆహార కల్తీ నియంత్రణ విభాగం సిబ్బంది నిమగ్నమయ్యారు.

జరిమానా విధిస్తున్నారు

కర్ణాటక సరిహద్దుల మీదుగా జిల్లాలోకి అక్రమంగా గుట్కా రవాణా అవుతోంది. పోలీసుల తనిఖీలు, దాడుల్లో పట్టుబడిన గుట్కా కేసులను ఆహార కల్తీ నియంత్రణ విభాగానికి అప్పగిస్తున్నారు. నిందితులపై ఐపీసీ 272, 273 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తున్నారు. నేరం రుజువైతే గరిష్టంగా రూ.2లక్షల వరకు జరిమానా విధిస్తున్నారు. సిబ్బంది కొరతతో దాడులు, తనిఖీలు చేయడంలో కొంత మేర సాధ్యం కావడం లేదు. –వి.విజయకుమార్, ఆహార కల్తీ నియంత్రణ విభాగం అధికారి

జోరుగా జీరో దందా

▶మొదటిపేజీ తరువాయి

ఏజెంట్లుగా మారుతున్నారు. రైతులు తెచ్చిన కూరగాయలు అమ్మేందుకు మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్నారు. లైసెన్సు లేని కొనుగోలుదారులు కూరగాయలను కొంటూ వ్యాపారాలు చేసుకుంటున్నారు. కమీషన్ ఏజెంటు విధానానికి స్వస్తి చెప్పి కొనుగోలు లైసెన్సులు జారీ చేసినందున వీరు రైతుల నుంచి కూరగాయలు కొని తర్వాత క్రయవిక్రయాలు సాగించాలి. దీనికి భిన్నంగా సాగుతోందని రైతులు వాపోతున్నారు. జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ 21 మంది వ్యాపారులకు కూరగాయల కొనుగోలుదారుల లైసెన్సులను జారీ చేసింది. వీరంతా కమీషన్ ఏజెంట్లుగానే వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. జీరో వ్యాపారాన్ని నిరోధించి మార్కెట్ ఆదాయం పెంచే విషయమై అధికారులు, పాలక మండలి దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.


జహీరాబాద్‌లోని కూరగాయల మార్కెట్

మార్కెట్ ఆదాయానికి గండి

కూరగాయల మార్కెట్ నుంచి వ్యవసాయ మార్కెట్‌కు నయా పైసా ఆదాయం రావడం లేదు. గతంలో నెలకు సుమారు రూ.1.50లక్షల మేర ఆదాయం సమకూరేది. వంద శాతం జీరో దందానే సాగుతుండడంతో మార్కెట్ కమిటీ భారీగా ఆదాయం కోల్పోతోంది. ఏటా సుమారు రూ.18లక్షల వరకు ఆదాయం కోల్పోతున్నట్లు తెలుస్తోంది. కొనుగోలుదారులు ఒక శాతం కమీషన్‌ను మార్కెట్ కమిటీకి చెల్లించాల్సి ఉంటుంది. అంతా జీరో దందానే సాగుతుండడంతో మార్కెట్ ఖజానాలో నయా పైసా జమ కావడం లేదు.

రైతుల నుంచి ఇష్టారీతిన కమీషన్..

నిబంధనల ప్రకారం రైతులు మార్కెట్‌కు తెచ్చిన కూరగాయలపై 4 శాతం కమీషన్ మాత్రమే వసూలు చేయాలి. ఇందులో ఒక శాతం మార్కెట్ కమిటీకి చెల్లించాలి. వ్యాపారులు మాత్రం ఇష్టానుసారంగా కమీషన్ వసూలు చేస్తున్నారు. 10 నుంచి 12 శాతం మేర వసూలు చేస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ విషయమై నిలదీస్తే ఎక్కడ తమ కూరగాయలను వ్యాపారులు కొనకుండా పోతారో అనే భయం వారిని వెంటాడుతోంది. ఇంత కమీషన్ వసూలు చేస్తున్నా సదరు వ్యాపారులపై చర్యలు తీసుకోవడం లేదని రైతులు వాపోతున్నారు.

మొక్కుబడి ధరకే కొనుగోళ్లు..

లైసెన్స్ వ్యాపారులు కమీషన్ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నందున మార్కెట్లో కూరగాయల ధరలు మొక్కుబడిగానే పలుకుతున్నాయని రైతులు అంటున్నారు. రైతులు తెచ్చిన కూరగాయలను కొనేందుకు వచ్చే బయటి వ్యాపారులు మొక్కుబడిగా ధర పెడుతున్నారని, వారు పెట్టే ధరకే లైసెన్సు వ్యాపారులు విక్రయాలు జరుపుతున్నారనే విమర్శలు ఉన్నాయి. రైతుల నుంచి కొనుగోలు చేసిన కూరగాయలను బయటి మార్కెట్లో మూడు రెట్లు పెంచి విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. లైసెన్సు కలిగిన వ్యాపారులు ఇతరులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోళ్లు చేయాలని వారు కోరుతున్నారు. అప్పుడే తమకు గిట్టుబాటు ధర వస్తుందంటున్నారు. కొన్ని సందర్భాల్లో పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దిగుమతులపై నయా పైసా లేదు..

వ్యాపారులు కర్ణాటక, మహారాష్ట్రల నుంచి ఉల్లిగడ్డ, టమాట, పచ్చిమిర్చి, బీట్‌రూట్, క్యారెట్, సోయాబీన్, ఆలుగడ్డ తదితర కూరగాయలను దిగుమతి చేసుకుంటున్నారు. దిగుమతి చేసుకున్నవాటికి ఒక శాతం కమీషన్ మార్కెట్‌కు చెల్లించాల్సి ఉంటుంది. అయినా నయా పైసా చెల్లించడం లేదు. దీంతో స్థానికంగా పండించిన కూరగాయలకు గిట్టుబాటు ధర లభించని పరిస్థితి నెలకొంది. ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతులను క్రమబద్ధీకరించాలని రైతులు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం..



రైతుల నుంచి 4శాతం మాత్రమే కమీషన్ తీసుకోవాలి. అధికంగా తీసుకుంటే చర్యలకు ఉపక్రమిస్తాం. మార్కెట్‌కు ఇచ్చే కమీషన్ వ్యాపారులు విధిగా చెల్లించేలా చూస్తాం. మార్కెట్ కమిటీకి తగినంత సిబ్బంది లేక కూరగాయల మార్కెట్‌పై దృష్టి సారించలేకపోతున్నాం. ధాన్యం మార్కెట్, కూరగాయల మార్కెట్, పశువుల మార్కెట్ నిర్వహణతో పాటు ఈ-నామ్ విధానాన్ని అమలు చేస్తున్నాం. ఉన్న సిబ్బందితోనే ఆయా మార్కెట్లను నిర్వహిస్తున్నాం. –దామోదర్, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి

మార్చి 7 నుంచి నాచగిరీశుని బ్రహ్మోత్సవాలు

వర్గల్(గజ్వేల్): ప్రసిద్ధ నాచారం గుట్ట శ్రీ లక్ష్మీనృసింహ క్షేత్రంలో మార్చి 7వ తేదీ నుంచి 18 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ పాలక మండలి చైర్మన్ కొట్టాల యాదగిరి తెలిపారు. గురువారం ఆయన అధ్యక్షతన జరిగిన పాలకమండలి సమావేశంలో బ్రహ్మోత్సవాల నిర్వహణకు చేపట్టాల్సిన పనులపై సమీక్షించారు. ఉత్సవాల సందర్భంగా మంచినీటి వసతి, చలువ పందిళ్లు, విద్యుత్ దీపాలంకరణ, వాల్ పోస్టర్ల ముద్రణ, స్వాగత తోరణాలు, శానిటేషన్, రంగులు, అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. శిథిలావస్థకు చేరిన పాత సత్రాలను కూల్చివేయాలని తీర్మానించారు. 2018–19 ఆర్థిక సంవత్సరంలో వేతనాలు, ఉత్సవాలు, శానిటేషన్ తదితర నిర్వహణ వ్యయం కోసం బడ్జెట్ ప్రతిపాదన, 2017–18 సప్లిమెంటరీ బడ్జెట్ ప్రతిపాదన, సిబ్బంది అటెండెన్స్‌కు బయోమెట్రిక్ మిషన్ ఏర్పాటును తీర్మానించారు. సమావేశంలో ఈఓ సుధాకర్‌రెడ్డి, ధర్మకర్తలు రాములుగౌడ్, విఠల్ పాల్గొన్నారు.

అప్పుల భారంతో..
మనస్తాపానికి గురై రైతు ఆత్మహత్య

వెల్దుర్తి(తూప్రాన్): తనకున్న వ్యవసాయ భూమిలో బోరుబావులు తవ్వినా.. చుక్కనీరు రాలేదు. చేసిన అప్పులు ఎలా తీరుతాయోనని మనస్తాపానికి గురైన ఓ రైతు ఇంట్లో ఉరేసుకుని తనువు చాలించిన సంఘటన మండలంలోని కొప్పులపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. రైతు ఆత్మహత్యతో తల్లి, భార్య, పిల్లలు అనాథలయ్యారు. బాలింత అయిన భార్య, 23 రోజుల పసికందు రోదనలను చూసిన వారు కంటతడి పెట్టారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... ఆ గ్రామానికి చెందిన పాంబండ పరశురాములు(33) తన రెండు ఎకరాల్లో నాలుగు బోరుబావులు తవ్వించారు. అందులో ఆశించిన మేర నీరు రాలేదు. రెండేళ్ల క్రితం ఎకరం పొలం అమ్మి అప్పులు తీర్చారు. ఉన్న ఎకరంలో ఈ ఏడాది రెండు బోర్లు తవ్వించారు. అందులో చుక్కనీరు రాక పోవడంతో అప్పులు ఎలా తీరుతాయోనని మనస్తా పానికి గురై బుధవారం రాత్రి కుటుంబ సభ్యులు నిద్రలో ఉండగా.. ఇంట్లో దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మొదటి భార్య భాగ్యమ్మ ఏడాదిన్నర క్రితం మృతి చెందింది. వీరికి ఏడేళ్ల కూతురు సౌమ్య, ఐదేళ్ల కుమారుడు అనిల్ ఉన్నారు. మరో పెళ్లి చేసుకున్నాడు. భార్య రజిత ఇటీవలే ఓ పాపకు జన్మనిచ్చింది. రెండు రోజుల క్రితమే పాపకు బారసాల నిర్వహించారు. ప్రస్తుతం పాప గౌతమి 23 రోజుల పసికందు. భార్య ఫిర్యాదుతో ఏఎస్ఐ కిషన్‌నాయక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


కుమిలిపోతున్న పిల్లలు, తల్లి, భార్య


పరశురాములు మృతదేహం

కుంట శిఖంలో మట్టితీత

ఇటుక బట్టీల పేరుతో తవ్వకాలు


జమ్మికుంట నుంచి మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లు

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని లద్నూర్ గ్రామంలో గల జమ్మికుంట కుంట శిఖంలో ఇటుక బట్టీల కోసం రెండు రోజులుగా అక్రమంగా మట్టి తవ్వి తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గ్రామస్తుల కథనం ప్రకారం... మండలంలోని లద్నూర్ గ్రామంలో గల జమ్మికుంట కుంట శిఖంలో ఎలాంటి అనుమతులు లేకుండా స్థానిక ప్రజాప్రతినిధుల ప్రోత్సాహంతో కొందరు మట్టిని తవ్వి తరలిస్తున్నారు. ఈ విషయం రెవెన్యూ అధికారులకు తెలిసినా పట్టించుకోకపోవడం విస్మయానికి గురి చేస్తోందని స్థానికులు వాపోతున్నారు. ఇష్టారాజ్యంగా కుంటలో మట్టి తీసి గుంతలు చేస్తున్నారు. తుమ్మ చెట్లు కూలే విధంగా గుంతలు తవ్వుతున్నా వారిపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ శైలజను వివరణ కోరగా 'దొంగతనంగా మట్టిని కొట్టుకుంటారు. తరువాత చాలాన్ కట్టించుకుంటాములే..' అని తెలిపారు.

చోరీ సొత్తు రికవరీ

- 7 తులాల బంగారం, 30 తులాల వెండి స్వాధీనం
- నిందితుడిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన ఏసీపీ మహేందర్


నిందితులను చూపుతున్న పోలీసులు

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల సర్కిల్ పరిధిలోని కొమురవెల్లి మండల కేంద్రంలో 2016 నవంబర్ 3న జరిగిన చోరీ సొత్తు 7 తులాల బంగారు, 30 తులాల వెండి ఆభరణాలను చేర్యాల పోలీసులు రికవరీ చేశారు. గురువారం స్థానిక సీఐ కార్యాలయంలో హుస్నాబాద్ ఏసీపీ మహేందర్ విలేకరలకు వివరాలను వెల్లడించారు. 2016 నవంబర్ 3న కొమురవెల్లిలో తాళం వేసి ఉన్న దొడ్ల సిద్దయ్య ఇంట్లో చోరీ జరిగింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన కొమురవెల్లి పోలీసులు విచారణ మొదలు పెట్టారు. గురువారం కొమురవెల్లి–గౌరాయపల్లి రహదారిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన సాయిదన్రాజ్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. సిద్దయ్య ఇంట్లో చోరీకి పాల్పడినట్లు దన్రాజ్ అంగీకరించాడు. నిందితుడి వద్ద నుంచి 7 తులాల బంగారం, 30 తులాల వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రికవరీ సొత్తును బాధితులకు అప్పగించారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ఇటీవల వైన్ షాపుల్లో చోరీకి పాల్పడిన దొంగలను త్వరలోనే పట్టుకుంటామని ఏసీపీ మహేందర్ చెప్పారు. సీపీ శివకుమార్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాన్ని రంగంలోని దింపినట్లు వెల్లడించారు. చోరీని ఛేదించిన సీఐ చంద్రశేఖర్‌గౌడ్, కొమురవెల్లి ఎస్ఐ సతీష్‌కుమార్, కానిస్టేబుల్ శ్రావణ్‌కుమార్, సంతోష్, సీసీఎస్ సిబ్బందిని అభినందించారు.


పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆభరణాలు

బీట్ అధికారి ఇంట్లో టేకు కలప

- ఇద్దరిపై కేసు నమోదు
- కలప, ఆటో స్వాధీనం

నారాయణఖేడ్: నారాయణఖేడ్ అటవీ శాఖ కార్యాలయంలో బీట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న శంకర్ వద్ద అక్రమంగా నిల్వ ఉన్న టేకు కలపను స్వాధీనం చేసుకున్నట్లు అటవీ శాఖ రేంజి అధికారి గణేష్, నారాయణఖేడ్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ నరేందర్ తెలిపారు. అటవీ శాఖ బీట్ అధికారి శంకర్ తన ఇంట్లో అక్రమంగా టేకు కలపను నిల్వ ఉంచుకోవడమే కాకుండా పట్టణంలోని ఓ కార్పెంటర్ దుకాణంలో కట్టెలను కోయిస్తున్నట్లు డీఎఫ్ఓకు ఫిర్యాదు అందిందని రేంజ్ అధికారి గణేష్ తెలిపారు. డీఎఫ్ఓ ఆదేశాల మేరకు పోలీసుల సహాయంతో దాడులు జరిపినట్లు తెలిపారు. పట్టణంలోని బసవేశ్వర చౌక్‌లో గల మల్లన్నకు చెందిన కార్పెంటర్ దుకాణంలో కొంత టేకు కలపను ఆటోలో తీసుకురాగా... ఆ కలపను స్వాధీనం చేసుకున్నామన్నారు. అనంతరం పట్టణంలోని హనుమాన్ కాలనీలోని ఆయన ఇంటిని సోదా చేయగా అక్కడ కూడా టేకు కలప లభించిందన్నారు. మొత్తం 218 టేకు చెక్కలు ఉన్నాయన్నారు. వీటి విలువ రూ.30,224 వరకు ఉంటుందన్నారు. శంకర్ ఇంట్లోని మరో గదిలో ఓ అధికారి అద్దెకు ఉంటున్నారని ఆ గదిని సీజ్ చేశామన్నారు. అద్దెకు ఉన్న అధికారి వచ్చాక సీలు తొలగించి పరిశీలిస్తామన్నారు. అటవీ శాఖ బీట్ అధికారి శంకర్, కార్పెంటర్ దుకాణం యజమాని మల్లన్నపై కేసు నమోదు చేశామన్నారు. కర్ణాటక రాష్ట్రం నుండి కలపను కొనుగోలు చేసుకొని తెచ్చారని బీట్ అధికారి శంకర్ తెలిపారు.


ఇంట్లో పట్టుబడిన టేకు కలప


అధికారులు స్వాధీనం చేసుకున్న టేకు కలప

ట్రాక్టర్‌తో సహా బావిలో పడి రైతు మృతి


మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబీకులు

వెల్దుర్తి(తూప్రాన్): భూమిని చదును చేస్తూ చూసుకోకుండా నడిపించడంతో ట్రాక్టర్‌తో సహా రైతు బావిలో పడి మృతి చెందిన సంఘటన మండలంలోని మానెపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... ఆ గ్రామానికి చెందిన రైతు పుల్లబోయిన వెంకటయ్య(35) ఊరచెరువు సమీపంలోని తన పొలంలో ట్రాక్టర్‌తో చదును చేపట్టాడు. చెరువు సమీపంలోనే బావి ఉన్న విషయాన్ని గమనించకుండా తోలడంతో ట్రాక్టర్‌తో సహా రైతు బావిలో పడి ప్రాణాలు కోల్పోయాడు. మృతుడి భార్య సుగుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్సై కిషన్‌నాయక్ తెలిపారు.

లాడ్జి పైనుంచి పడి వ్యక్తి మృతి


స్వామినాథన్ మృతదేహం

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని గణపతి లాడ్జి మొదటి అంతస్తు పైనుంచి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి కథకం ప్రకారం... తమిళనాడు కోయంబత్తూరుకు చెందిన కార్తీకేయన్ స్వామినాథన్(41) గత నెల 29 తేదీన సొంత పనిమీద వచ్చి పటాన్‌చెరులోని గణపతి లాడ్జిలో దిగాడు. గురువారం మధ్యాహ్నం లాడ్జి మొదటి అంతస్తు పైనుంచి కార్తీకేయన్‌స్వామినాథన్ కింద పడ్డాడు. స్థానికులు 108 వాహనంలో పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

ఒంటరితనం భరించలేక మహిళ ఆత్మహత్య

బెజ్జంకి(సిద్దిపేట): ఒంటరితనం భరించలేక మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని బేగంపేట గ్రామంలో గురువారం చోగు చేసుకుంది. ఎస్ఐ అబిలాష్ కథనం ప్రకారం... బేగంపేట గ్రామానికి చెందిన అన్నాజి సువర్ణ(40) 20 సంవత్సరాల క్రితం భర్తతో విడిపోయిన ఒక్కతే ఉంటోంది. ఒంటరితనం భరించలేక గురువారం ఇంట్లో కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంది. సమీప బంధువు తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఝరాసంగం(జహీరాబాద్): జీవితంపై విరక్తి చెందిన యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన సంగందొడ్డి సతీష్(21) సెంట్రింగ్ పనులు చేస్తుంటాడు. తల్లిదండ్రులు చనిపోవటంతో సొంత పనులు చేసుకునేందుకు ఇబ్బంది పడేవాడు. దీంతో విరక్తి చెందిన సతీష్ ఈ నెల 1న సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. చుట్టుపక్కల వారు గమనించి చికిత్స నిమిత్తం అతన్ని జహీరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందతూ గురువారం మృతి చెందాడు. మృతుడి సోదరుడు ఆనంద్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ లవకుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసున్నట్లు తెలిపారు.

డ్రింక్ అండ్ డ్రైవ్‌లో నలుగురికి జైలు

మెదక్ మున్సిపాలిటీ: డ్రంకెడ్రైవ్‌లో పట్టుబడిన నలుగురికి మొబైల్ మేజిస్ట్రేట్ అన్నపూర్ణశ్రీ జైలు శిక్షతో పాటు జరిమానా విధించారని పట్టణ ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లింగంపేట మండలం పర్మల్‌కు చెందిన చాకలి రవికి రూ.వెయ్యి జరిమానా, 3 రోజుల జైలు, హవేళిఘణాపూర్ మండలం రాజిపేట తండాకు చెందిన బానోత్‌పూర్యకు రూ.వెయ్యి జరిమానా, ఒకరోజు జైలు, మల్కాపూర్ తండాకు చెందిన ధరావత్ పంతులుకు రూ.వెయ్యి జరిమానా, ఒకరోజు జైలు, మెదక్ పట్టణానికి చెందిన క్రాంతికిరణ్‌కు రూ.వెయ్యి జరిమానా, 4 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారని తెలిపారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. జమ్మూ-కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్‌లలో చిరు జల్లులు/మంచు కురవచ్చు. కేరళ తీరం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో దట్టమైన పొగమంచు ఆవరించవచ్చు. ఉత్తరప్రదేశ్ ఉత్తరం, బిహార్‌లలో చల్లటి వాతావరణం నెలకొని ఉంటుంది.

సంగారెడ్డి వాతావరణం

గరిష్టం కనిష్టం
29.0°/12.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.3	05.0
కోల్‌కతా	21.4	12.6
బెంగళూరు	28.3	17.0
ముంబై	30.5	16.4
చెన్నై	30.0	22.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కడప	32.2/18.5	నిజామాబాద్	30.0/14.9
ఒంగోలు	31.9/22.2	కరీంనగర్	29.6/12.5
అనంతపురం	31.8/17.1	కాకినాడ	29.4/20.0
కర్నూలు	31.5/19.7	హైదరాబాద్	29.3/16.9
మహబూబ్‌నగర్	31.3/18.9	రంగారెడ్డి	29.3/16.9
నెల్లూరు	31.1/22.8	నల్లగొండ	29.3/15.0
చిత్తూరు	31.1/19.3	ఆదిలాబాద్	28.9/07.0
తిరుపతి	31.1/19.3	విశాఖపట్నం	28.8/21.5
మెదక్	31.1/12.0	ఏలూరు	28.8/19.4
విజయవాడ	31.0/19.0	రాజమండ్రి	28.8/19.4
ఖమ్మం	30.6/14.2	తాడేపల్లిగూడెం	28.8/19.4
వరంగల్	30.2/18.0	శ్రీకాకుళం	28.0/16.0
గుంటూరు	30.2/16.0	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేసీఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 హెల్త్ ప్లస్
సా.04.30 హ్యాపీ జర్నీ
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పూజ
ఉ.09.30 దేవుడు చేసిన మనుషులు
మ.12.00 గజిని
మ.03.00 రగడ
సా.06.00 ఇష్క్



మూవీస్ నౌ
ఉ.06.30 గాడ్జిల్లా
ఉ.08.45 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్
ఉ.10.35 ద జంగిల్ బుక్
మ.03.05 రష్ అవర్ 3
రా.07.15 మినియన్స్



హెచ్‌బీవో
ఉ.04.16 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.07.01 ఇన్‌సెప్షన్
ఉ.09.21 ద టక్సెడో
మ.03.58 ద అకౌంటెంట్
రా.10.55 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.01 జింగిల్ ఆల్ ద వే
ఉ.07.25 టాయ్ యమ్ గూంగ్ 2
మ.12.13 స్పీడ్
సా.06.51 టాయ్ స్టోరీ 3
రా.09.00 ద వోల్వరిన్



మా మూవీస్
ఉ.07.00 143- ఐ మిస్ యు
ఉ.09.00 బెండు అప్పారావ్
మ.12.00 ద్రోణాచార్యస
మ.03.00 రాజుగారి గది
సా.06.00 ఎవడు



జీ సినిమా
ఉ.04.45 తేరీ మేరీ కహానీ
ఉ.08.04 సిర్ఫ్ తుమ్
ఉ.10.57 ఖతర్నాక్ ఇష్క్
సా.05.11 రివాల్వర్ రాజా
రా.08.00 హాలిడే

తిరుమల సమాచారం

తిరుమలలో గురువారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాం.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు–ఖాళీ లేవు
రూ.50 గదులు –ఖాళీ లేవు
రూ.100 గదులు–ఖాళీ లేవు
రూ.500 గదులు–ఖాళీ లేవు

సేవలు
సహస్ర దీపాలంకరణ–ఖాళీ లేవు
వసంతోత్సవం–ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం–ఖాళీ లేవు
శుక్రవారం ప్రత్యేక సేవ : అభిషేకం



కొమురవెల్లి ఆలయ సమాచారం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లిలోని మల్లికార్జునస్వామి ఆలయంలో గురువారం భక్తుల రద్దీ సాధరణంగా ఉంది. భక్తులు స్వామి వారిని ఆలయ ముఖ మండపం నుంచి అర్థ మండపం ద్వారా దర్శించుకున్నారు.

నిత్య పూజలు:
ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4.30 వరకు స్వామి వారి మేలుకొలుపు (ఒగ్గ ప్రార్థన). 4.30 నుంచి 5 వరకు సుప్రభాతం. ఉ.5 నుంచి 6 వరకు స్వామివారికి తీర్థపు బిందె తెచ్చుట (రుద్రాభిషేకం). మ.12కు మహానివేదన (ద్వార బంధనం). ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం. రాత్రి 7.30 నిత్యాభిషేకం. రాత్రి 8.30 గంటలలకు ద్వార బంధనం.

ఆర్జిత సేవలు:
ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహన పూజలు, ఉ.10.30 నుంచి స్వామి వారి నిత్య కల్యాణం. రాత్రి 8 గంటలకు ఒగ్గ ప్రార్థన (పవళింపు సేవ)
ఆలయంలో శుక్రవారం గదుల సమాచారం:
రూ.300 గదులు 83 ఖాళీగా ఉన్నాయి.
రూ.600 గదులు 31 ఖాళీగా ఉన్నాయి.
ఆలయ ఈఓ రామకృష్ణారావు ఫోన్: 94910 00652
గదుల విచారణ ఇన్‌చార్జి అధికారి
ఎం.పోచయ్య ఫోన్: 95537 83488






Padi-Panta

జింక్ లోపం.. మామిడికి శాపం

నివారిస్తే పంటకు మేలు ❖ టేక్మాల్ హెచ్ఈఓ వివేక్‌వర్ధన్‌రెడ్డి



పూత దశలో ఉన్న మామిడి చెట్టు, వివేక్‌వర్ధన్‌రెడ్డి, హెచ్ఈఓ టేక్మాల్ (97042 40094)

టేక్మాల్(మెదక్): నీటి వనరులు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో చాలామంది రైతులు మామిడి తదితర పండ్ల తోటలు సాగుచేస్తున్నారు. వివిధ కారణాలతో మామిడిలో జింక్‌లోపం ఏర్పడుతుంది. జింక్‌లోపంతో రైతన్న ఆశించిన స్థాయిలో దిగుబడి పొందలేకపోతున్నారు. ప్రస్తుతం మామిడితోటలు పూతదశలో ఉన్నందున జింక్‌లోపం సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని టేక్మాల్ హార్టికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (హెచ్ఈఓ) వివేక్‌వర్ధన్‌రెడ్డి తెలిపారు. జింక్‌లోపం తలెత్తకుండా తీసుకోవాల్సిన సలహాలు, సూచనలు మీకోసం..

జింక్ లోపానికి కారణాలు..

- తోటలు అనువు కాని సమయంలో సాగుచేయడం
- నేల లోపలి పొరలో సున్నపురాళ్లు, గులకరాళ్లు ఎక్కువగా ఉండడం
- నేలలో బాస్వరం, మెగ్నీషియం ఎక్కువగా ఉన్నప్పుడు సేంద్రియ ఎరువులు తక్కువైనప్పుడు జింక్ లోపం ఏర్పడుతుంది.

లక్షణాలు..

జింక్‌లోపంతో చెట్ల పత్రాలసైజు భాగా తగ్గి సన్నగా మారుతాయి. పత్రాల మధ్య అక్కడక్కడ లేతపసుపు రంగు మచ్చలు, సారలు కనిపిస్తాయి. కొమ్మల్లో కనువుల మధ్య దూరం బాగా తగ్గి లేతచిగుర్లు గుబురుగా ఉంటాయి. కొమ్మలపై బెరడు కూడా సన్నగా ఉంటుంది. దిగుబడి గణనీయంగా తగ్గుతుంది.

నివారణ..

- హెక్టారు భూమి నుంచి ఏడాదిలో 0.5కిలోల జింక్‌ను మొక్కలు తీసుకుంటాయి. లోపానికి గురైన మొక్కలకు జింక్‌ను నీల్లతో కలిపి పిచికారీ చేయాలి.
- ఎరువుల రూపంలో భూమిలో వేయాలి. ఎకరానికి 4కిలోల జింక్ అవసరమవుతుంది.
- ఆమ్లనేలల్లో ఎరువు రూపంలో వేయడం కంటే పిచికారీ చేయడం మేలు. ఎందుకంటే భూమిలో మట్టి రేణువులు జింక్‌ను పట్టేస్తాయి.
- జింక్‌సల్ఫేట్ 2.5గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపిన ద్రావనాన్ని లేత ఆకులు బాగా తడిపేలా పిచికారీ చేయాలి. ఈ మాదిరి జింక్‌లోపం తగ్గే వరకు రెండు లేదా మూడుసార్లు పదిరోజులకు ఒకసారి పిచికారీ చేయాలి.
- ముందుజాగ్రత్తగా వయస్సును బట్టి మొక్కలకు జింక్‌ను అందజేయాలి.
- భూసార పరీక్ష చేయించి నేలలోని జింక్‌స్థాయిని తెలుసుకొని సిఫారసు చేసిన మోతాదులో జింక్ వేసుకుంటే అధిక దిగుబడులు పొందవచ్చు.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	180	210

భవిష్యం

మేషం: పనుల్లో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. కొన్ని సమస్యలు చికాకు పరుస్తాయి. బంధువిరోధాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశానిస్పృహలు.

వృషభం: మిత్రులు, బంధువులు ఒత్తిడులు పెంచుతారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహమే.



మిథునం: సంఘంలో విశేష ఆదరణ. యత్నకార్యసిద్ధి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల మార్పులు.

కర్కాటకం: ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు నత్తనడకనే సాగుతాయి.

సింహం: ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

కన్య: రుణాలు చేస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు. సోదరుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

తుల: ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. మీ సత్తా చాటుకుంటారు. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృశ్చికం: కొన్ని సమస్యలు పరిష్కారం. శుభవార్తలు. ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.


ధనుస్సు: పనులు కాస్త మందగిస్తాయి. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

మకరం: దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు ఎదుర్కొంటారు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళంగా ఉంటుంది.

కుంభం: ప్రముఖుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. అప్రయత్న కార్యసిద్ధి. ఇంటర్వ్యూలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

మీనం: యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. నూతన విద్యావకాశాలు. ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు



హలో సాక్షి..

సంగారెడ్డి టౌన్: 9985489901,
సంగారెడ్డి రూరల్ 7702108156
సంగారెడ్డి అర్బన్: 9573701997
సంగారెడ్డి జోన్: 8501925249
సదాశివపేట:9705347294
సదాశివపేట రూరల్: 9346469540
కొండాపూర్: 9989326068
హత్నూర: 9966910336
సంగారెడ్డి క్రైం 9493537021



సంగారెడ్డి రూరల్ :ఇస్మాయిల్‌పేట నుంచి ఆరూట్లకు వెళ్లే ప్రధాన రహదారి నాసిరకంగా నిర్మించడంతో కోతకు గురైంది. దీంతో నిత్యం ఆ దారి గుండా రాకపోకలు సాగించే వాహనాదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న ప్రమాదం పొంచి ఉంది. అధికారులు స్పందించాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 8501925249

ప్రతిష్టాత్మకంగా 'స్వచ్ఛ సర్వేక్షణ్'

- వందలోపు పాయింట్ల సాధనకు మున్సిపల్ యంత్రాంగం చర్యలు
- ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు



ఇంటింటా చెత్త సేకరిస్తున్న సిబ్బంది

సదాశివపేట(సంగారెడ్డి): మహిళల ఆత్మ గౌరవానికి భంగం కలుగకూడదని, బహిరంగ మల, మూత్ర విసర్జనతో వ్యాధుల ప్రబలి ప్రజలు అనారోగ్యానికి గురవుతుండడంతో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్‌కు శ్రీకారం చుట్టింది. మూడేళ్ల కితం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు ప్రారంభించింది. వందశాతం నిర్మించుకునేలా ప్రజలను చైతన్యపర్చడం కోసం ఐకేపీ సభ్యులు, విద్యార్థులతో అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించింది.దీంతో ప్రజల్లో గణనీయమైన మార్పు రావడంతో మున్సిపాల్టీలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్ 2018 కార్యక్రమాన్ని మున్సిపల్ యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ పురస్కారం అందుకునేందుకు మున్సిపల్ అధికారులు పకడ్బందీ చర్యలుతీసుకుంటున్నారు. ఈ కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటిలు పోటి పడుతుండడంతో ఎలాగైనా 99 పాయింట్లు సాధించాలనే లక్ష్యంతో అధికారులు, సిబ్బంది పని చేస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో తాము పెట్టుకున్న లక్ష్యం సాధించేందుకు పాలకవర్గంతో పాటు మేధావుల సలహాలు తీసుకుంటున్నారు. ఎక్కడ ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టడం పట్టణంలో ప్రధాన రహదారిలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. పట్టణంలోని 23వ వార్డుల పరిధిలోని అన్ని కాలనీల్లో చెత్తను రోడ్ల వెంట వేయకుండా ప్రజలకు అధికారులు ఎప్పటికప్పుడు చైతన్యం కలిగిస్తున్నారు.

పురస్కారానికి ఎంపిక ఇలా..

స్వచ్ఛసర్వేక్షణ్‌లో పాయింట్లు సాధించాలంటే ప్రజలే కీలకం. సర్వేలో మొత్తం నాలుగువేల మార్కులు ఉంటాయి. జనవరి 4 తరువాత ఢిల్లీ నుంచి ముగ్గురు అధికారులు మున్సిపాలిటీలకు వస్తారు. పట్టణంలోని ఏదోక ప్రాంతానికి వెళ్లి అక్కడి ప్రజ లను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టి నోట్ చేసుకుంటారు. ఆ సమయంలో ప్రజలు ఇచ్చిన సమధానాల ఆధారంగా 1400 మార్కులు వస్తాయి.

ప్రజలు చేయాల్సిన పనులు

మున్సిపల్ స్వచ్ఛ యాప్‌ను ప్లే స్టోర్ నుంచి తమ మొబైల్ ఫోన్లలోకి డౌన్ లోడ్ చేసుకొవాలి. దీని ద్వారా 175 పాయింట్లు వస్తాయి. కేంద్ర ప్రభుత్వం అధికారులు కాలనీల్లోకి వచ్చి ప్రజలకు ఆరు ప్రశ్నలు వేస్తారు, పట్టణంలోని రోడ్లపై ప్రజలు చెత్త వేయకుండా మున్సిపల్ ట్రాక్టర్లు, ఆటోల్లోనే వేయాలి. తమ చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి.స్వచ్ఛ సర్వేక్షణ్ కోసం అధికారులు తీసుకుంటున్న చర్యలు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలి.

ప్రణాళికతో ముందడుగు..



మున్సిపల్ పరిధిలోని 23 వార్డుల పరిధిలో 8500 వందల వరకు గృహాలు ఉన్నాయి. గత డిసెంబర్ నాటికి అనుకున్న లక్ష్యం సాధించాం. ప్రతి వార్డులో స్వచ్ఛ సర్వేక్షణ్ గురించి అవగాహన కల్పించి ఇంటి పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించాం. స్వచ్ఛ సర్వేక్షణ్‌ప్రతిష్టాత్మక పురస్కరం సాధించేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం.

–ఇస్వాక్‌ఆబ్‌ఖాన్, కమిషనర్

కాలనీల్లో టీమాస్ సభ్యుల పర్యటన

సంగారెడ్డి జోన్:మున్సిపల్ పరిధిలోని పలు కాలనీల్లో ఏర్పడిన చెత్త సేకరణ, డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించాలని టీమాస్ పట్టణ చైర్మన్ మల్లయ్య డిమాండ్ చేశారు. రెండు రోజులుగా పట్టణంలోని బాబనగర్, నలందనగర్, కట్టకొమ్ము, నేతాజీ నగర్, రామచంద్రారెడ్డి కాలనీల్లో టీమాస్ ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ రామచంద్రారెడ్డి కాలనీలో రెండు నెలలుగా ఇతర ప్రాంతాల నుంచి సేకరించిన చెత్తను తెచ్చి పారబోస్తూ తగలబెడుతున్నారన్నారు. దీంతో పొగ వ్యాప్తి చెంది ఊపిరి పీల్చుకోవడం కష్టంగా మారి చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎల్‌బీ నగర్‌లో బోర్లు ఉన్న విద్యుత్ కలెక్షన్‌లు లేదని సీసీ రోడ్లు, ఆసరా పెన్షన్‌లు అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

న్యూస్ బాక్స్

ప్రారంభమైన శివదీక్షలు



హత్నూర(సంగారెడ్డి): మండల కేంద్రమైన హత్నూర శివారులో గురువారం శివదీక్షలను ప్రారంభించారు. గురుస్వాములు ఆంజనేయులు , కృష్ణల ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుంచి దీక్ష స్వీకరించడానికి వచ్చిన శివభక్తులను మాలధరణ చేశారు. దౌల్తాబాద్, వడ్డేపల్లి, మాల్కాపూర్, పెద్దంపేట, పన్యాల, మాధుర, సిరిపుర, దౌలపూర్ తదితర గ్రామాలకు చెందిన సుమారు 60 మంది శివభక్తులు మాలధరణ స్వీకరించారు. కార్యక్రమంలో గురుస్వాములు శివశంకర్, శంకర్, మల్లేశం, నాగరాజు, రామాస్వామి, కందితో పాటు పలువురు పాల్గొన్నారు.

నేటినుంచి గ్రామాల్లో సర్వే

కొండాపూర్(సంగారెడ్డి):మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం నుంచి 25వ తేదీ వరకు సర్వేలు నిర్వహించనున్నట్లు సీహెచ్‌ఓ విజయ్‌కుమార్ తెలిపారు.గురువారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఆవరణలో ఏఎన్ఎమ్‌లకు సర్వేపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ సర్వేలో భాగంగా 30 ఏళ్ల వయసు పైబడిన వారు వ్యాధుల పట్ల అవగాహన లేకపోవడంతో అనేక రోగాలకు గురై అకస్మికంగా మృతి చెందుతున్నారన్నారు.ఇందులో భాగంగా వైద్య బృందం 4 గ్రూపులుగా విడిపోయి గ్రామాల్లోని ప్రధాన వీధుల వద్ద క్యాంపు నిర్వహించి వారికి క్యాన్సర్, బీపీ, షుగర్ వంటి పరీక్షలను నిర్వహించాలన్నారు.వ్యాధి ఉందని నిర్ధారణకు వచ్చిన తరువాత చికిత్సను అందించనున్నట్లు తెలిపారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

మెరుగైన వైద్య సేవలందించాలి

సంగారెడ్డి రూరల్:కంది ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌళికసదుపాయాలు కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించాలని టీమాస్ స్టీరింగ్ కమిటీ సభ్యులు జయరాజు డిమాండ్ చేశారు. గురువారం కంది ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలో 17 గ్రామాలతో పాటు 65వ నెంబర్ జాతీయ రహదారిపై ప్రమాదాలు చోటుచేసుకుంటే ప్రథమ చికిత్సకు ఇక్కడికి వస్తుంటారన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో రోగులకు సరిపడ పడకలను ఏర్పాటు చేయడంతో పాటు 24 గంటల పాటు సేవలు అందించేలా వైద్యులను, సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. టీమాస్ నాయకులు సాయిలు, ఉమారాణి, మంగమ్మ, భరతమ్మ , అనసూయ తదితరులు పాల్గొన్నారు.



వైద్య సేవలపై ఆరా తీస్తున్న టీమాస్ సభ్యులు

ఫసల్‌వాడిలో ..

మంజీర పరివాహక ప్రాంతానికి కూతవేటు దూరంలో ఉన్న తాగటానికి చుక్క నీరు కూడా రావడం లేదని టీమాస్ జిల్లా నాయకులు సాయిలు ఆరోపించారు. ఫసల్‌వాదిలో టీమాస్ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. నాయకులు నగేష్,రమేష్, సీతారాంనాయక్ ఉన్నారు.

లోకల్ వాయిస్

దోమలను నియంత్రించాలి



సంగారెడ్డి టౌన్:ఇప్పటికే పట్టణ ప్రజలు ఆరోగ్య సమస్యలతో సతమతమవుతుండగా దోమల బెడద తీవ్రమైంది. మరిన్ని రోగాలు వచ్చే అవకాశం ఉంది. మలేరియా, డెంగ్యూ వ్యాధి లక్షణాలు రెండు నెలల క్రితం బయటపడినందున సంబం ధిత శాఖ అధికారులు ఫాగింగ్, స్ప్రే చేయాలి.

–శ్రీధర్, స్థానికుడు

స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలి

సదాశివపేట(సంగారెడ్డి): దేశ వ్యాప్తంగా అంగన్‌వాడీ, మధ్యాహ్నం భోజనం, ఆశ, ఎన్‌హెచ్‌ఎం, సర్వశిక్షా అభియాన్‌లో పని చేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో నిర్వహించ తలపెట్టిన జిల్లా సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వివిధ స్కీమ్‌లలో పని చేస్తున్న వారికి శ్రమకు తగిన ఫలితం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలన్నారు. చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఎకరాకు రూ.25 లక్షలు చెల్లించండి

- ఆర్డీఓకు రైతుల వేడుకోలు
- చట్ట ప్రకారమే ధర చెల్లిస్తాం : ఆర్డీఓ శ్రీనివాస్‌రెడ్డి
- బైపాస్ రోడ్డు నిర్మాణానికి భూమి కోసం అభిప్రాయ సేకరణ


జోగిపేటలో సంగారెడ్డి ఆర్డీఓకు సమస్యలు విన్నవిస్తున్న బాధితులు


సమావేశంలో మాట్లాడుతున్న రైతులు

జోగిపేట(అందోల్): 'ఎకరాకు రూ.25 లక్షలు చెల్లించండి. ప్రస్తుతం ఎకరాకు రూ.30 లక్షల నుంచి రూ.40 లక్షల చొప్పున రియల్ ఎస్టేట్ వ్యాపారులు క్రయవిక్రయాలు జరుపుతున్నారు. మాకు మంచి ధర ఇప్పించండి. ఈ భూములు అమ్ముకుంటే మళ్లీ కొనుక్కునే పరిస్థితే ఉండదు. ఏళ్ల తరబడి ఈ భూముల మీదనే ఆధారపడి జీవిస్తున్నాం. రాత్రంతా నిద్ర పట్టడంలేదు. మాకు న్యాయం చేయాలి' అంటూ రైతులు ఆర్డీఓకు మొరపెట్టుకున్నారు. గురువారం జోగిపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట నేషనల్ హైవే 161 బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి భూములు కోల్పోతున్న రైతుల అభిప్రాయాలు సేకరించేందుకు సమావేశం ఏర్పాటు చేసారు. సమావేశంలో సంగారెడ్డి ఆర్డీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎన్‌హెచ్ 161 పీడీ రెడ్డయ్య, టెక్నికల్ మేనేజర్ హిందుమతి, అందోల్ తహసీల్దార్ నాగేశ్వరరావు, మేనేజర్ ఎం.డి.కుర్షీద్ పాల్గొన్నారు. అందోల్ మండలంలోని సంగుపేట, అందోలు, డాకూరు, ఎర్రారం, రాంసానిపల్లి గ్రామాలకు చెందిన సుమారు 180 ఎకరాల వరకు బైపాస్‌రోడ్డు కోసం గుర్తించి భూసేకరణ చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. రైతులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేసేందుకే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆర్డీఓ శ్రీనివా స్‌రెడ్డి తెలిపారు. సంగుపేట వద్ద గల వ్యసాయ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన 1.24 గుంటల భూమి పోతుందని, ఈ విషయమై చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ సుక్రుత్ ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. మాసానిపల్లిలో ఈద్గా మీదుగా రోడ్డు పోతున్నందున వేరే స్థలం చూపించాలని కమిటీ అధ్యక్షుడు మౌలానా కోరారు.

సింగూర్ కాల్వల కంటే ఎక్కువే చెల్లిస్తాం

సింగూర్ కాల్వల నిర్మాణం సమయంలో చేపట్టిన భూసేకరణలో చెల్లించినదాని కంటే ఎక్కువ ధరనే చెల్లిస్తామని సంగారెడ్డి ఆర్డీఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. 2013 చట్టం ప్రకారం, మా ర్కెట్ విలువను బట్టి ధర నిర్ణయిస్తామన్నారు. రైతుకు నష్టం జరగకుండా చూస్తామని రైతులకు హామీ ఇచ్చారు. బోరు, బిల్డింగ్, పైపులైన్, ఫెన్సింగ్, చెట్లకు డబ్బు చెల్లిస్తామని ప్రకటించారు. అసైన్డ్ భూములకు కూడా పరిహారం చెల్లిస్తామన్నారు.

ఎకరాకు ఎంత..?



ఎకరాకు ఎంత ధర చెల్లిస్తారో ముందు చెప్పాలి. ఈ ఏరియాలో లక్షల్లో భూములు కొంటున్నారు. చట్ట ప్రకారం చెల్లిస్తామంటే ఆ ధర మాకు సరిపోదు. రైతులు తృప్తి చెందేలా ధర నిర్ణయించాలి. న్యాయం చేయాలి.
– ప్రభాకర్ రెడ్డి, ఎర్రారం

బైపాస్ రోడ్డు నిర్మించండి



జోగిపేట మీదుగా బైపాస్ రోడ్డు నిర్మించాలి. ఊర్లమీద నుంచి పోతే మా భూములన్నీ పోతున్నాయి. భూములన్నీ మీరు తీసుకుంటే మేమెట్లా బతకాలి. భూముల మీదనే ఆధారపడి బతుకుతున్నం. మాకు అన్యాయం చేయొద్దు.
– లింగంపేట సత్యం, డాకూరు

41 మందికి జైలు శిక్ష

సంగారెడ్డి జోన్: జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడిన 41 మందికి ఒక రోజు నుంచి రెండు రోజుల పాటు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ సీఐ సంజయ్ కుమార్ తెలిపారు. గురువారం సంగారెడ్డిలోని కోర్టు మేజిస్ట్రేట్ దేవిమానస తీర్పును వెలువరించి శిక్షలు విధించారని చెప్పారు. సంగారెడ్డి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 13 మందిలో ఐదుగురికి 2 రోజుల జైలుశిక్ష, 8 మందికి ఒక రోజు జైలుశిక్ష విధించారన్నారు. సంగారెడ్డి పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇద్దరిని కోర్టులో ప్రవేశ పెట్టగా ఒక రోజు జైలు శిక్ష విధించారన్నారు. సంగారెడ్డి రూరల్ పరిధిలో నలుగురు, ఇంద్రకరణ్‌లో ఇద్దరు, సదాశివపేట నుంచి ఆరుగురు, కొండాపూర్ నుంచి ఐదుగురికి రెండు రోజుల జైలు శిక్ష విధించారన్నారు. బీడీఎల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 8 మంది పట్టుబడగా కోర్టు రెండు రోజుల శిక్ష విధించిందన్నారు.

కబ్జా నుంచి రక్షణ కల్పించండి


కూల్చిన ఇంటి వద్ద రోదిస్తున్న బాధితురాలు

సంగారెడ్డి జోన్: కోర్టు తీర్పును ధిక్కరిస్తూ ప్లాట్ ఆక్రమణకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి ఇందిరాకాలనీకి చెందిన లలితబాయి గురువారం జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మల్కాపూర్–చింతల్‌లో 300 గజాల స్థలాన్ని 1994లో సర్వే నెంబర్ 395లో చెన్నయ్య అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేశామన్నారు. 2011లో మున్సిపల్ అనుమతితో రెండు దుకాణాలు నిర్మించామన్నారు. కులబ్‌గూర్‌కు చెందిన అమినొద్దీన్ తమ స్థలాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారన్నారు. 2014లో కోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చినా అమినొద్దీన్ బెదిరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. బుధవారం రాత్రి దుకాణాలను అక్రమంగా కూల్చివేశారని, తనకు న్యాయం చేయాలని ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

సింగూరు నుంచి నీటి విడుదల

పుల్‌కల్(అందోల్): సింగూరు ప్రాజెక్టు నుంచి మెదక్ జిల్లా ఘణపూర్ ఆయకట్టు కింద పంటలకు సాగునీరు అందించేందుకు గురువారం ప్రాజెక్టు నుంచి 0.35 టీఎంసీల నీటిని విడుదల చేసినట్లు ప్రాజెక్టు డిప్యూటీ ఇంజినీర్ బాలగణేష్ తెలిపారు. ప్రాజెక్టు 6, 7వ నంబర్ గేట్లను 1.50 మీటర్లు ఎత్తి... దిగువకు 13,372 క్యూసెక్యులు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా 1,263 క్యూసెక్యులు మొత్తం 14,997 క్యూసెక్యుల నీటిని విడుదల చేసినట్లు చెప్పారు.

'దాడులను ఖండిస్తున్నాం'

సంగారెడ్డి జోన్: మహారాష్ట్రలో దళితులపై దాడులను ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించి ప్రధానమంత్రి రాజీనామా చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దర్శన్ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ నెల 1న పూణెలోని బీమ్ కోరేగావ్ విజయోత్సవ సభలో మతోన్మాద శక్తులు జైబీమ్ దళిత ఉద్యమకారులపై దాడికి పాల్పడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వం దాడులను నియంత్రించకపోవడాన్ని చేతకానితనంగా భావించి ప్రధాన మంత్రి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాబోవు ఎన్నికల్లో దళిత బహుజనుల సత్తా చాటుతామన్నారు.

ఆలుసాగులో శాస్త్రీయ పద్ధతులు పాటించాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త గాయత్రి

ఝరాసంగం రూరల్(జహీరాబాద్): ఆలు పంట సాగు చేసేటప్పుడు శాస్త్రీయ పద్ధతులు అవలంబించి అధిక దిగుబడిని సాధించాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త గాయత్రి, ఆత్మ బీటీఎం (బ్లాక్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్) చరణ్ పేర్కొన్నారు. బోరెగాం గ్రామంలోని ఓ రైతు పొలంలో గురువారం ఆలు సాగు చేసిన రైతులకు ఆలుసాగు (బంగాళదుంప)పై పొలంబడి నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు పంటసాగు చేసే సమయంలో, వాతావరణంలో పెనుమార్పులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. భూసార పరీక్షలు నిర్వహించిన తర్వాత వచ్చిన నివేదిక ఆధారంగా పంటలు సాగు చేయాలని సూచించారు. అందులో చూపించిన మోతాదులో ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడినప్పుడే ఆశించిన స్థాయిలో దిగుబడి వస్తుందన్నారు. పంటసాగు చేసే సమయంలో విత్తన శుద్ధి తప్పనిసరిగా చేయాలన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం సభ్యులు, ఆత్మ ఏటీఎంలు ఆజ్మత్, స్వాతి, ఏఈఓ రేణుక, రైతులు అమృత్‌పాటిల్, బస్వరాజ్, మల్లన్న, సంగమేశ్వర్, శేకర్, నర్సింహులు, ప్రకాష్ పాల్గొన్నారు.

ప్రిన్సిపాళ్ల సంఘం ప్రధాన కార్యదర్శిగా కృష్ణకుమార్



సంగారెడ్డి జోన్: ప్రభుత్వ జూనియర్ కాలేజీల ప్రిన్సిపాళ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నారాయణఖేడ్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కళింగ కృష్ణకుమార్ ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో రెండు రోజుల క్రితం జరిగిన ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ ఎన్నికల్లో కృష్ణకుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘంలో సుమారు 18 ఏళ్లుగా జిల్లా నుంచి రాష్ట్ర కార్యవర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2014–17 మధ్యకాలంలో జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర సహా అధ్యక్షుడిగా పని చేశారు. గత ఏడాది ఏప్రిల్‌లో ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొంది నారాయణఖేడ్ జూనియర్ కాలేజీలో పని చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో సంగారెడ్డి నియోజకవర్గ టీజేఏసీ కన్వీనర్‌గా వ్యవహరించారు.





“ అంగన్‌వాడీ సెంటర్లు అనుకున్న లక్ష్యాన్ని అందించడం లేదు. కేవలం చిన్న పిల్లలను రెండు మూడు గంటలు కూర్చోబెట్టి పంపించే కేంద్రాలుగా మారిపోయాయి. అసలు తొలి సంరక్షణ విద్య చాలా సెంటర్లలో కొనసాగడం లేదు. కేవలం ఆహారం పెట్టేసి ఇళ్లకు పంపుతున్నారు.

అంగన్‌వాడీలా!

కనీస సౌకర్యాలు లేని అంగన్‌వాడీ సెంటర్లు.. సిబ్బంది కొరతతో ఇబ్బందులు

సిరిసిల్ల నుంచి ఆసరి మహేశ్:

గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్య సంరక్షణతోపాటు చిన్న పిల్లల్లో పౌష్టికాహారలోపాన్ని నిర్మూలించడం, ప్రీప్రైమరీ విద్యను అందించడం కోసం ఏర్పాటైన అంగన్‌వాడీ సెంటర్లు.. కేవలం అరకొర ఆహార పంపిణీ చేపట్టి చేతులు దులుపుకొనే కేంద్రాలుగా మారిపోతున్నాయి. రాష్ట్రంలోని అంగన్‌వాడీ సెంటర్లు ప్రీస్కూల్ విధానంలో నడవాలని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పిల్లలకు, లబ్ధిదారులకు అందించే సేవలకు సంబంధించిన టైంటేబుల్‌ను మహిళా, శిశు సంక్షేమ శాఖాధికారులు విడుదల చేశారు. కానీ అది ఎక్కడా అమలు కావడం లేదు. కేవలం నివేదికలు పైఅధికారులకు పంపడం, అంతా సవ్యంగా జరుగుతోందని వాళ్లు మిన్నకుండడం జరిగిపోతోంది.

కనీస సౌకర్యాలేవీ?

అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించడానికి తల్లిదండ్రులు సుముఖంగానే ఉన్నారు. కానీ ఆ కేంద్రాల్లో కనీస వసతులైన తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, గదుల సౌకర్యాల లేమి ఉంది. టైం టేబుల్‌లో పిల్లలు నిద్రించేందుకు సమయాన్ని కేటాయించిన అధికారులు అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించలేకపోవడం మరో కారణం. రాష్ట్రంలోని అనేక కేంద్రాల్లో ఆయాలు, టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేంద్రాల పనితీరును పర్యవేక్షణ చేసే అధికారుల పోస్టులూ ఖాళీగా ఉండడంతో అనుకున్న లక్ష్యాలు నెరవేరడం లేదు. ప్రభుత్వ పథకాల ప్రచారం, సభలు, సమావేశాలకు అంగన్‌వాడీ కార్యకర్తలను, టీచర్లను వినియోగించడం కూడా సెంటర్ల నిర్వహణకు ఇబ్బందిగా మారింది.



చిన్న పిల్లలకూ దొడ్డు బియ్యమేనా?

వసతి గృహాల్లో, పాఠశాలల్లో సన్నబియ్యం భోజనం అందిస్తూ, చిన్న పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు దొడ్డు బియ్యంతో కూడిన ఆహారం అందించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఇక గుడ్డు విషయంలోనూ అనేక ఆరోపణలు ఉన్నాయి. గుత్తేదారులు పౌల్ట్రీలో మిగిలిపోయిన చిన్నసైజు గుడ్లను సరఫరా చేస్తున్నారు. ఈ వ్యవహారం ఏళ్లుగా నడుస్తున్నా అధికారుల నుంచి స్పందన లేదు.



సాగుచేద్దామా.. సేంద్రియ పత్తి!

ఆదిలాబాద్ జిల్లా నుంచి మహమ్మద్ అక్బర్ ఖాన్:

ఆర్గానిక్ పత్తికి మంచి ఆదరణ లభిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో దిగుబడి పెరిగేందుకు కొత్త కొత్త వంగడాలు వస్తున్నాయి. రోగాలను తట్టుకొనే విత్తనాలు తయారు చేస్తున్నారు. వాటికి కావాల్సిన పురుగుల మందులు సైతం కంపెనీలు తయారు చేస్తున్నాయి. దానికి తోడు రసాయన ఎరువులు విరివిగా వాడుతున్నారు. అయినా సరైన దిగుబడి రావడం లేదు. భూమి లో సారంలేక, కొత్త వంగడాలతో పురుగులు ఆశించి పంటలు తెగుళ్ల బారిన పడుతున్నాయి. ఇక వాతావరణం అనుకూలించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కానీ చేతన ఆర్గానిక్ ఎన్‌జీఓ ద్వారా ఆర్గానిక్ (సేంద్రియ పద్ధతి)లో సాగు చేయడంలో అధిక దిగుబడి సాధించడమే కాకుండా సాధారణ పంటల కంటే ఎక్కువ ధర పలుకుతోంది. విదేశాల నుంచి వచ్చి పంటలు కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారంటే దీనికి ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఇప్పటికే 200 గ్రామాల రైతులు సాగు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ పరిధి సిర్పూర్(యు), ఉట్నూర్, నార్నూర్, ఆసిఫాబాద్, కెరమెరి, జైనూర్ మండలాల్లో సుమారు 200 గ్రామాల రైతులు 230 సంఘాలుగా ఏర్పడి ఐదు వేల ఎకరాల్లో ఆర్గానిక్ పద్ధతిలో పత్తి పంటను సాగు చేశారు. ఈ సీజన్‌లో సుమారు 20 వేల క్వింటాళ్ల దిగుబడి సాధించారు. సాధారణ పద్ధతిలో సాగుచేసే పత్తితో పోల్చితే ఆర్గానిక్ పద్ధతిలో వచ్చిన దిగుబడికి మంచి ధర లభిస్తోంది. క్వింటాల్‌కు రూ.300 నుంచి రూ.400 వరకు అధికంగా వస్తోంది. ఈ పద్ధతిని 2009 సంవత్సరం నుంచి అమలు చేస్తున్నారు.

ఇదీ ఆర్గానిక్ విధానం..

ఆర్గానిక్ పద్ధతిలో సాగుచేసే రైతులు భూమిలో రసాయనిక ఎరువులకు బదులు పశువుల పేడను వాడతారు. పురుగుల మందులు కాకుండా వేప కషాయం, ఆవు మూత్రం, ఆవుపేడ, వేపనూనె, మిరపకాయ- వెల్లుల్లితో చేసిన మిశ్రమం పంటలకు ఉపయోగిస్తున్నారు. చేతన ఆర్గానిక్ సంస్థ నిర్వాహకులు దగ్గరుండి పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు చేస్తున్నారు.

విదేశాలకు ఎగుమతి

గిరిజనులు పండించిన ఆర్గానిక్ పత్తిని విక్రయించడానికి మార్కెట్‌కు తీసుకుపోనక్కర్లేదు. ఈ పత్తి విదేశాలకు ఎగుమతి అవుతోంది. జర్మనీకి చెందిన డెబెల్లా అనే సంస్థ ఈ పత్తిని కొనుగోలు చేస్తోంది. అక్కడి నుంచి బ్రెజిల్, ఇంగ్లాండ్, స్వీడన్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఆయా దేశాల ప్రతినిధులు బెంగళూరులోని చేతన ఆర్గానిక్ సంస్థ కార్యాలయంలో సంప్రదించి పత్తిని కొనుగోలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా విదేశీ కంపెనీ అయిన డెబెల్లా.. అనేక సేవా కార్యక్రమాలు చేపడుతోంది. ఈ కంపెనీ 2009లో ఏజెన్సీలోని సుమారు 50 గ్రామాలను దత్తత తీసుకుంది. మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు జీవనోపాధికి సంబంధించి అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగానే నార్నూర్ మండలం మహాగామ్ గ్రామంలో 50 మరుగుదొడ్లు నిర్మించడంతోపాటు విద్యార్థులు కూర్చోవడానికి 350 బెంచీలు, సైకిళ్లను పంపిణీ చేసింది.

పర్యటించిన స్వీడన్ దేశస్తులు



స్వీడన్ దేశానికి చెందిన క్లాత్ బ్రాండ్ కంపెనీ నిర్వాహకులు అలెగ్జాండర్, లార్స్‌గున్నార్ గత డిసెంబర్ 13, 14 తేదీల్లో ఏజెన్సీ గ్రామాల్లో పర్యటించారు. గిరిజనులు సాగుచేస్తున్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతు సంఘాలతో సమావేశమై వారి జీవన విధానం, పంటలు పండించే తీరు, సంస్థ ద్వారా అందుతున్న సహాయ సహకారాలపై ఆరా తీశారు. జైనూర్ మండలంలోని ఉషేగాం, రాగాపూర్, నార్నూర్ మండలంలోని పిప్రి, మహాగాం గ్రామాలను సందర్శించి తమ సంస్థ ద్వారా చేపట్టిన సామాజిక కార్యక్రమాలను పర్యవేక్షించారు.

యోగానందం

- ✧ నిత్యం యోగాతో రుగ్మతలు దూరం
- ✧ రోజంతా ఉత్సాహం.. హుషారు
- ✧ నడవడికలో సానుకూల మార్పులు
- ✧ విద్యార్థులకు చదువుపై ఏకాగ్రత
- ✧ సాధనపై ఆసక్తి చూపుతున్న జనం
- ✧ పెరుగుతున్న శిక్షణ సంస్థలు



సంగారెడ్డి టౌన్: యోగా భారతీయుల వారసత్వం. ఇది పెద్ద సంపద. ఒకప్పుడు కేవలం మన దేశానికి మాత్రమే పరిమితమైంది. ప్రతి వ్యక్తి అభద్రత భావం, ఒత్తిడి లేకుండా ఉంటేనే ఏ రంగంలో అయిన రాణించగలుగుతారు. నిత్యం వృత్తి పరంగా ఎంత కష్టపడినా రోజుకు రెండు గంటలు ఎవరికీ వారు కొంత సమయాన్ని యోగ చేసేందుకు కేటాయించుకుంటే ఆరోగ్యంతో పాటు ఆనందం మన సొంతమవుతుంది. యోగ చేయడం ద్వారా సంపూర్ణం ఆరోగ్యం సాధించవచ్చు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా యోగ చేయాలి. ప్రపంచ దేశాలు మొత్తం ఇప్పుడు యోగా వైపు చూస్తున్నాయి. యోగా చేయడం వల్ల విద్యార్థులు చదువుపై ఏకాగ్రత సాధించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఉదయం వేళలో ఖాళీ పొట్టతో యోగాభ్యాసం చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు. యోగ చేయకుండా వ్యాధి రహితంగా ఒత్తిడి లేకుండా ఆనందకరంగా జీవనం సాగించడం సాధ్యంకాదు. యోగాభ్యాసంతో ఏ వ్యాధినైనా నియంత్రించవచ్చని సంబంధిత నిపుణులు చెబుతున్నారు. ఈ బీజీ జీవితంలో చాలా మంది ఆరోగ్యంపై దృష్టి సారించలేకపోతున్నారు. పని ఒత్తిడితో విశ్రాంతి లేక తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్లతో వయస్సుతో సంబంధం లేకుండా అనేక వ్యాధులకు గురవుతున్నారు. ఒత్తిడిని జయించాలంటే యోగ ఒక్కటే పరిష్కారమని నిపుణులు చెబుతున్నారు. జూన్ 21ని అంతర్జాతీయ యోగ దినంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించడంతో యోగ గొప్పతనం ప్రపంచానికి చాటినట్లు అయ్యింది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- పరిసరాలను , శరీరాన్ని శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవాలి.
- ఏమి తినకుండా అంటే ఖాళీ కడుపుతో యోగ చేయాలి.
- తేలికపాటి సౌకర్యంగా ఉండే కాటన్ దుస్తులను ధరించాలి.
- హడావుడిగా కాకుండా ఆసనాలను నెమ్మదిగా వేయాలి.
- ముందుగా శరీరం గురించి తెలుసుకోవాలి.
- ఉచ్ఛ్వాస, నిచ్ఛ్వాసలను జాగ్రత్తగా గమనిస్తుండాలి.
- సాధ్యమైనంత వరకు ముక్కు ద్వారానే శ్వాస తీసుకోవాలి. కొన్ని సందర్భాల్లో తప్ప నోటి ద్వారా గాలిపీల్చకూడదు. వదలకూడదు, యోగా గురువు సూచించినట్లుగా ఆసనాలు వేయాలి.
- యోగ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ధ్యానంతో ముగిస్తే మంచి లాభాలుంటాయి.
- యోగా చేసిన 20 నుంచి 30 నిమిషాల తర్వాత స్నానం చేయాలి.
- యోగ పూర్తి అయిన 30 నిమిషాల అనంతరం ఆహారం తీసుకోవాలి.

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో యోగా శిక్షణ ఇచ్చే కేంద్రాలు సుమారు 10 వరకు ఉన్నాయి. రకరకాల యోగ పద్ధతుల్లో ప్రజలకు పలు సంస్థలు శిక్షణ ఇస్తున్నాయి. సంగారెడ్డి పట్టణంలోని ప్రశాంత్‌నగర్‌లోని శిశు మందిరం పాఠశాలలో పతాంజలి యోగ పీఠం ద్వారా శిక్షణను ఉచితంగా ఇస్తున్నారు. ఈ శిక్షణ కేంద్రాన్ని 'సాక్షి' సందర్శించి శిక్షణ పొందుతున్న వారితో ముచ్చటించింది.

వ్యాధులు దూరమవుతాయి



2004 సంవత్సరం నుంచి యోగాభ్యాసం చేయడం జరుగుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు యోగా తప్పనిసరి. యోగా చేసే వారు ఎటువంటి పరిస్థితులైన తట్టుకునేందుకు సిద్ధంగా ఉంటారు. సంగారెడ్డితో పాటు జహీరాబాద్, సదాశివపేట, పటాన్‌చెరు తదితర ప్రాంతాల్లో ఉచిత యోగా కేంద్రాలు నిర్వహించబడుతున్నాయి. వేళలో యోగా చేస్తే మంచిది. ప్రాణాయమంతో గుండె సంబంధత వ్యాధులు, కపాల భాతీతో లీవర్ సంబంధ వ్యాధులు అనులోమ్, వీలోమ్‌తో రక్తపోటు దూరమవుతాయి. నేర్చుకున్న తర్వాత సాధకుడి స్థితిని బట్టి అభ్యాసం చేయాలి. ప్రాణయామం ఏ వయస్సు వారైనా చేసుకోవచ్చు. ఐదు సంవత్సరాల వయస్సు గల వారు యోగాను మొదలు పెట్టవచ్చు. ముఖ్యంగా సాత్వికాహారం తప్పనిసరి.

– నవాజ్ రెడ్డి, యోగా గురువు

బరువు తగ్గాను



15 రోజుల్లో అధిక బరువు తగ్గాను. 80 కిలోల నుంచి 72 కిలోల వరకు తగ్గాను. యోగాతో పాటు ఆహార నియమాలు పాటించడం వల్ల ఆరోగ్యంగా ఉన్నాను.

– నర్సింలు



ధ్యానంలో సాధకులు

ప్రతిరోజు తప్పనిసరిగా..



పది సంవత్సరాలుగా యోగ సాధన చేస్తున్నాను. బీపీ, షుగర్ కంట్రోల్‌లో ఉన్నాయి. మందులు వాడుతూనే ప్రతి రోజు యోగా చేస్తాను. ఏలాంటి ఇబ్బంది లేదు. 63 ఏళ్ల వయస్సులోనే ఈజీగా ఆసనాలు వేయగలుగుతున్నాను.

– కృష్ణ

వెన్నునొప్పి తగ్గింది



ఆరు నెలలుగా యోగాభ్యాసం చేస్తున్నాను. వెన్నునొప్పి, కీళ్లనొప్పులు పూర్తిగా తగ్గాయి. డాక్టర్లు సైతం సూర్యనమస్కారాలు చేయాలని సూచిస్తున్నారు. యోగాతో చాలా రిలీఫ్‌గా ఉంది.

– శ్రీనివాస్

కోపం తగ్గిపోయింది..



పనిలో భాగంగా అనేక కారణాలతో ఎంత ఒత్తిడికి గురైనప్పటికీ ముందులా కోపం రావడం లేదు. యోగా అనంతరం శారీరకంగా ఫిట్‌నెస్‌తో ఉన్నాను. పూర్తి ఆరోగ్యంగా కూడా ఉన్నాను.

– రాజు

యువత ముందుకు రావాలి



జిమ్‌ల వల్ల ఫిజికల్ ఫిట్‌నెస్ మాత్రమే సాధ్యమవుతుంది. మానసిక ప్రశాంతత ఆరోగ్యం కోసం యువత యోగా నేర్చుకునేందుకు ముందుకు రావాలి.

– మహేశ్

ప్రభుత్వం ప్రారంభించాలి..



ప్రజలకు ఆరోగ్యాన్ని ఇచ్చే యోగ సెంటర్‌లను ప్రభుత్వం ప్రారంభించాలి. క్రీడలను ప్రోత్సాహిస్తున్నట్లుగా ప్రత్యేక భవనలు ఏర్పాటు చేసి సంపూర్ణ ఆరోగ్యం కలిగిన సమాజ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

– సతీశ్

హరిద్వార్‌లో శిక్షణ..



గతంలో వెన్నునెప్పి ఉండేది. 12 సంవత్సరలుగా యోగ చేస్తున్నాను. హరిద్వార్‌లో శిక్షణ పొందాను. గతంతో పోల్చితే ఇప్పుడు సంపూర్ణ ఆరోగ్యంతో ఆనందంగా ఉన్నాను.

–రాజ్‌కుమార్



పిట్టలవాడలో నిర్మించిన సీసీ రోడ్లు



మిషన్ భగీరథలో నిర్మించిన వాటర్ ట్యాంక్

సొంతింటి కల సాకారం

- పిట్టలవాడలో 22 డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పూర్తి
- ప్రతి ఇంటి ఎదుట సీసీ రోడ్డు
- ఇళ్ల చుట్టూ పచ్చని మొక్కలు
- ఇంటింటికీ ఇంకుడు గుంతల నిర్మాణం
- ఆనందంలో గ్రామస్తులు

తొగుట(దుబ్బాక):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పిట్టలవారి జీవితాల్లో వెలుగులు నింపింది. తొగుట మండలం గోవర్ధనగిరి మదిర చిన్న ముత్యంపేట (పిట్టలవాడ) వాసులు ఇన్నాళ్లు ఇళ్లు లేక గ్రామాలకు దూరంగా అడవి ప్రాతంలో పూరిగుడిసెల్లో నివాసముంటున్నారు. ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ...బతుకులు వెళ్లదీసేవారు. రెక్కల కష్టాన్ని నమ్ముకుని కుటుంబాలను పోషించుకునేవారు. నిత్యం అడవికి వెళ్లి పిట్టలను పట్టుకుని పట్టణాల్లో విక్రయించి వచ్చిన డబ్బులతో నిత్యావసర వస్తువులు తెచ్చుకుని బతికేవారు. శికారు దొరకని రోజు కుటుంబం మంచినీళ్లతో కుడుపునింపుకునేవారు. అడవిలో పాములు, తేళ్లు వంటి విషపురుగుల మధ్యన బతుకు వెళ్లదీస్తున్నారు. కుటుబాలు పెరిగినా వారు అవే గుడిసెలను పెంచుకుంటూ జీవిస్తున్నరు.

ఈ పరిస్థితుల్లో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకం వారి జీవితాల్లో వెలుగులు నింపింది. అర్ధరాత్రి సమయంలో ఏ అవసరమొచ్చినా సుమారు 4 కిలోమీర్ల దూరం వెళ్లాల్సిన దుస్థితి. ఇలాంటి దీనస్థితిలో కొట్టుమిట్టాడుతున్న పిట్టలవారి జీవితాలను మార్చివేసింది ప్రభుత్వం. ఉద్యమ సమయంలో పిట్టలవాడలో పర్యటించిన ప్రస్తుత రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి వారి దీన స్థితిని చూసి చలించిపోయారు. మొట్ట మొదట పిట్టలవాడలో ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇక్కడ సుమారు 80 కుటుంబాలు నివాసముంటున్నాయి. మొదటి విడతగా 22 ఇళ్లు మంజూరు చేశారు. రూ 2.83 కోట్ల వ్యయంతో డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించారు. అంతేగాకుండా వాడలో మిషన్ భగీరథ పథకంలో 20 వేల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకును నిర్మించారు. ప్రభుత్వం ఇంటింటికీ నల్లా కనెక్షన్ ఇచ్చారు.

ఇక్కడ సుమారు 50 మంది బాలబాలికలు న్నారు. వీరంతా పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారు. గత ఏడాది నవంబర్ 17న రాష్ట్ర నీటి పారుదల శాఖమంత్రి తన్నీరు హరీశ్‌రావు చేతుల మీదుగా గృహ ప్రవేశాలు చేశారు. ప్రస్తుతం 22 కుటుంబాలు కొత్త ఇళ్లలో నివసిస్తున్నారు. వారికి గ్యాస్ కనెక్షన్ ఇప్పించేందుకు ఎమ్మెల్యే చర్యలు చేపట్టారు. ఇళ్ల మధ్యన సీసీ రోడ్లు నిర్మించి రోడ్డుకు రెండు వైపులా మొక్కలునాటారు. దీంతో పిట్టవాడకు కొత్త శోభ సంతరించుకుంది.



పిట్టలవాడలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు



అందంగా కనిపిస్తున్న ఇళ్లు

కలలో కూడా ఊహించలేదు



ఇన్నాళ్లు పూరి గుడిసెలో ఉంటున్న మాకు ప్రభుత్వం ఇళ్లు నిర్మించి ఇస్తుందని కలలో కూడా ఊహించుకోలేదు. ఎమ్మెల్యే సార్ మాకు ఇళ్లు కట్టిస్తామని వస్తే మేమంతా అందరిలాగా వచ్చిపోతారనుకున్నాం. గుడిసెల్లో బతుకుతున్న మాకు ఇంతమంచి భవనం నిర్మించి ఇచ్చారు. మా 22 కుటుంబాల్లో వెలుగులు నింపిన ఎమ్మెల్యే సార్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం.

–కాళియ యాదయ్య

కొత్త ఇంటి కల నేరవేరింది



గుడిసెల్లో నివాసముంటూ పిల్లలతో అనేక ఇబ్బందులు పడ్డాం. ఇలాంటి సమయంలో ఎమ్మెల్యే సార్ మాకు చక్కటి డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇచ్చారు. పిల్లలతో సంతోషంగా కొత్త ఇళ్లలో నివసిస్తున్నాం. మాకు గ్యాస్ పొయ్యిలు ఇస్తారని చెప్పిండు. త్వరగా ఇస్తే ఇళ్లముందు వంట చేసుకునుడు తప్పుతది.మహిళల తరఫున సార్‌కు ధన్యవాదాలు చెపుతున్నా.

–తుమ్మల యాదమ్మ

జీవితాంతం గుర్తుండే రోజు..



పిట్టలవారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి అందజేయడం జీవితంలో సంతోషకరమైన రోజు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పునులు ప్రారంభించే సమయంలో సాధ్యమయ్యేనా అంటూ నాలో అనుమానం ఉండేది. కానీ నా మిత్రుడు, సర్పంచ్ ఎల్లయ్య పట్టుదలతో 22 ఇళ్లు నిర్మించాం. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిని ప్రోత్సహిస్తున్న సీఎం కేసీఆర్‌కు నియోజకవర్గం ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నా.

– సోలిపేట రామలింగారెడ్డ, దుబ్బాక ఎమ్మెల్యే

బీమాతో ధీమా

- * ప్రతి గ్యాస్‌కు బీమా సౌకర్యం
- * తగిన ధ్రువపత్రాలు జతచేస్తే చాలు

టేక్మాల్(మెదక్): గ్యాస్ దైనందిన జీవితంలో ఒక భాగం. ప్రభుత్వాలు చౌకగా సబ్సిడీపై అందిస్తుండడంతో నిరుపేదల ఇళ్లలోనూ గ్యాస్ వెలుగులు కనిపిస్తున్నాయి. బండ కనిపిస్తుంది. అయితే గ్యాస్ ప్రమాదాలతో పలు ఇబ్బందులు తప్పడం లేదు. వంట గ్యాస్ లీకై ప్రమాదం సంభవిస్తే ఆ సిలిండర్ కంపెనీ ఇండెన్, హెచ్‌పీ, భారత్ ఇలా సంస్థ ఎదైనా ఆ సంస్థ బాధ్యత వహించి ప్రమాదానికి సంబంధించిన నష్ట పరిహారం బీమా రూపంలో చెల్లించాలి. ఈ విషయం వినియోగదారుల్లో చాలా మందికి తెలీదు. వంట గ్యాస్ లీకేజీ వల్ల ప్రమాదం సంభవిస్తే దానికి సంభందించిన బీమా క్లెయిమ్ ఎలా చేసుకోవాలి? నిబంధనలు ఏమిటి?పరిహారం పొందెందుకు ఏయే ధ్రువీకరణ పత్రాలు కావాలో అంశాలతో ప్రత్యేక కథనం..

పబ్లిక్ లయబిలిటీ హామీ ఇలా..

వంటగ్యాస్ (ఎల్‌పీజీ) వినియోగదారులకు ఆయా ఆయిల్ కంపెనీలు పబ్లిక్ లయబిలిటీ ఇన్సూరెన్స్ కింద బీమా కల్పిస్తున్నాయి. ఈ విషయం ఆ కంపెనీలకు సంబంధించిన సిటిజన్ చార్టులో పేర్కొంటాయి. ఆయా కంపెనీల్లో రిజిస్టరైన ఖాతాదారులందరికి వర్తిస్తుంది. ఈ పాలసీలో థర్డ్ పార్టీ బీమా సౌకర్యం కూడా మిళితమై ఉంటుంది.

బీమా పరిహారం కావాలంటే..

ఇంటిలో వంట గ్యాస్ సిలిండర్ పేలితే తక్షణం ఆ సిలిండర్‌కు సంబంధించిన కంపెనీ డీలర్‌కు(డిస్ట్రిబ్యూటర్) తెలియజేయాలి. అతను ఆ కంపెనీ సెల్ప్ అధికారికి సమాచారం అందిస్తాడు. సెల్ప్ అధికారి స్థానిక తహసీల్దార్, ఇన్సూరెన్స్ సర్వేయర్, అగ్రిమాపక శాఖ అధికారి వచ్చి ఘటన జరిగిన ఇంటిని, చుట్టుపక్కల వారిని విచారిస్తారు. అనంతరం బీమా క్లెయిమ్ చేసెందుకు చర్యలు తీసుకుంటారు. ప్రమాదం జరిగిన ఇంటికి సంబంధించిన గ్యాస్ సిలిండర్ ఎక్కడ బుక్ చేసుకుంటారో ఆ డీలర్ నుంచే ఇన్సూరెన్స్ క్లెయిమ్ అవుతుంది.



ఇలా అయితే వర్తించదు..

- సిలిండర్ బుక్ చేసుకున్న డోర్ నంబర్ కాకుండా మరో డోర్ నంబర్‌లో ప్రమాదం జరిగినప్పుడు.
- సిలిండర్ లీకేజీ అయినప్పుడూ మాత్రమే బీమా క్లెయిమ్ చేస్తారు. ప్రమాదానికి సంబంధించిన ప్రాంతం, వివరాలను ఏడు రోజుల్లోపు బీమా కంపెనీకి అందినప్పుడే క్లెయిమ్ అవుతుంది.
- ఉద్దేశపూర్వకంగా ప్రమాదం సంభవించిందని వినియోగదారుడిపై అనుమానం వచ్చి పోలీస్ విచారణ జరుగుతున్నట్లయితే బీమా వర్తించదు.

రూ.రెండు లక్షల వరకు..

గ్యాస్ లీకేజి వల్ల ప్రమాదం జరిగిన సంఘటనలో వ్యక్తి మృతి చెందితే సుమారుగా రూ.6లక్షలు, గాయాలైతే రూ.25వేల నుంచి రూ.2లక్షల వరకు, ప్రమాదంలో గృహోపకరణాలు, ప్రమాదం చోటు చేసుకున్న ఇల్లు డ్యామేజీకి గురయితే బీమా కంపెనీ సర్వేయర్ సర్వే రిపోర్ట్ సక్రమంగా ఉంటే రూ.2లక్షల వరకు పరిహారం చెల్లిస్తారు. అలాగే వినియోగదారుడికి ఇంట్లో గ్యాస్ లీకేజీ వల్ల చుట్టు పక్కల ఉండే నివాసాల్లోకి ఆ ప్రమాదం పాకితే ఆ ప్రమాదానికి జరిగిన నష్టానికి సంబంధించిన మొత్తం కలిపి బీమా వర్తిస్తుంది.

డిస్ట్రిబ్యూటర్‌కు సమాచారం..

సిలిండర్ పేలితే డిస్ట్రిబ్యూటర్‌కు తక్షణం సమాచారం అందించి కంపెనీ పుస్తకం, బుక్ చేసుకున్న రశీదు, ప్రమాదం జరిగిన ఇంటి డోర్ నంబర్, పరిహారం కోరుతూ అర్జీతో పాటూ డిస్ట్రిబ్యూటర్ వద్ద ఉండే బీమా క్లెయిమ్ దరఖాస్తు అందించాలి. ఈ విషయంలో పౌరసరఫరాల శాఖకు ఏ మాత్రం సంబంధం ఉండదు. ఇదంతా వినియోదారుడు, డిస్ట్రిబ్యూటర్, కంపెనీ అధికారి, బీమా కంపెనీ మధ్య జరిగే వ్యవహారం.

కావాల్సిన పత్రాలు

ప్రమాదంలో మరణించిన సందర్భాల్లో.. సంబంధిత అధికారి జారీ చేసిన మరణ ధ్రువీకరణ పత్రం, పోస్టుమార్టం రిపోర్టు, అగ్రిమాపక అధికారి నివేదిక, ప్రమాదం జరిగినట్లు రిపోర్టు పత్రాలు ఒరిజినల్స్ జతపరచాలి. గాయపడిన సందర్భాల్లో వైద్యుడి ప్రిస్క్రిప్షన్, మందులు కొనుగోలు చేసిన రశీదు, చికిత్స చేసుకున్న వైద్యుడి నుంచి ధ్రువీకరణ పత్రం, డిశ్చార్జి సమ్మరిని జతపరచాలి. ఆస్తినష్టం జరిగినపుడు బీమా కంపెనీ సర్వేయర్ ఇచ్చిన ధ్రువీకరణ పత్రం జతచేయాలి.



పశువుల ఆరోగ్యానికే వ్యాక్సినేషన్


వ్యాక్సిన్ ఇస్తున్న అశోక్‌కుమార్

చేగుంట(తూప్రాన్): రైతుల పశువులు ఆరోగ్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతోనే వ్యాక్సినేషన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి డాక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని మక్కరాజీపేటలో పశువులకు గాలికుంటు నివారణ కోసం చేపట్టిన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి వ్యాక్సినేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 3 లక్షలకు పైగా పశువులకు గాలికుంటు నివారణ వ్యాకిన్ అందించనున్నట్లు తెలిపారు. మండలంలో 15 వేల పశువులకు వ్యాక్సినేషన్ జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 23 విడతలు వ్యాక్సినేషన్ కార్యక్రమాలను పూర్తి చేనట్లు వివరించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంతాల రైతులంతా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు రెడ్యానాయక్ చేగుంట పశువైద్యాధికారి శ్రీనివాస్, సిబ్బంది, గోపాల్, సుప్రియ గ్రామ రైతులు పాల్గొన్నారు.

17న స్కీం వర్కర్ల దేశవ్యాప్త సమ్మె


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మనోహరాబాద్(తూప్రాన్): స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ఈ నెల 17న దేశవ్యాప్త సమ్మెను సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి మహేందర్ ప్రకటనలో తెలిపారు. గురువారం మండలంలోని కాళ్లకల్ విద్యుత్ కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. 17న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో ప్రతి కార్మికుడు, కేంద్ర ప్రభుత్వ పథకాలలో పని చేస్తున్న స్కీం వర్కర్లు, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులు, కస్తూర్బా టీచర్స్, ఎఎన్‌ఎంలు, 104, 108 ఉద్యోగులు, ఐకేపీ తదితర కార్మికులందరూ పాల్గొని విజయవంత చేయాలన్నారు. కార్మికులను జాగృతం చేయడం కోసం జిల్లా కేంద్రంలో గల కేవల్‌కిషన్ భవనంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు పాల్గొన్నాలని సూచించారు. ఆయన వెంట జిల్లా నాయకులు బీ. స్వామి, నర్సింలు, రాజు, శ్రీను తదితరులున్నారు.

సింగూరు ప్రాజెక్టును ఖాళీ చేస్తారా ?

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బి.సంజీవరావు



జోగిపేట(అందోల్): సింగూరు ప్రాజెక్టును ఖాళీ చేస్తారా? అని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జి బి.సంజీవరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. పోయిన నెలలోనే 15 టీఎంసీల నీటిని నిబంధనలకు విరుద్ధంగా శ్రీరాంసాగర్‌కు తరలించారన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రాంతాలకు కేవలం 2 టీఎంసీల నీటిని మాత్రమే వదిలి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందన్నారు. సింగూరు జలాలను ఉమ్మడి జిల్లాలకు మాత్రమే పరిమితం చేయాలని నాయకుల ప్రకటనలు కేవలం ఎన్నికల సమయంలోనే చేస్తున్నారన్నారు. నిండుకుండలా ఉన్న ప్రాజెక్టులోని నీటిని ఖాళీ చేసేందుకే ప్రభుత్వం నిర్ణయించినట్లుగా స్పష్టమవుతుందన్నారు. నియోజవకర్గంలోని 40వేల ఎకరాలకు సేద్యానికి నీరందించేందుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కాల్వల నిర్మాణానికి రూ.90 కోట్లు మంజూరు చేయించిన విషయం అందరికి తెలిసిందేనన్నారు. ఆయన పుణ్యమాని ఈరోజు నియోజకవర్గ రైతాంగం సేద్యానికి నీరందుతున్నారు.

కొంప ముంచిన నకిలీ విత్తనాలు

- 8 ఫీట్ల వరకు పెరిగినా పత్తికి కాత లేదు
- ఎలాంటి రసీదులు ఇవ్వని వ్యాపారులు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని వ్యవసాయాధికారులు
- పంటను పరిశీలించిన మంజీరా రైతు సమాఖ్య సంఘం


ఏపుగా పెరిగిన పత్తి మొక్కను చూపుతున్న రైతు


పరిశీలిస్తున్న మంజీర రైతు సంఘం నాయకులు

అల్లాదుర్గం(మెదక్): నకిలీ విత్తనాలు రైతుల కొంపముంచాయి. పత్తి పంట ఎనిమిది ఫీట్ల మేర పెరిగినా పూత లేదు, కాత లేదు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్టు పెడ్తామని ప్రభుత్వం హెచ్చరిస్తున్నా.. అది ఎక్కడ అమలు జరగడం లేదు. జీరో దందా చేస్తున్న అక్రమా వ్యాపారులు రైతులకు నకిలీ విత్తనాలు, మందులు అంటాకడుతూ యథేచ్చగా మోసాలకు పాల్పడుతున్నారు. వ్యవసాయాధికారులు మాముళ్లకు కక్కుర్తి పడి తనిఖీలు చేయక పోవడంతో రైతులను నిలువునా ముంచుతున్నారు. నకిలీ పత్తి విత్తనాలతో పంటలు పండక రైతులు నష్టపోయిన సంఘటన అల్లాదుర్గం మండలం ముప్పారంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతులు నాగరాజు, సంగారెడ్డి, బర్గుల రాములుతో పాటు మరి కొంత మంది రైతులు అల్లాదుర్గం ఉమ్మడి మండలం వట్‌పల్లి గ్రామంలోని వ్యాపారుల వద్ద నక్షత్ర, భక్తి, సురక్ష, జాదు, కావేరి పత్తి విత్తనాలు కొనుగోలు చేసి పంటలు వేశారు. పత్తి పంట 8 ఫీట్ల వరకు పెరిగి కాయలు కాసిన పత్తి మాత్రం రాలేదు. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు.

ఫిర్యాదు చేసినా ఫలితం..

ఈ విషయంపై మండల వ్యవసాయాధికారులకు ఫిర్యాదు చేసినా ఏలాంటి చర్యలు తీసుకోలేదని రైతులు వాపోతున్నారు. రైతు సంగారెడ్డి 8 ఏకరాలలో, నాగరాజు 5 ఏకరాలు కౌలు, మరో 4 ఎకరాలు సొంత భూమిలో, బర్గుల రాములు 3 ఏకరాల్లో పత్తిని సాగు చేశారు. ఎకరాకు రెండు క్వింటాళ్ల దిగుబడి కూడా రాలేదని రైతులు వాపోయారు. నాగరాజు 3లక్షల రూపాయలు, సంగారెడ్డి 4 లక్షల రూపాయలు, రాములు లక్షా 50 వేల రూపాయల వరకు నష్టపోయినట్లు వివరించారు. విత్తనాలు, మందులు విక్రయించిన వ్యాపారీని ప్రశ్నిస్తే ఆయన ఏమీ చేయలేనని, మళ్లీ షాపు వద్దకు వస్తే గెంటివేస్తానని బెదిరించినట్లు రైతులు వివరించారు.

జిల్లా అధికారులకు ఫిర్యాదు

విషయం తెలుసుకున్న తెలంగాణ మంజీరా రైతు సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్ గురువారం బాధిత రైతుల పంటలను పరిశీలించారు. వ్యాపారులు నకిలీ విత్తనాలు, మందులు ఇవ్వడం వల్లనే రైతులు నష్టపోయినట్లు తెలిపారు. వ్యాపారులు జీరో దందా చేస్తూ, ఉద్దేరకు, విత్తనాలు ఎరవులు రైతులకు విక్రయించి వారికి ఏలాంటి రశీదులు ఇవ్వడం లేదన్నారు. వ్యవసాయాధికారులు సైతం వ్యాపారులకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ముప్పారంలో 200 ఏకరాల్లో పత్తి రైతులు నష్టపోయారని చెప్పారు. ఈ విషయంపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సంగిశెట్టి, విశ్వేశ్వర్, అర్జున్‌రావ్ , బస్వరాజ్, పరమేశ్వర్, సంగమేశ్వర్ పాల్గొన్నారు.

పూర్తిగా నష్టపోయాను..



నకిలీ విత్తనాలే కోంప ముంచాయి. ఈ విషయంపై వ్యాపారీ మునిపల్లి ఈశ్వరప్పను ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారు. పత్తి సాగు చేయడంతో దిగుబడి రాలేదని, 3 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టగా పూర్తిగా నష్టపోయాను. పత్తి విత్తనాలు, మందులు కొనుగోలు చేస్తే అసలు రశీదే ఇవ్వ లేదు.

– నాగరాజు , రైతు , ముప్పారం

పట్టించుకోని అధికారులు



రైతులు వ్యాపారుల అక్రమ దందాకు నష్టపోయిన అధికారులు అసలు పట్టించుకోవడం లేదు. నకిలీ విత్తనాలతో పంటలు పండలేదని వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకెళ్తే ఎమి చేయలేమని సమాధానం ఇచ్చారు. వ్యాపారులకే వత్తాసు పలుకుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రైతులను ఆదుకోవాలి.

– సంగారెడ్డి , రైతు, ముప్పారం

ఎస్సీ వర్గీకరణ కోసం పార్లమెంటులో గళం విప్పాలి


వెల్దుర్తిలో మాట్లాడుతున్న నాయకులు

వెల్దుర్తి(తూప్రాన్): ఎస్సీల వర్గీకరణ కోసం అన్ని పార్టీల ఎంపీలు పార్లమెంటులో గళం విప్పాలని ఎమ్మార్పీయస్ జాతీయ ఉపాధ్యక్షుడు మాసాయిపేట యాదగిరి, జిల్లా కార్యదర్శి చెట్లపల్లి యాదగిరిలు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ అందుకోసం సీఎం కేసీఆర్ నాయకత్వం వహించి ఎస్సీలకు న్యాయం చేయాలని కోరారు. గురువారం వెల్దుర్తికి వచ్చిన సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. వర్గీకరణ కోసం ఉద్యమం చేపట్టిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణ కోసం దృష్టి పెట్టాల్సింది పోయి అరెస్టులు, నిర్బంధాలు అణచివేతలకు పాల్పడడం దారుణమైన చర్య అన్నారు. వర్గీకరణకు మొదటి శత్రువు బీజేపి అని గుర్తు చేశారు. అదికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ చేపడతామని హామి ఇచ్చిన తెలంగాణ సర్కార్ మూడేళ్లయినా పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. సమావేశంలో మండల ఎమ్మార్పీఎస్ నాయకులు రత్నం, చంద్రం, అంజయ్యలు పాల్గొన్నారు.

అంతా మా ఇష్టం

- ఇష్టారీతిగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులు
- అటెండెన్స్ రిజిస్టర్ కొనుగోలు చేయని టీచర్లు
- సర్పంచ్, ఎంపీటీసీ తనిఖీల్లో బయటపడిన వైనం
- సలాబత్‌పూర్ పీర్లతండాలో ఉపాధ్యాయుల తీరిది



కౌడిపల్లి మండలం సలాబత్‌పూర్ పీర్లతండా పాఠశాల

కౌడిపల్లి(నర్సాపూర్): విద్యార్థులకు విద్యాబుద్ధులు, క్రమశిక్షణ నేర్పాల్సిన ఉపాధ్యాయులే వాటిని ఉల్లంఘిస్తున్నారు. ప్రతిరోజు హాజరు రిజిస్టర్‌లో సంతకాలు పెట్టాల్సిన ఉపాధ్యాయులు కొత్త ఏడాది ప్రారంభమై నాలుగురోజులు గడుస్తున్నా.. ఇంకా రిజిస్టర్‌ను కొనలేదు. సంతకాలు పెట్టలేదు. ఇదేంటేని గ్రామస్తులు ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తే తర్వాత కొనగోలు చేసి సంతకాలు పెడతామని సమాధానం ఇచ్చారు. ఈ సంఘటన కౌడిపల్లి మండలంలోని సలాబత్‌పూర్ పంచాయతీ పరిధిలోని పీర్లతండాలో చోటుచేసుకుంది.

పీర్లతండాలో ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు అజయ్‌కుమార్, విజేత పని చేస్తున్నారు. ప్రతిరోజు విధులకు హాజరుకావల్సి ఉండగా ఒకరు మాత్రమే వచ్చి మరొకరు గైర్హాజర్ అవుతూ షిఫ్టింగ్ పద్ధతిలో డ్యూటీ చేస్తున్నటు తండావాసులు గుర్తించారు. ఈ విషయాన్ని సర్పంచ్, ఎంపీటీసీలకు వివరించారు. దీంతో గురువారం సర్పంచ్ మంజుల, ఎంపీటీసీ తులసి పలువురు గ్రామస్తులతో కలిసి పాఠశాలకు వెళ్లారు. గురువారం విజయ్‌కుమార్ మాత్రమే విధులకు హాజరయ్యాడు. మరో ఉపాధ్యాయురాలు విజేత పాఠశాలకు రాలేదు. కాగా 2, 3వ తేదీల్లో విజయ్‌కుమార్ గైర్హాజరీ కాగా విజేత హాజరయ్యారు. ఈ విషయం పరిశీలించి ఉపాధ్యాయులను అటెండెన్స్ రిజిస్టర్ ఇవ్వమని కోరారు. దీనికి సమాధానంగా వారు మాట్లాడుతూ.. ఇంకా కొనలేదని కొన్న తర్వాత సంతకాలు చేస్తామని తెలిపారు. ఈ విషయం రాసి ఇవ్వమని తండావాసులు పట్టుపడ్డంతో ఉపాధ్యాయుడు లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చాడు. దీంతో ఈ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ చంద్రశేఖర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేసి చర్యలు తీసుకుంటామని ఆయన గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

పేలిన గ్యాస్ వెల్డింగ్ సిలిండర్

ప్రమాదంలో తెగిపడిన యువకుడి కుడిచేయి




ప్రమాదంలో తెగిపడిన ఆసిఫ్ కుడిచేయి, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆసిఫ్

జహీరాబాద్: గ్యాస్ వెల్డింగ్ సిలిండర్ పేలి ఓ యువకుడి చేయి తెగిపడిన సంఘటన మండలంలోని అల్లీపూర్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ ప్రభాకర్‌రావు కథనం ప్రకారం.. మండలంలోని హోతి(కె) గ్రామానికి చెందిన ఇస్మాయిల్ కుమారుడు ఆసిఫ్ (18) పస్తాపూర్ క్రాస్‌రోడ్డు వద్ద బాలు అనే వ్యక్తి నిర్వహిస్తున్న బైక్, కారు మెకానిక్ షెడ్‌లో పని నేర్చుకుంటున్నాడు. గురువారం సాయంత్రం షాపు యజమాని మోటారు వాహనానికి సంబంధించిన రాడ్‌ను వెల్డింగ్ చేయించుకు రమ్మని పంపించాడు. దీంతో ఆసిఫ్ రాడ్ తీసుకుని సమీపంలోనే ఉన్న సయ్యద్ వెల్డింగ్ షాప్‌నకు వెళ్లాడు. సయ్యద్ వెల్డింగ్ చేస్తుండగా ఆసిఫ్ పక్కనే కూర్చున్నాడు. ఇంతలోనే పెద్ద శబ్దంతో వెల్డింగ్‌కు ఉపయోగించే డ్రమ్ పేలిపోయింది. డ్రమ్‌కు ఉండే మూత ఊడిపోయి ఆసీఫ్ కుడి చేతికి బలంగా తాకడంతో చేయి తెగి పడింది. షెడ్ సైతం స్వల్పంగా దెబ్బతింది. వెంటనే ఆసిఫ్‌ను వైద్యం నిమిత్తం వెల్డింగ్ షాపు యజమాని స్థానిక ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం అక్కడి వైద్యుల సూచన మేరకు తెగిపడిన చేయిని తీసుకుని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కేటీఆర్‌ను కలిసిన శంభీపూర్ రాజు



ఎమ్మెల్సీ, టీఆర్ఎస్ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు శంభీపూర్‌రాజు జన్మదినం సందర్భంగా గురువారం ఆయన మంత్రి కేటీఆర్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆశీస్సులు తీసుకున్నారు. చిత్రంలో ఎంపీ బాల్కసుమన్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

రోడ్లపై చెత్త వేస్తే రూ.500 జరిమానా

నగర పంచాయతీ కమిషనర్ నర్సయ్య

దుబ్బాక: 'స్వచ్ఛ దుబ్బాక పట్టణంగా మార్చేందుకు ప్రజలు సహకరించాలి, నగర పంచాయతీ పరిధిలోని సమస్యలను తెలుసుకోవడానికి కొత్తగా దుబ్బాక స్వచ్ఛత యాప్‌ను రూపొందించాం. ఈ యాప్‌లో ప్రతి ఒక్కరూ చేరాలి. రోడ్లపై చెత్త వేస్తే రూ.500 జరిమానా విధిస్తాం' అని కమిషనర్ గోల్కొండ నర్సయ్య అన్నారు. గురువారం దుబ్బాక పట్టణంలోని ప్రధాన చౌరస్తాలు, రోడ్లపై చెత్త వేస్తే రూ.500 జరిమానా, బహిరంగ మల విసర్జన నిషేధం తదితర హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీ జాతీయస్థాయిలో స్వచ్ఛ సర్వేక్షన్–2018 అవార్డు కోసం పోటీ పడుతోందన్నారు. నగర పంచాయతీ పరిధిలోని ప్రజలు సహకరించాలని కోరారు. మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలన్నారు. ఇళ్లు, వ్యాపార, హోటళ్లు, విద్యా సంస్థలు చెత్తను బహిరంగ ప్రదేశాల్లో పడేయొద్దన్నారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడొద్దన్నారు.

కాలిన మొక్కలు

సిద్దిపేటరూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా మెదటి విడతలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నాటిన మొక్కలు అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాలి బూడిదయ్యాయి. ప్రభుత్వం కార్యాలయ ఆవరణలోనే మొక్కలకు రక్షణలేదంటే గ్రామీణ ప్రాంతాల్లోని మొక్కల సంగతేంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. కాలిపోయి రోజులు గడుస్తున్నా వాటి స్థానంలో తిరిగి మొక్కలు నాటకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

హద్దులు మాయం

హుస్నాబాద్ అటవీ శాఖ రేంజ్ పరిధిలో అటవీ భూముల సరిహద్దులు చెదిరి విస్తీర్ణం తగ్గిపోతోంది. బడాబాబులు అక్రమాలకు తెరలేపి భూ కబ్జాలకు పాల్పడుతున్నారు. కొందరు రెవెన్యూ అధికారులు ఆ శాఖలోని లోపాలను ఆసరాగా చేసుకుని కొందరికి పట్టాలు ఇచ్చారు. మరికొందరు అక్రమార్కులు రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకుని ఉన్నతాధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి పట్టాలు పొంది భూములను కబ్జా చేస్తున్నారు. వందలాది ఎకరాలను అక్రమార్కులు కబ్జా చేయడంతో అటవీ భూములు తగ్గిపోతున్నాయి. అటవీ శాఖ అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అటవీ పరిరక్షణ చేసేందుకు ఉన్న అధికారులు అదనపు బాధ్యతలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

- 790 ఎకరాల లెక్క తేలని అటవీ భూములు
- రికార్డుల ప్రక్షాళనలో వెలుగు చూసిన అక్రమాలు
- కేశ్వాపూర్‌లో రూ.2 కోట్ల విలువైన భూమి కబ్జా?



కేశ్వాపూర్ జీడిగట్ల వద్ద కబ్జాకు గురైన అటవీ భూమి



జిల్లెలగడ్డ శివారులోని అటవీ భూమి

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ అటవీ శాఖ రేంజ్ పరిధిలో కోహెడ, చేర్యాల, అక్కన్నపేట మండలాల్లో 3,933 హెక్టార్లలో భూములు విస్తరించి ఉన్నాయి. హుస్నాబాద్ మండలంలో ఆకునూర్–1, ఆకునూర్–2, రేగొండ, చేర్యాల మండలంలో గురువన్నపేట, చుంచన్నపేట, కోహెడ మండలంలో శనిగరం బీట్లు విభజించి అటవీ పరిరక్షణ చర్యలు చేపడుతోంది. హుస్నాబాద్‌లో రాళ్లు, చెట్లతో కూడి అడవులు ఉన్నాయి. శివారు గ్రామాల రైతులు రాళ్ల, చెట్లను తొలగించి భూములను చదును చేసి కబ్జా చేస్తున్నారు. హుస్నాబాద్ మండలంలోనే 790 ఎకరాల అటవీ భూముల లెక్కలు తేలాల్సి ఉంది. ఉమ్మాపూర్, జిల్లెలగడ్డ, మీర్జాపూర్, రేగొండ అటవీ భూములు ఆక్రమణకు గురవుతున్నాయనే ఆరోపణలున్నాయి.

– అడవుల పరిరక్షణ, కలప అక్రమ రవాణా, జంతువుల పరిరక్షణకు చర్యలు తీసుకున్న అధికారులు అటవీ భూముల సరిహద్దులను మాత్రం ఎప్పుడూ చూడలేదు. ఏళ్లతరబడి అటవీశాఖ అధికారుల పోస్టులు ఖాళీగా ఉండటంతో ఉన్న అధికారులు చూసీచూడనట్లు విధులు నిర్వహిస్తున్నారు. అటవీ శాఖ అధికారులు ఎలాంటి అడ్డంకులు చెప్పకపోవడంతో రెవెన్యూ అధికారులు అక్రమార్కులకు పట్టాలు అందజేశారు. అటవీ ప్రాంతం గిరిజన కుటుంబాలకు ఒక్కొక్కరికి 20 నుంచి 30 ఎకరాలను అడ్డదారిన పట్టాలు ఇచ్చారు. ఇదేమని గ్రామస్తులు ప్రశ్నిస్తే ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని దర్జాగా అటవీ భూములను సాగు చేస్తున్నారు. మరికొందరు ఆక్రమించుకుని పరిశ్రమలను ఏర్పాటు చేసి వ్యాపారం చేస్తూ లాభాలు ఆర్జిస్తున్నారు.

– ఉమ్మడి హుస్నాబాద్ మండలం కేశ్వాపూర్ గ్రామ పరిధిలోని జీడిగట్టు సమీపంలో గల సర్వే నంబర్ 154లో 52 ఎకరాల సాగుకు ఉపయోగపడే సారవంతమైన అటవీ భూమి ఉంది. ఇందులో 2.20 ఎకరాలను గౌడ సంఘానికి ప్రభుత్వం కేటాయించింది. మిగిలిన భూమిలో గ్రామస్తులు గొర్లను, పశువులకు మేత కోసం వినియోగించుకుంటున్నారు. ఇటీవల 30 ఎకరాల భూమిని బడాబాబులు ఆక్రమించారని గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎకరాకు రూ.3.50 లక్షల నుంచి రూ.4 లక్షల ధర పలికే రూ.2 కోట్ల భూమి కబ్జాకు గురవుతోందని చెప్పారు. ప్రభుత్వ భూమిని సర్వే చేసి హద్దులు పెట్టాలని డిమాండ్ చేశారు.

భూముల వివరాలు..

హుస్నాబాద్ బీట్	: 1,800 హెక్టార్లు (4,500 ఎకరాలు)
చేర్యాల బీట్	: 0967 హెక్టార్లు
శనిగరం బీట్	: 1,226 హెక్టార్లు
మొత్తం	: 3, 993 హెక్టార్లు

గోదల మేతకు తిప్పలు..



నాలుగు బర్రెలను పెంచుకొంటామంటే సెలక మేతకు రాకుండా దున్నేస్తున్నారు. మా గోదలను ఎక్కడ మేపుకోవాలి. ఇది అన్యాయం.

– యాటకర్ల వెంకట్రాజం, యాటకర్లపల్లె

హద్దులు పెట్టాలి..



సర్వే నంబర్ 154లో 52 ఎకరాల భూమి కబ్జాకు గురవుతోంది. రెవెన్యూ అధికారులకు చెప్పినా సర్వే చేసుడు లేదు. సర్వే చేసి హద్దులు పెట్టాలి.

– గంధపు రమేశ్, సర్పంచ్

లెక్కలు తేలాలి..

భూ రికార్డుల ప్రక్షాళనలో అటవీ భూముల లెక్కలు తేలాల్సి ఉంది. అటవీ శాఖ చెప్పిన లెక్కలకు, మా సర్వేలో వచ్చిన లెక్కలకు 790 ఎకరాల వ్యత్యాసం వస్తోంది.

– విజయసాగర్, తహసీల్దార్

అక్రమ నిర్మాణాలు సహించేది లేదు

ఈఓ పీఆర్ దేవదాస్

పటాన్‌చెరు: అమీన్‌పూర్ పరిధిలోని అక్రమ వెంచర్లు, నిర్మాణాలను అడ్డుకుంటామని వాటిని ఎంత మాత్రం సహించేది లేదని ఈఓ పీఆర్ దేవదాస్ అన్నారు. గురువారం ఆయన తన సిబ్బందితో పాటు మరోసారి అక్రమ వెంచర్లు, నిర్మాణాల తొలగింపు పనులను నిర్వహించారు. బీరంగూడలోని జయలక్ష్మీనగర్ కాలనీ శివారులో ఓ వెంచర్‌లోని రోడ్లను తొలగించారు. నిబంధనల ప్రకారం హెచ్‌ఎండీఏ అనుమతులు పొందిన తర్వాతే పనులు ప్రారంభించాలన్నారు. ప్రజలను మోసం చేసే విధంగా హెచ్ఎండీఏ అనుమతులు పొందకుండానే పనులు చేయడం తగదన్నారు. పంచాయతీకి లేఔట్లకు అనుమతులు ఇచ్చే అధికారం లేదన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలను సమర్థవంతంగా అడ్డుకుంటామన్నారు. స్థానిక పంచాయతీకి సిబ్బంది కొరత కారణంగానే కూల్చివేతల కార్యక్రమంలో జాప్యం జరుగుతుందే తప్ప వాటిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ పంచాయతీ లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేయరాదని సూచించారు. హెచ్ఎండీఏ అనుమతి ఉన్న వాటిల్లోనే కొనుగోళ్లు చేయాలని స్పష్టం చేశారు. కొందరు అక్రమ పద్ధతుల్లో అనుమతుల కాపీలను సృష్టించి ప్రజలను మోసం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. హెచ్ఎండీఏ అధికారుల ఆదేశాల మేరకు తాము అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామన్నారు. పంచాయతీ సిబ్బందికి హెచ్ఎండీఏ నిబంధనలపై పూర్తి అవగాహన కల్పించామన్నారు. ఎల్ఆర్ఎస్, ఆర్ఎస్ లేని పంచాయతీ లేఔట్‌లలో నిర్మాణాలకు అనుమతులు పంచాయతీ నుంచి ఉండవన్నారు. అనుమతి లేకుండా చేస్తున్న నిర్మాణాలను కూల్చివేస్తామని ఆయన మరోసారి హెచ్చరించారు.



వెంచర్‌లో జేసీబీతో రోడ్లను తవ్విస్తున్న ఈఓపీఆర్, ఇతర సిబ్బంది

వెండితెర



ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి:
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
2 కంట్రీస్
నటరాజ్ 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00
హలో: సితార
ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి:
జ్యోతి 70ఎం.ఎం.
(సదాశివపేట) 11.15, 2.15, 6.15, 9.15

న్యూస్ బాక్స్

రోడ్లపై కేజ్‌వీల్స్ నడపొద్దు

ఎస్‌ఐ రాజేశ్‌నాయక్



హత్నూర(సంగారెడ్డి) :రోడ్లపై కేజ్‌వీల్‌లతో ట్రాక్టర్లను నడిపిస్తే రూ.5 వేల జరిమానతో పాటు కేసులు నమోదు చేస్తామని ఎస్‌ఐ రాజేశ్‌నాయక్ తెలిపారు. గురువారం ఆయ న స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకర్లతో మా ట్లాడుతూ బీటీ రోడ్లపై కేజ్‌వీల్‌తో ట్రాక్టర్లు నడువడం వల్ల రోడ్డు ధ్వంసమై గుంతలు ఏర్పడతాయన్నారు. రూ.కోట్లు వెచ్చించి నూతనంగా రోడ్డు వేస్తున్నప్పటికి కేజీ వీల్‌తో ట్రాక్టర్‌ను రోడ్డుపై నడపడంతో ధ్వంసమవుతున్నాయని ఎస్‌ఐ తెలిపారు.

ఘనంగా పడిపూజ



సంగారెడ్డి టౌన్: పట్టణంలోని బైపాస్ రోడ్డు పరిధిలోని షిర్డీ సాయిబాబా దేవాలయంలో భక్తుడు వీరేందర్ ఆధ్వర్యంలో అయ్యప్ప పడి పూజ ఘనంగా నిర్వహించారు. శ్రీశైలంగౌడ్ గురుస్వామి పర్యవేక్షించారు. అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహానికి అభిషేకం నిర్వహించిన అనంతరం పడి వెలిగించారు. అయ్యప్ప స్వాముల శరణుఘోషలు , ప్రత్యేక భజనలు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రకాశ్ గురుస్వామి, సతీష్‌స్వామి, తదితరులు పాల్గొన్నారు.

వర్మీబెడ్ల పంపిణీ

సదాశివపేట రూరల్(సంగారెడ్డి):సీఎం కేసీఆర్ సేంద్రియ వ్యవసాయానికి అధిక ప్రాధ్యాన్యం ఇస్తూ రైతులను ప్రోత్సహిస్తున్నారని రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఖాలీద్ బాబా, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు రాములు తెలిపారు.గురువారం ఎన్కేపల్లిలో పరంపరాగత్ కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా రైతులకు డ్రమ్ములు,వర్మీబెడ్లు పంపిణీ చేశారు ఏఓఅనిత, ఏఈవోలు సౌమ్య,అంజన్న,సన్నిత్‌రెడ్డి, రైతులున్నారు.



పచ్చదనం ఆహ్లాదం

హత్నూర(సంగారెడ్డి): మండలంలోని దౌల్తాబాద్ గ్రామంలోని ప్రభుత్వ బాలుర వసతిగృహ సముదాయంలో మొక్కలు ఏపుగా పెరిగాయి. హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈ మొక్కలను నాటారు . అవి నేడు పెరిగి పలువురికి ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. చూపరులకు ఆకట్టుకుంటున్నాయి.

'గ్రామాల్లో అభివృద్ధి శూన్యం'

కొండాపూర్(సంగారెడ్డి):తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మూడున్నరేళ్లు పూర్తి అయినా గ్రామాల్లో మాత్రం అభివృద్ధి శూన్యమని టీ మాస్ మండల కన్వీనర్ రాంచెందర్ అన్నారు. గురువారం టీ మాస్ ఫోరం ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు గుంతపల్లి, తేర్పోల్, శివన్నగూడెం గ్రామాల్లో సర్వే నిర్వహించారు. టీ మాస్ మండల కన్వీనర్ రాంచెందర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. మదిర గ్రామాలు సమస్యలకు నిలయాలుగా మారాయన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ మారుస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని రాంచెందర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో టీ మాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు యాదగిరి ,టీ మాస్ నాయకులు రాజయ్య,సతీష్,మల్లేశం, శ్రీనివాస్,బాబురావు,ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



సమస్యలను తెలుసుకుంటున్న రాంచందర్

ఫయాజ్‌నగర్‌లో టీమాస్ సభ్యుల పర్యటన

సదాశివపేట(సంగారెడ్డి): ఫయాజ్‌నగర్ కాలనీ సమస్యలను పరిష్కరించాలని టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు వి. ప్రవీణ్‌కుమార్, పట్టణ చైర్మన్ కె. రాందాస్‌లు డిమాండ్ చేశారు. టీమాస్ అధ్వర్యంలో గురువారం పట్టణ ఫరిధిలోని ఫయాజ్‌నగర్ కాలనీలో పర్యటించి ప్రజాసమస్యలను పరిశీలించారు. కార్యక్రమంలో టీమాస్ నాయకులు ఎస్కే, మౌలాలి, అనిల్, సుధాకర్, పాష, అబ్దుల్ రషిద్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీపీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



సదాశివపేట(సంగారెడ్డి): టీపీఆర్టీయూ నూతన డైరీ, క్యాలెండర్‌ను గురువారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆవిష్కరించారు. టీపీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు అమరకుల లచ్చిరెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షుడు సంజీవయ్య, నాయకులు చంద్రారెడ్డి, నాగిరెడ్డి, లక్ష్మీనర్సమ్మ, అంజిరెడ్డి, నర్సింహారెడ్డి, కనకరాజు, డెబోరా, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

సదాశివపేట(సంగారెడ్డి): మండల పరిధిలోని వెంకటాపూర్, ఆత్మకూర్ గ్రామాలకు చెందిన ఇద్దరు లబ్దిదారులకు గురువారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.44వేల విలువగల చెక్కులను అందజేశారు. మండల పరిధిలోని వెంకటాపూర్, ఆత్మకూర్ గ్రామాలకు చెందిన అరట్ల కృష్ణ, తుల్జన్న కుటుంబసభ్యులకు చెక్కులు పంపిణీ చేశారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

సంగారెడ్డి జోన్:నిబంధనలను అతిక్రమించి శబ్ద కాలుష్యంతో పాటు తోటి ప్రయాణికులకు ఇబ్బందిగా మారిన సైలెన్సర్‌లను ట్రాఫిక్ పోలీసులు గురువారం తొలగించారు. సీఐ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ వాహన చట్టాలను అతిక్రమించి ప్రమాణాల మేరకు కాకుండా అదనంగా శబ్ద కాలుష్యానికి పాల్పడే వాహనయాజమానులకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైన అతిక్రమించి వాహనాలను నడిపితే చర్యలు తప్పవన్నారు.

మున్సిపాలిటీలో విలీనం వద్దు

కొండాపూర్(సంగారెడ్డి): మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం కాకుండా గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. మల్కాపూర్‌లో సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.

Zone Guide

రేపటినుంచి ఉర్సు ఉత్సవాలు

సంగారెడ్డి రూరల్:పట్టణ శివారులోని సరస్వతీ శిశు మందిరం వద్ద గల ఇర్ఫానీదర్గా 15వ ఉర్సు ఉత్సవాలను ఈ నెల 6 నుంచి ప్రారంభమవుతున్నాయని దర్గా పీఠాధిపతి హకీం ఉమర్‌బీమ్ అహ్మద్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలన్నారు.

హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

హత్నూర(సంగారెడ్డి):గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య వైద్యపరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ప్రమీలనాయక్ అన్నారు. గురువారం మండలంలోని చింతలచెరువు , దౌల్తాబాద్, హత్నూర గ్రామాల్లో ఆయా ప్రాథమిక ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ఎంపీడీఓ ప్రారంభించారు. సర్పంచ్‌లు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్



సంగారెడ్డి రూరల్ : జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డిని గురువారం పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ సుమంగళి చంద్రశేఖర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో బాధ్యతలు చేపట్టిన అనంతరం శాంతిభద్రతలు నెలకొని నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరస్తులను త్వరితగతిన గుర్తించి కేసులను ఛేదిస్తున్న పోలీసులను అభినందించారు.

విద్యార్థుల శ్రమదానం

సదాశివపేట రూరల్(సంగారెడ్డి):మండల పరిధిలోని నందికంది గ్రామంలో గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ సేవా పథకంలో భాగంగా శ్రమదానం చేశారు.గ్రామంలో గల చోళుల కాలం నాటి రామలింగేశ్వర ఆలయ పరిసరాలలో పిచ్చిమొక్కలను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు.

ఇంటర్వ్యూ

అంశం: గ్రామీణ నీటి పారుదల



శ్రీనివాస్‌గౌడ్
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ



హత్నూర(సంగారెడ్డి) :

ప్రశ్న:మండలంలో మిషన్ భగీరథ పథకం పనులు ఎలా జరుగుతున్నాయి? వివరించగలరు?

జవాబు: మండలంలో 33 గ్రామాలకు పైపులైన్‌లు రాగా 10 గ్రామాల్లో ప్రస్తుతం పైపులైన్ పనులు జరుగుతున్నాయి.

ప్రశ్న: ఎప్పటి వరకు తాగునీరు అందిస్తారు?

జవాబు:డిసెంబర్ వరకు అన్ని గ్రామాల్లో తాగునీటి పనులు పూర్తి అవుతాయి. ఆ తర్వాత ఇంటింటిని నల్లనీళ్లు ఇస్తాం.

ప్రశ్న: కొత్తగా ఎన్ని రక్షిత నీటి ట్యాంకులు నిర్మిస్తున్నారు?

జవాబు:39 ట్యాంకులు మంజూరు అయ్యాయి. ప్రస్తుతం 23 ట్యాంకుల నిర్మాణం పనులు జరుగుతున్నాయి.

ప్రశ్న: మండలంలో తాగునీటి సమస్య ఎక్కడైన ఉందా?

జవాబు: తాగునీటి సమస్యలు లేవు. ఏదోక గ్రామంలో సమస్యలు ఉంటాయి. వాటిని సర్పంచ్‌లు చేయిస్తున్నారు.

ప్రశ్న: శిథిలావస్థలో చేరిన ట్యాంకులు ఉన్నాయా?

జవాబు: కల్పనూర్, గోవిందరాజ్‌పల్లి, సికింద్లాపూర్, కాసాల గ్రామాల్లో ట్యాంకులు శిథిలావస్థకు చేరాయి. వీటి స్థానంలో నూతనంగా నిర్మించేందుకు మంజూరు వచ్చాయి.

What can you say about their slope?



యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల




CO-ORDINATE GEOMETRY

Section Formula


The coordinates of the point P(x, y) which divides the line segment joining the points A (x_1, y_1) and B (x_2, y_2) internally in the ratio $m_1 : m_2$ are:

$$\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

- This is known as the section formula.
- If the ratio in which P divides AB is k : 1 then the coordinates of the point P are $\left(\frac{kx_2+x_1}{k+1}, \frac{ky_2+y_1}{k+1}\right)$
- The coordinates of mid point P of the line segment joining the points $A(x_1, y_1)$ and $B(x_2, y_2)$ are: $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$
- The coordinates of centroid of triangle ABC with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and $C(x_3, y_3)$ are $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$
- The point of concurrence of medians of a triangle is called its centroid.
- Centroid divides each median in the ratio 2 : 1.
- The points which divide a line segment into 3 equal parts are said to be the trisectional points.
- If P and Q be the points of trisecion of AB line segment then AP = PQ = QB.



- If P, Q are the points of trisection of AB line segment, then P divides AB in the ratio 1:2 and Q divides AB in the ratio 2:1.
- Area of a triangle = ½ (Base × Height)
- Area of ΔABC with vertices A (x_1, y_1), B (x_2, y_2) and C (x_3, y_3) is the numerical value of expression $=\frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$
- Area of ΔAOB with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and O (0, 0) is the numerical value of the expression $=\frac{1}{2}\left|x_1y_2-x_2y_1\right|$
- If the vertices of triangle O(0, 0), A (a, 0) and B (0, b) then the area of ΔOAB $=\frac{1}{2}|ab|$
- Area of quadrilateral ABCD = Area of ΔABC + Area of ΔACD



Heron's Formula

- If a, b, c are three sides of ΔABC then the area of ΔABC = $=\sqrt{s(s-a)(s-b)(s-c)}$ where $s=\frac{a+b+c}{2}$

Slope:

- If a straight line makes the angle θ with X-axis then the slope of that straight line is m = tanθ.
- Slope of the line passing through the points (x_1, y_1) and (x_2, y_2) is $m=\frac{y_2-y_1}{x_2-x_1}$
- Slope of X-axis is '0'
- Slope of Y-axis is not defined.

Model Problems

1. Find the coordinates of the point which divides the join of (–1,7), (4,–3) in the ratio 2 : 3.

Sol: Given points (–1, 7), (4, –3)
given ratio 2 : 3 = m_1: m_2
Let P(x, y) be the required point
Using the section formula

$$P(x, y)=\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

$$\Rightarrow\left(\frac{2(4)+3(-1)}{2+3}, \frac{2(-3)+3(7)}{2+3}\right)$$

$$\Rightarrow\left(\frac{8-3}{5}, \frac{-6+21}{5}\right)\Rightarrow\left(\frac{5}{5}, \frac{15}{5}\right)\Rightarrow(1,3)$$

2. If A and B are (–2, –2) and (2, –4) respectively. Find the coordinates of P such that $AP=\frac{3}{7}AB$, P lies on the segment AB.

A. We have $AP=\frac{3}{7}AB \Rightarrow \frac{AP}{AB}=\frac{3}{7}$

$\frac{AP}{AP+PB}=\frac{3}{7}$ (∵ AB= AP+AB)

7AP = 3(AP+PB) ⇒ 7AP–3AP = 3PB

$\Rightarrow 4AP = 3PB \Rightarrow \frac{AP}{PB}=\frac{3}{4}$

So P divides AB in the ratio = 3 : 4
A= (–2, –2); B = (2, –4)
∴ Coordinates of P are

$$\left(\frac{3(2)+4(-2)}{3+4}, \frac{3(-4)+4(-2)}{3+4}\right)$$

$$P(x, y)=\left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right)\Rightarrow\left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$$

3. If the mid point of the line segment joining $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2), then find x, y.

A. Midpoint of the line segment joining A (x_1, y_1), B (x_2, y_2) is $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$

Given that midpoint of $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2)

$$\therefore(5,-2)=\left(\frac{\frac{x}{2}+x+1}{2}, \frac{\frac{y+1}{2}+y-3}{2}\right)$$

$$\Rightarrow\frac{\frac{x}{2}+x+1}{2}=5\Rightarrow\frac{x+2x+2}{4}=5$$

$$\Rightarrow 3x+2 = 20 \Rightarrow x = 6$$

$$\frac{\frac{y+1}{2}+y-3}{2}=-2\Rightarrow\frac{y+1+2y-6}{4}=-2$$

$$\Rightarrow 3y–5 = –8 \Rightarrow 3y = –8+5 \Rightarrow y = –1.$$

4. The points (2, 3), (x, y), (3, –2) are vertices of a triangle. If the centroid of the triangle is origin, then find (x, y).

A. Centroid of (x_1, y_1), (x_2, y_2) and (x_3, y_3) = $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$

Given that centroid of (2, 3), (x, y), (3, –2) is (0, 0)

i.e. $(0,0)=\left(\frac{2+x+3}{3}, \frac{3+y-2}{3}\right)$

$(0,0)=\left(\frac{5+x}{3}, \frac{y+1}{3}\right)\Rightarrow\frac{5+x}{3}=0\Rightarrow x=-5$

$\frac{y+1}{3}=0\Rightarrow y=-1$ ∴ (x, y) = (–5, –1)

5. If the points A (6, 1), B (8, 2), C (9, 4) and D(p, 3) are the vertices of a parallelogram, taken in order find the value of p.

A. We know that diagonals of parallelogram bisect each other.
Given A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3)
So, the coordinates of the midpoint of AC = Coordinates of the midpoint of BD.

i.e. $\left(\frac{6+9}{2}, \frac{1+4}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{2+3}{2}\right)$

$\Rightarrow\left(\frac{15}{2}, \frac{5}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{5}{2}\right)\Rightarrow\frac{8+p}{2}=\frac{15}{2}$

$\Rightarrow p=15-8=7$ ∴ p = 7

7. Find the slope of the line joining the two points A (–1.4, –3.7) and B (–2.4, 1.3)

A. Given points A (–1.4, –3.7), B (–2.4, 1.3)
slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{(1.3)-(-3.7)}{-2.4-(-1.4)}$$

$$=\frac{1.3+3.7}{-2.4+1.4}=-5$$

8. Justify that the line $\overline{AB}$ line segment formed by(–2,8), (–2,–2) is parallel to Y–axis. What can you say about their slope? Why?

A. Slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{-2-8}{(-2)-(-2)}=\frac{-10}{0}=$$

underfined.

∴The slope of AB cannot defined, because the line segment $\overline{AB}$ is parallel to Y–axis.

6. Find the area of the triangle whose vertices are (0, 0), (3, 0) and (0, 2).

A. Area of triangle

$$=\frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$$

$$=\frac{1}{2}\left|0(0-2)+3(2-0)+0(0-0)\right|$$

$$=\frac{1}{2}|6| = 3 \text{ sq.units}$$

Note: Area of the triangle whose vertices are(0,0), (x_1,y_1), (x_2,y_2) is:

$$=\frac{1}{2}\left|x_1y_2-x_2y_1\right|$$

9. If x–2y +k = 0 is a median of the triangle whose vertices are at points A (–1, 3), B (0, 4) and C (–5, 2), find the value of K.

A. The coordinates of the centroid G of ΔABC

$$\left(\frac{(-1)+0+(-5)}{3}, \frac{3+4+2}{3}\right)=(-2,3)$$

Since G lies on the median x–2y + k = 0,
⇒ Coordinates of G satisfy its equation
∴ – 2– 2(3) + k = 0 ⇒ k = 8.

10. Determine x so that 2 is the slope of the line through P (2, 5) and Q (x, 3)

A. Given points P (2, 5) and Q (x, 3)
Slope of $\overline{PQ}$ is 2

i.e. $2=\frac{y_2-y_1}{x_2-x_1}\Rightarrow 2=\frac{3-5}{x-2}\Rightarrow 2=\frac{-2}{x-2}$

⇒ – 2 = 2(x–2) ⇒2x = 2 ⇒ x = 1.

11. The coordinates of one end point of a diameter of a circle are (4, –1) and the coordinates of the centre of the circle are (1, –3). Find the other end point.

A. Let AB be a diameter of the circle having its centre at C (1,–3) such that the coordinates of one end A are (4, –1)
Let the coordinates of other end be B (x, y) since C is the mid point of AB.

∴The coordinates of C are $\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$

But, the coordinates of C are given to be (1, –3)

$$\therefore\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)=(1,-3)\Rightarrow\frac{x+4}{2}=1$$

$$\Rightarrow\frac{x+4}{2}=1\Rightarrow x+4=2\Rightarrow x=-2$$

$$\Rightarrow\frac{y-1}{2}=-3\Rightarrow y=-5$$

∴Other end point of daimeter is (–2, –5)

'అనాటమీ ఆఫ్ ప్లాంట్స్' గ్రంథ రచయిత?



జి. శ్రీనివాస్
స్కూల్ అసిస్టెంట్, బయోసైన్స్, జెడ్‌పీహెచ్‌ఎస్, పెర్కకొండారం. నల్లగొండ జిల్లా.

టీఎస్‌పీఎస్సీ టీఆర్‌టీ ఎస్‌జీటీ/ఎస్‌ఏ-బయాలజీ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. జంతు రాజ్యంలో మొదటి త్రిస్తరిత(Triploblastic) జీవులు ఏ వర్గానికి చెందినవి?
1) అనెలిడ 2) మొలస్కా 3) ప్లాటీహెల్మింథిస్ 4) ఆర్థ్రోపోడ

2. జంతు రాజ్యంలో మొదటి నిజ శరీర కుహర జీవులు ఏవి?
1) ప్లాటీహెల్మింథిస్ 2) నెమటోడ 3) అనెలిడ 4) పొరిఫెర

3. ద్విపార్శ్వ సౌష్ఠవం మొదటిసారిగా ఏ వర్గపు జీవుల్లో కనిపించింది?
1) గుండ్రటి పురుగులు 2) బద్దె పురుగులు 3) వానపాములు 4) కీటకాలు

4. నాలుగు రాజ్యాల వర్గీకరణను ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
1) హెకెల్ 2) విట్టేకర్ 3) కోప్‌లాండ్ 4) లిన్నియస్

5. కింది వాటిలో విట్టేకర్ వర్గీకరణలో ఉండి, కోప్‌లాండ్ వర్గీకరణలో లేని రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) ఎనిమేలియా 3) ఫంజై 4) మొనీరా

6. కింది వాటిలో హెకెల్ తన వర్గీకరణలో లిన్నియస్ ప్రతిపాదించిన రెండు రాజ్యాలకు దేన్ని కలిపాడు?
1) ఫంజై 2) మొనీరా 3) ప్రొటిస్టా 4) ప్లాంటే

7. 'ద్వినామీకరణం'లో మొదటి పదం దేన్ని సూచిస్తుంది?
1) ప్రజాతి 2) జాతి 3) ఉపజాతి 4) కుటుంబం

8. 'జాతి' అనే పదాన్ని తొలిసారిగా వర్ణించిన శాస్త్రవేత్త ఎవరు?
1) లిన్నియస్ 2) హెకెల్ 3) జాన్‌రే 4) హుకర్

9. పరాశరుడు భూచర మొక్కలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించాడు?
1) ఆయుర్వేద గుణం 2) పుష్ప లక్షణం 3) ఆవాసం 4) ఏదీకాదు

10. వర్గీకరణ అంతస్తులో పెద్దది ఏది?
1) రాజ్యం 2) వర్గం 3) కుటుంబం 4) రంగం

11. కింది వాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అతి పురాతనమైనవి?
1) ప్రొటిస్టా 2) ఫంజై 3) మొనీరా 4) ప్లాంటే

12. ఏక కణ నిజకేంద్రక జీవుల రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) మొనీరా 3) మెటాఫైటా 4) మెటాజోవా

13. ఏక కణ కేంద్రక పూర్వ జీవుల రాజ్యం ఏది?
1) మొనీరా 2) ప్రొటిస్టా 3) ఫంజై 4) ఎనిమేలియా

14. ఫంజై రాజ్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) అన్నీ బహుకణ జీవులు
2) ఎక్కువ బహుకణ జీవులు, కొన్ని ఏకకణ జీవులు
3) ఎక్కువ శాతం సిద్ధబీజాలను ఉత్పత్తి చేస్తాయి
4) పైవన్నీ సరైనవే

15. జంతు రాజ్యంలో మొదటిసారిగా సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ ఏ జీవుల్లో కనిపించింది?
1) మొలస్కా 2) ఆర్థ్రోపోడ 3) అనెలిడ 4) పొరిఫెరా

16. వివృత రక్త ప్రసరణ మొదటిసారిగా ఏ జీవుల్లో కనిపించింది?
1) ఇఖైనోడర్మట 2) మొలస్కా 3) అనెలిడ 4) ఆర్థ్రోపోడ

17. కింది వాటిలో ఏ జీవుల్లో మొదటిసారిగా తల, వక్షం, ఉదరం అనే భాగాలు కనిపించాయి?
1) అనెలిడ 2) మొలస్కా 3) ఆర్థ్రోపోడ 4) ఇఖైనోడర్మట

18. కింది వాటిలో ఏ వర్గం జీవులు మంచి నీటిలో, భూమి మీద నివసించలేవు?
1) అనెలిడ 2) ఇఖైనోడర్మట 3) మొలస్కా 4) ఆర్థ్రోపోడ

19. నవీన జీవుల కంటే పురాతనమైన జీవులు..?
1) సరళమైనవి 2) సంక్లిష్టమైనవి 3) చెప్పలేం 4) అభివృద్ధి చెందినవి

20. 'ద్వినామీకరణం'ను ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?
1) 1856 2) 1758 3) 1859 4) 1885

21. పట్టుపురుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుగొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కూడా కనిపెట్టిన శాస్త్రవేత్త? *(DSC - 2004)*
1) లూయిస్ పాశ్చర్
2) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
3) ఆచార్య మహేశ్వరి
4) టి.ఎస్. వెంకట్రామన్

22. 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ షుగర్‌కేన్ రీసెర్చ్' అనే సంస్థ ఏ నగరంలో ఉంది? *(DSC-2004)*
1) నాగ్‌పూర్ 2) పుణె 3) లక్నో 4) కటక్

23. పిండోత్పత్తి శాస్త్రానికి నాంది పలికిన శాస్త్రవేత్త?
1) అరిస్టాటిల్ 2) లూయిస్ పాశ్చర్ 3) విలియమ్ హార్వే 4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

24. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల విస్తరణను తెలిపే జీవశాస్త్ర శాఖ ఏది?
1) జంతు భౌగోళిక శాస్త్రం 2) జంతు భూ విజ్ఞాన శాస్త్రం 3) ఆర్నిథాలజీ 4) ఫైకాలజీ

25. 'ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫైకాలజీ' అని ఎవరిని పేర్కొంటారు?
1) వెంకట్రామన్ 2) స్వామినాథన్ 3) అయ్యంగార్ 4) బీర్బల్ సహానీ

26. కింది వాటిలో పెంటా వాలెంట్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు తోడ్పడదు?
1) ధనుర్వాతం 2) హెపటైటిస్ 3) కోరింత దగ్గు 4) టైఫాయిడ్

27. MMR (Measles, Mumps, and Rubella) వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
1) బాక్టీరియల్ 2) వైరల్ 3) 1, 2 4) ఫంగల్

28. విద్యార్థి.. జీవశాస్త్రం చదవడం ద్వారా దోమల వల్ల ఏయే వ్యాధులు వ్యాపిస్తాయని తెలుసుకున్నాడు?
ఎ) మలేరియా బి) బోదకాలు సి) డెంగ్యూ డి) మెదడువాపు
1) ఎ, బి 2) ఎ, సి, డి 3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

29. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల సూక్ష్మజీవులు ఏ పరిస్థితుల్లో మనుగడ సాగించలేవని విద్యార్థి అర్థం చేసుకుంటాడు?
1) అతి శీతల 2) అతి ఉష్ణ 3) సాధారణ 4) 1, 2

30. మార్షల్, వారెన్ కింది వాటిలో దేనిపై పరిశోధనలు జరిపారు?
1) కలరా బాక్టీరియా 2) క్షయ బాక్టీరియా 3) అల్సర్ బాక్టీరియా 4) ప్లేగు బాక్టీరియా

31. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ నోబెల్ బహుమతిని కింది వారిలో ఎవరితో కలిసి పంచుకున్నారు?
1) విల్కిన్సన్, మేయర్ 2) ఫ్లోరి, చైన్ 3) హార్వే, ఫలాడే 4) మాల్పిజీ, హార్వే

32. నెఫ్రాన్ నిర్మాణాన్ని అంతర్నిర్మాణ శాస్త్రంలో చదివితే, మూత్రం ఏర్పడే విధానాన్ని గురించి ఏ శాస్త్రంలో చదవాలి?
1) సూక్ష్మ అంతర్నిర్మాణ శాస్త్రం 2) శరీర ధర్మ శాస్త్రం 3) అణుజీవ శాస్త్రం 4) జీవరసాయన శాస్త్రం

33. కింది వాటిలో లక్నోలో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
1) NBRI(National Botanical Research Institute), IARI(Indian Agricultural Research Institute)
2) CICR(Central Institute for Cotton Research), CRRI(Central Rice Research Institute)
3) NBRI, IISR(Indian Institute of Sugarcane Research)
4) IARI, IISR

34. కింది వాటిలో హైదరాబాద్‌లో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
ఎ) NIN(National Institute of Nutrition)
బి) NIO(National Institute of Oceanography)
సి) ICRISAT(International Crops Research Institute for the Semi-Arid Tropics)
డి) NIV(National Institute of Virology)
1) ఎ, డి 2) బి, సి 3) బి, డి 4) ఎ, సి

35. కింది వాటిలో ద్వినామీకరణంలో దేన్ని తిరిగి ఉపయోగించవచ్చు?
1) కుటుంబం 2) ప్రజాతి 3) జాతి 4) తరగతి

36. కింది వాటిలో 'జాతి'కి సంబంధించి సరికాని వాక్యం ఏది?
1) అంతర ప్రజననం జరుపుకొనే జీవుల సమూహం
2) గతిశీలమైంది 3) స్థిరమైంది
4) ఒకే కేంద్రక నిర్మాణాన్ని కలిగి ఉండే జీవుల సమూహం

37. జతపరచండి.
శాస్త్రవేత్త
a) ఎడ్వర్డ్ జెన్నర్ b) లూయిస్ పాశ్చర్
c) ఎల్లాప్రగడ సుబ్బారావు
d) జోనస్ సాల్క్
ఆవిష్కరణ
i) టెట్రాసైక్లిన్ ii) రేబిస్ వ్యాక్సిన్
iii) పోలియో వ్యాక్సిన్
iv) మశూచి వ్యాక్సిన్
1) a-ii, b-iii, c-iv, d-i
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

38. కేంద్రకాన్ని 'సైటో బ్లాస్ట్' అంటారని ఊహించిన వారెవరు?
1) రాబర్ట్ బ్రౌన్ 2) ష్లీడన్ 3) గాల్జీ 4) అరిస్టాటిల్

39. 'అనాటమీ ఆఫ్ ప్లాంట్స్' గ్రంథ రచయిత?
1) నెమేమియా గ్రూ 2) రాబర్ట్ బ్రౌన్ 3) ష్వాన్ 4) స్టీఫెన్ హేల్స్

40. జతపరచండి.
శాస్త్రవేత్త
a) సర్ రొనాల్డ్ రాస్
b) వాట్సన్, క్రిక్
c) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
d) హరగోవింద్ ఖొరానా
నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం
i) 1902 ii) 1968
iii) 1945 iv) 1962
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

41. జతపరచండి.
శాస్త్రవేత్త
a) డార్విన్
b) చార్లెస్ లయెల్ c) మాల్థస్
d) రుడాల్ఫ్ విర్కోవ్
గ్రంథం
i) అమ్నిస్ సెల్యులా డే సెల్యులే
ii) ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్
iii) ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ
iv) ఆన్ ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-ii, b-iii, c-iv, d-i
4) a-iii, b-ii, c-i, d-iv

42. జోనాస్ సాల్క్, అల్బర్ట్ సాబిన్ అనే శాస్త్రవేత్తలు ఏ వ్యాధి నివారణకు కృషి చేశారు?
1) కేన్సర్ 2) టైఫాయిడ్ 3) పోలియో 4) డెంగ్యూ

43. జీవ పరిణామానికి ఉపయోగపడే, భూమి మీద వదిలిన గతించిన జీవుల అవశేష నిదర్శనాలు? *(TET - 2011)*
1) ఇంధనాలు 2) ఎముకలు 3) పాదముద్రలు 4) శిలాజాలు

44. వృక్షాల ఫలదీకరణను పరీక్ష నాళికల్లో జరిపే పద్ధతిని కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త? *(DSC- 2008)*
1) పంచానన్ మహేశ్వరి 2) టి.ఎస్. వెంకట్రామన్ 3) బీర్బల్ సహానీ 4) ఎం.ఎస్. స్వామినాథన్

45. జంతు కణాలకు కణకవచం ఉండదని కనుగొన్న వారెవరు? *(DSC- 2008)*
1) రుడాల్ఫ్ విర్కోవ్ 2) థియొడర్ ష్వాన్ 3) లివెన్ హుక్ 4) లూయిస్ పాశ్చర్

46. ఒక శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం HCl లాంటి ఆమ్ల మాధ్యమంలో కూడా నివసించగలిగే ఏకకణ జీవులను కనుగొన్నాడు. అవి ఏ రాజ్యానికి చెందినవి? *(TET- 2011)*
1) ప్రొటిస్టా 2) మొనీరా 3) ప్లాంటె 4) ఫంజై

47. పృష్ఠవంశం లేకుండా ఉండి అనేక వ్యాధులను వ్యాప్తి చేసే జంతువులు ఎక్కువగా ఏ వర్గానికి చెందుతాయి? *(TET- 2011)*
1) మమ్మేలియా 2) ఆర్థ్రోపోడ 3) ప్రోటోజోవా 4) నెమటోడ

48. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించిన వారెవరు? *(DSC- 2006)*
1) సర్ రోనాల్డ్ రాస్ 2) లూయిస్ పాశ్చర్ 3) అరిస్టాటిల్ 4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

49. 'మున్‌జెల్లి' ఏ వర్గానికి చెందింది? *(DSC- 2004)*
1) పొరిఫెర 2) టినోఫొర 3) ఇఖైనోడర్మట 4) నెమటోడ

50. 'స్లైమ్‌మోల్డ్స్' ఏ రాజ్యానికి చెందినవి? *(DSC- 2004)*
1) ఎనిమేలియా 2) ప్రొటిస్టా 3) ఫంజై 4) మొనీరా

సమాధానాలు

1) 3	2) 3	3) 2	4) 3	5) 3
6) 3	7) 1	8) 3	9) 2	10) 4
11) 3	12) 1	13) 1	14) 1	15) 3
16) 4	17) 3	18) 2	19) 1	20) 2
21) 1	22) 3	23) 1	24) 1	25) 3
26) 4	27) 3	28) 4	29) 4	30) 3
31) 2	32) 2	33) 3	34) 4	35) 3
36) 3	37) 2	38) 2	39) 1	40) 1
41) 3	42) 3	43) 4	44) 1	45) 2
46) 2	47) 2	48) 3	49) 2	50) 3



నాన్నా చెప్పవా

నీటిలో వేస్తే పేలే పదార్థాలు కూడా ఉంటాయా?



నీరు అన్ని రకాల మంటల్ని ఆర్పగల్గుతుందని చాలామంది అనుకుంటుంటారు. అలాగే నీటిలో ఏ పదార్థమూ మండదని కూడా భావిస్తుంటారు. కాని, ఇవి రెండూ నిజాలు కాదు.

నీటికి సంబంధించిన ఒక చిత్రమైన విషయమేమిటంటే ప్రతినీటి అణువు (H_2o)...ఒక ఆక్సిజన్, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి రూపొందుతుంది. ఈ రెండు పదా ర్థాలూ వాయురూపంలో ఉన్నప్పుడు (విడివిడిగా) ఒకటి భగ్గున మండే స్వభావాన్ని (హైడ్రోజన్), మరొకటి భగ్గున మండించే స్వభావాన్ని చూపిస్తాయి. కాని, ఇవి రెండూ కలిసి నీటి అణువులుగా రూపొందినప్పుడు మాత్రం అలాంటి ధర్మాన్ని చూపించవు సరికదా, వివిధ రకాల మంటలను ఆర్పేందుకు కూడా ఉపయోగపడతాయి. మంటలను ఆర్పడం కోసం మనం వుపయోగించే నీరు ఆ మంటల నుంచి వేడిని లేక ఉష్ణశక్తిని గ్రహించి నీటి ఆవిరిగా మారిపోతుంది. దీని వల్ల మంటలు చల్లారి తగ్గుముఖం పడతాయి.

పెట్రోలు, కిరోసిన్ లాంటి కొన్ని పదార్థాలు నీటిలో ఉన్నప్పటికీ మండుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పదార్థాలు నీటిలో కలవకుండా, దానిపై తేలుతూ ఉండ టం వల్లనే ఇలాంటిది సాధ్యమవుతుంది. ఇకపోతే సోడియం, పొటాషియం, రుబీడియం, క్యాసియం వంటి కొన్ని క్షారలోహాలు నీటితో చాలా వేగంగా రసాయనిక చర్య జరుపుతాయి. దాని ఫలితంగా అలాంటి పదార్థాలను నీటిలో వేయగానే పేలుడు సంభవిస్తుంది. అందుకే, ఇలాంటిది జరగకుండా చూసేందుకై సోడియం, పొటాషియం లాంటి పదార్థాలని ఏదైనా తైలంలో భద్రపరుస్తారు.


అంకెలు కలపండి రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



→ నుండి లోపలికి వెళ్లి → నుండి బయటకు రావాలి. దారి కనుక్కోండి.

మీకు తెలుసా?

సూర్యునికన్న మిగతా గ్రహాలు బాగా చిన్నవా?




ప్రస్తుతం మనం నివసిస్తున్న మన సౌరమండలానికి సంబంధించిన చాలా చాలా ఆశ్చర్యం కలిగించే అంశాలలో ఒకటేమిటంటే..... ఇందులో ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్లు (గ్రహశకలాలు), తోకచుక్కలు, నక్షత్ర ధూళి, ఇంకా ఇతర ఖగోళ పదార్థాలు–వీటన్నిటి ద్రవ్యరాశి కలిపి మొత్తం సౌర మండలం ద్రవ్యరాశిలో 1 శాతం కూడా లేదు. చాలా ఆశ్చర్యంగా అన్పిస్తుంది కదూ? అయినా ఇది నిజం.


సౌర మండలంలోని మొత్తం ఖగోళ నిర్మాణాల ద్రవ్యరాశిలో 99.86 శాతం కేవలం ఒక్క సూర్యుడిలోనే వుంది. అందుకే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి కొన్ని వేల కిలోమీటర్ల దాకా తన ప్రభావాన్ని చూపించగల్గుతోంది. మొత్తానికి మిగిలిన 0.14 శాతం ద్రవ్యరాశి మాత్రమే మిగిలిన అన్ని ఖగోళ పదార్థాలకు పంచబడింది.

సౌరమండలంలో సూర్యుడి ద్రవ్యరాశి పోగా మిగిలిన దాంట్లో మళ్లీ 71 శాతం ఒక్క గురుగ్రహంలోను, 21 శాతం ఒక్క శని గ్రహంలోనూ వుంది. అంటే సూర్యుణ్ణి పక్కన పెట్టగా మిగిలిన దాంట్లో 92 శాతాన్ని ఈ రెండు గ్రహాలే కైవసం చేసుకున్నాయన్న మాట. ఇదిపోగా మిగిలిన 8 శాతం ద్రవ్యరాశి...ఇతర గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, క్యూపర్‌బెల్ట్ వస్తువులు తదితర అన్ని ఖగోళ నిర్మాణాలకు పంచబడిందన్నమాట! బుధుడు, కుజుడు – ఈ రెండు గ్రహాల్లో ఉన్న పదార్థం కేవలం 0.1 శాతం మాత్రమే. భూమి ద్రవ్యరాశి దీనికి మరో 6 రెట్లు ఎక్కువ (0.6 శాతం). ఈ లెక్కన మన గ్రహాలు, ఉపగ్రహాలు వంటి వాటిని సూర్యుడితో పోలిస్తే అవి ఎంత చిన్నగా వుంటాయో, వాటిలో ఎంత తక్కువ పదార్థం వుంటుందో మీరే ఊహించుకోవచ్చు.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



పూరించండి





పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

అక్షర ప్రదాత లూయిబ్రెయిలీ



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్


దివ్యాంగులను సన్మానిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్

సంగారెడ్డి టౌన్: లూయిా బ్రెయిలీ గొప్ప మహానుభావుడని ఆరు అక్షరాలతో లిపి తయారు చేసి అంధులకు అక్షర ప్రదాతగా మారారని జెడ్పీ చైర్‌పర్సన్ రాజమణి మురళీయాదవ్ కొనియాడారు. లూయిాబ్రెయిలీ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళ శిశు వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమాధికారి మోతి అధ్యక్షతన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ దివ్యాంగులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా గ్రంథాలయంలోని లూయిా బ్రెయిలీ విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం ముఖ్య అతిథులు, అధికారులు దివ్యాంగుల సంఘం నాయకులు తదితరులు లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి నివాళ్లర్పించారు.

అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు

సమావేశంలో మహిళ శిశు సంక్షేమశాఖ రీజినల్ ఆర్గనైజర్ లక్ష్మి మాట్లాడుతూ దివ్యాంగులు ఎవరికి తక్కువ కాదని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్హులైన వారందరికి లబ్ధి చేకూరుతుందన్నారు. సానుభూతి చూపడం కంటే సహాయం చేసే చేతులే మిన్న అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ అభిప్రాయపడ్డారు. జిల్లాలో 24,024 మంది దివ్యాంగులు ఉన్నారని వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తుందన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులో రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి ఇచ్చే విధంగా ప్రభుత్వం కలెక్టర్లను ఆదేశించిందన్నారు. 571 జీఓ ప్రకారం కొంత నామినల్ డబ్బును ప్రభుత్వం తీసుకొని డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించే అవకాశం ఉందన్నారు. ఆర్టీసీ పాస్‌ల మంజూరి విషయమై సంబంధిత శాఖ మంత్రి అధికారులతో మాట్లాడి ఎప్పటికప్పుడు ఇబ్బందులు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. అవయవదానంతో మరోకరికి పునఃజన్మను ఇచ్చిన వారమవుతామని అన్నారు. అనంతరం కేక్‌కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి భవానీ, జిల్లా బాలల సంరక్షణాధికారి రత్నం, మాత శిశు సంరక్షణ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ గాయత్రీదేవి, మనోహర్‌గౌడ్, కొండల్‌రెడ్డి , రాంరెడ్డి, వికలాంగుల సంక్షేమ సంఘం నాయకురాలు జుబెదా, రాములు, నవీన్, విఠల్, భిక్షపతి, వేణు, వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల నర్సింలు, ప్రదీప్, బాబా , రాజేందర్‌నాయక్, సత్యనారాయణ, నర్సింగరావు, జిల్లా మహిళ శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొత్త టెక్నాలజీతో ముందుకు..


నివాళులర్పిస్తున్న దివ్యాంగులు


స్మార్ట్ ఫోన్ దివ్యాంగుడు

అంధత్వం అనేది మనిషికే కానీ మనస్సుకు కాదని నిరూపిస్తున్నారు పలువురు దివ్యాంగులు. వారి మేధా సంపత్తితో అంధత్వాన్ని సైతం జయిస్తున్నారు. చాలా మంది స్మార్ట్ ఫోన్లను వినియోగిస్తూ ఆశ్యర్యానికి గురి చేస్తున్నారు. కళ్లు కనిపించకపోయినప్పటికీ కొత్త కొత్త టెక్నాలజీని తెలుసుకుంటూ ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగుతున్నారు. అంధుల అక్షర ప్రదాత లూయిా బ్రెయిలీ జన్మదినం సందర్భంగా సంగారెడ్డిలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో స్మార్ట్ ఫోన్లను వినియోగిస్తూ ఇలా కన్పించారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి

కిక్‌బాక్సింగ్‌లో జాతీయస్థాయి డిప్లొమా


డిప్లొమా సర్టిఫికెట్ తీసుకుంటున్న రాములు

నారాయణఖేడ్: జాతీయ స్థాయి కిక్‌బాక్సింగ్ పోటీల్లో సిర్గాపూర్ మండల కేంద్రానికి చెందిన రాములు డిప్లొమా సర్టిఫికెట్‌ను సంస్థ జాతీయ ఉపాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి అందజేశారు. డిసెంబర్ 23, 24వ తేదీల్లో జాతీయ స్థాయి కిక్‌బాక్సింగ్ పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించారు. రాములు గతంలో కూడా అమృత్‌సర్‌లో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నారు. ఇటీవల తెలంగాణ స్థాయిలోనూ ఆయన మొదటి స్థానంలో నిలిచారు. మారుమూల ప్రాంతానికి చెందిన రాములు జాతీయస్థాయిలో డిప్లొమా ధ్రువ పత్రం అందుకోవడం పట్ల పలువురు అభినందించారు.

డబుల్ బెడ్ రూం ఇళ్లకు స్థల పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న జేసీ వెంకటేశ్వర్లు

జహీరాబాద్ టౌన్: డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం కోసం జహీరాబాద్ పట్టణ సమీపంలో స్థలాన్ని గురువారం జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. పట్టణ శివారులో 159 సర్వే నంబర్‌లో 10 ఎకరాల భూమి ఉంది. ఈ స్థలం డబుల్ బెడ్ రూం ఇళ్లకు అనువుగా ఉందా? లేదా? తెలుసుకున్నారు. పట్టణంలోని నిరుపేదలకు ఇక్కడ డబుల బెడ్ రూం ఇళ్లను నిర్మించనున్నారు. ఇళ్ల నిర్మాణానికి స్థలాన్ని జేసీ ఓకే చేసినట్లు తెలుస్తోంది. ఆయన వెంట ఆర్డీఓ అబ్దుల్ హమీద్, తహసీల్దార్ గీత, డిప్యూటీ తహసీల్దార్ దశరథ్, ఆర్ఐ. షఫీలు ఉన్నారు.

నేటినుంచి వినాయక జయంతి ఉత్సవాలు


శ్రీసిద్ధివినాయక ఆలయం


సిద్ధివినాయకుడు

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని హద్నూర్ శివారులో వెలసిన శ్రీ సిద్ధివినాయక ఆలయంలో శుక్రవారం నుంచి జయంతి ఉత్సవాలు జరగనున్నాయి. ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు నిర్వహకులు ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఉదయం స్వామి వారికి వేదఘోషం, దీప ప్రజ్వలన, ధ్వజారోహణం, స్వస్తిపుణ్యాహవాచనం, అభిషేకం, దేవతా ఆహ్వానం, హారతి, తీర్థ ప్రసాద వితరణము తదితర కార్యక్రమాలు జరగనున్నాయి. మండలంలోని రేజింతల్, హద్నూర్, చీకూర్తి గ్రామాల శివారులలో సిద్ధివినాయకుడు స్వయంభుగా వెలిశాడు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

సంప్రదాయ వస్త్రధారణ దినోత్సవం




సంప్రదాయ వస్త్రాధారణలో విద్యార్థులు



పటాన్‌చెరు: గీతం హైదరాబాద్ బిజినెస్ స్కూల్‌లో గురువారం నిర్వహించిన సంప్రదాయ వస్త్రధారణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో అందరినీ ఆకట్టుకున్నారు. జీన్స్, టీషర్టులతో ఉండే విద్యార్థినీ, విద్యార్థులు పంచెకట్టు, లంగా జాకెట్టుల్లో కనిపించారు. కళాశాలలో క్యాట్‌వాక్ ప్రదర్శనలు నిర్వహించారు.

దేశంలో సివిల్ ఇంజినీర్ల కొరత


ప్రసంగిస్తున్న సూర్యప్రకాశ్

పటాన్‌చెరు: దేశంలో సివిల్ ఇంజినీర్ల కొరత ఉందని సత్యవాణి ప్రాజెక్ట్ అండ్ కన్సల్టెంట్స్ ప్రైవేటు లిమిటెడ్ ఎండీ సూర్య ప్రకాశ్ అన్నారు. గురువారం ఎల్లంకి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన 'సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫేషన్ కేరీర్ ' అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 20 లక్షల మంది సివిల్ ఇంజినీర్ల అవసరం ఉందన్నారు. నదుల అనుసంధానంలో సివిల్ ఇంజినీర్ పాత్ర కీలకమన్నారు. ఎల్లంకి సంస్థల చైర్మన్ సదాశివరెడ్డి మాట్లాడుతూ తెలంగాణాలో మిషన్ భగీరథ కార్యక్రమం విజయవంతం కావడానికి సివిల్ ఇంజనీర్లే కారణమన్నారు. కార్యక్రమంలో ఎల్లంకి సంస్థ ప్రతినిధులు దయాకర్‌రెడ్డి, సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలి


సమావేశంలో మాట్లాడుతున్న కేశూరాం

సంగారెడి టౌన్ : బ్యాంకర్లు నిరుద్యోగ యువతకు సహకరించి వారి అభివృద్ధికి దోహదపడాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కేశూరాం కోరారు. గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించిన బ్యాంకర్ల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2015–16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎంపికైన 337 మంది లబ్ధిదారులకు సంబంధిత బ్యాంకు ఖాతాల్లో డిసెంబర్ 2017 చివరి వారంలో నిధులు జమ చేయడం జరిగిందన్నారు. లబ్ధిదారుల యూనిట్ల గ్రౌండింగ్ ఈ నెల 20లోగా చేయాల్సిందిగా సంబంధిత బ్యాంకు కోఆర్డినేటర్లకు, మండల అభివృద్ధి అధికారులకు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా బ్యాంకులను కోరారు. లీడ్ బ్యాంకు మేనేజర్ లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ ఈ నెల 20లోగా ఎంపికైన లబ్ధిదారుల యూనిట్లు అన్నింటిని గ్రౌండ్ చేసి వాటికి సంబంధించిన యూసీలు, యూనిట్ ఫొటోలను అందజేయాల్సిందిగా సూచించారు. సమావేశంలో ఆంధ్రాబ్యాంకు , ఏపీజీవీబీ, బ్యాంక్ ఆఫ్ బరోడా , బ్యాంక్ ఆఫ్ ఇండియా, సీబీఐ, కార్పొరేషన్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిండికేట్ బ్యాంక్, యూకో బ్యాంక్, విజయ బ్యాంక్ కోఆర్డినేటర్లు , సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జగదీశ్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది పలువురు అధికారులు పాల్గొన్నారు.





న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని రుక్మాపూర్ నుంచి జహీరాబాద్ వెళ్లే రోడ్డుపై రుక్మాపూర్ తండా వద్ద గల మూల మలుపు ప్రమాదకరంగా మారింది. మూల మలుపు వద్ద చెట్లు, ముళ్ల పొదలు ఏపుగా పెరగడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9948499244

న్యూస్ బాక్స్

అక్రమ నిర్మాణాలను ఆపాలని బీజేపీ నిరసన



నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

జహీరాబాద్ టౌన్: మొగుడంపల్లి మండలంలోని ఖంజమల్‌పూర్ తుల్జ భవానీ మాతా ఆలయం వెనుకాల చేపడుతున్న అక్రమ నిర్మాణాలను ఆపాలని కోరుతూ బీజేపీ నాయకులు గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పవిత్రమైన మందిరం వెనుక భాగంలో అక్రమ నిర్మాణాల వల్ల హిందువుల మనోభావాలు దెబ్బతింటాయన్నారు. రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకుని వెంటనే నిర్మాణం పనులను నిలుపుదల చేయాలని కోరారు.ఈ మేరకు ఆర్డీఓ కార్యాలయం అధికారులకు వినతి పత్రం అందచేశారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, మండల అధ్యక్షుడు విశ్వనాథ్ యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేతకీలో శివమాల దీక్షలు ప్రారంభం

ఝరాసంగం రూరల్(జహీరాబాద్): దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో శివమాల మండల దీక్షలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమృతగుండంలో పుణ్యస్నానాలు చేసి జలలింగానికి పూజలు చేశారు. అనంతరం కేతకీ గర్భగుడిలో కేతకీ పార్వతి సమేత సంగమేశ్వర స్వామివార్లకు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దాదాపు 200 మంది శివమాల దీక్షలు స్వీకరించారు.

మెగా మెడికల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల 7న నిర్వహించ తలపెట్టిన మెగా ఉచిత మెడికల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు, టీఆర్‌ఎస్ నాయకులు కోరారు. పస్తాపూర్ సప్తగిరి అతిథిగృహంలో గురువారం విలేకరుల సమావేశంలో క్యాంప్ కన్వీనర్ డాక్టర్ జోసఫ్, స్టాలిన్, నిర్వాహకులు మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన అగ్రవాల్ సేవాదళ్, బద్రివిశాల్ పన్నాలాల్ పిత్తి ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 11 నుంచి 2.30 గంటల వరకు శిబిరం ఉంటుందన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

ఈసారీ నిరాశే..



దిగ్వాల్ గ్రామంలో నిర్మించిన వ్యవసాయ గిడ్డంగి

దళారుల బెడదనుంచి కాపాడి వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు నిర్మించిన వ్యవసాయ గిడ్డంగి రైతులకు అందుబాటులో లేకుండా పోయింది. అధికారుల అవగాహనా రాహిత్యంతో రైతుల సౌకర్యార్థం నిర్మించిన గిడ్డంగి ప్రైవేట్ వ్యక్తులకు ఉపయోగపడుతోంది. తద్వారా ఈసారికి మండల రైతులకు సరుకులు దాచుకునేందుకు అవకాశం లేకుండాపోయింది. వివరాల్లోకి వెళ్తే...

- ప్రభుత్వ గిడ్డంగి ప్రైవేట్ పరం
- ఆరు నెలలకు లీజు

కోహీర్(జహీరాబాద్):రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర లభించేంతవరకు గిడ్డంగుల్లో భద్రపరుకునేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం 2015–16 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ గిడ్డంగి నిర్మాణం చేపట్టింది. మండలంలోని దిగ్వాల్ గ్రామ శివారులో మూడు ఎకరాల ప్రభుత్వ భూమిలో నాబార్డు నిధులు రూ.1.5 కోట్లతో 2,500 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ సామర్థ్యం ఉన్న వ్యవసాయ గిడ్డంగి నిర్మించారు. రైతులు గిడ్డంగిలో నిల్వ చేసుకొన్న వ్యవసాయ ఉత్పత్తులకు ఎలాంటి రుసుము తీసుకోరాదని నిర్ణయించారు. పైగా రైతులు గిడ్డంగిలో దాచుకొన్న సరుకులపై 50 శాతం వరకు రుణసాయం అందచేయనున్నట్లు ప్రకటించింది. గత సంవత్సరం జూలైలో గిడ్డంగి నిర్మాణం పూర్తయ్యింది. ఆగస్టు 3న రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు గిడ్డంగి నిర్మాణాన్ని ప్రారంభించారు. గిడ్డంగి నిర్వహణ బాధ్యతను జహీరాబాద్ మార్కెట్ కమిటీ వారికి అప్పగించారు. రైతులు సరకులు దాచుకునేందుకు నిర్మించిన గిడ్డంగిని మార్కెట్ కమిటీ వారు నిజామాబాద్‌కు చెందిన ఓ ప్రైవేట్ వ్యాపారికి ఆరు నెలల కాలపరిమితితో రెండు నెలల క్రితం లీజుకు ఇచ్చారు. సదరు వ్యాపారి గిడ్డంగిలో సోయాబీన్ ధాన్యాన్ని నిల్వ చేశారు. దీంతో గిడ్డంగి వల్ల రైతులకు ఉపయోగం లేకుండా పోయింది. ఈ సంవత్సరం రైతులు ఖరీఫ్‌లో 6.800 ఎకరాల్లో కందిపంటను, రబీలో 1,950 ఎకరాల్లో శనగపంటను సాగు చేశారు. ఇప్పుడిప్పుడే ఈ రెండు పంటల నూర్పిడ్లు ప్రారంభమయ్యాయి. పంటలు ఆశాజనకంగా ఉండడంతో మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉంది. అయితే మార్కెట్‌ల్లో సరైన గిట్టుబాటు ధర లభించడం లేదు. ప్రస్తుతం శనగలు రూ.40, కందులు రూ.60 అమ్మకాలు కొనసాగుతున్నాయి. మార్కెట్‌లోకి మరింత ఎక్కువ ధాన్యం వస్తే ధరలు ఇంకా తగ్గిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. పంట దిగుబడులు ఉన్నప్పటికీ సరైన గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. మండలంలో 90 శాతం చిన్నసన్నకారు రైతులే ఉన్నారు. ఉత్పత్తి చేసిన ధాన్యాన్ని దాచుకునేందుకు ఇళ్లవద్ద సరైన వసతీ సౌకర్యాలు అందుబాటులో లేవు. ప్రభుత్వం నిర్మించిన గిడ్డంగి సైతం అందుబాటులో లేకపోవడంతో రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో ధాన్యాన్ని తెగనమ్మే పరిస్థితి నెలకొంది. అక్రమంగా ఇచ్చిన లీజును రద్దు చేసి సరుకులను నిల్వ చేసుకునేందుకు అవకాశం కల్పించాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

గిడ్డంగిని అందుబాటులోకి తేవాలి

మండలంలో ఇప్పుడిప్పుడే శనగ, కందిపంట రాసులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం మార్కెట్లో గిట్టుబాటు ధరలు లభించడం లేదు. ధాన్యాన్ని దాచుకునేందుకు రైతుల వద్ద వసతి సౌకర్యాలు లేవు. ప్రభుత్వం నిర్మించిన వ్యవసాయ గిడ్డంగిలో సరుకులను దాచుకునేందుకు అందుబాటులోకి తేవాలి.

– రవూఫ్, రైతు, కవేలి

లీజుకు ఇచ్చాం

మొదటిసారి వ్యవసాయ గిడ్డంగి బాధ్యతను అప్పగించారు. సరైన అవగాహన లేకపోవడంతో ప్రైవేట్ వ్యక్తికి 6 నెలల కాలపరిమితితో లీజుకు ఇచ్చాం. లీజుకు ఇచ్చి రెండు నెలలు మాత్రమే అవుతోంది. ప్రస్తుతం లీజును రద్దు చేసుకోవడానికి అవకాశం లేదు. కాలపరిమితి పూర్తయిన తర్వాత రైతులకు అందుబాటులోకి తెస్తాం.

– దామోదర్, కార్యదర్శి, జహీరాబాద్ మార్కెట్ కమిటీ

ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరాలు ప్రారంభం



చాల్కిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

న్యాల్‌కల్(జహీరాబాద్):మండలంలోని హద్నూర్, న్యాల్‌కల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరాలు ప్రారంభమయ్యాయి. హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 3న శిబిరం ప్రారంభం కాగా గురువారం న్యాల్‌కల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రారంభించారు. ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమంలో భాగంగా హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఖలీల్‌పూర్ గ్రామంలోని పంచాయతీ, ప్రభుత్వ పాఠశాల, ప్రధాన వీధుల్లో చీపుర్లు పట్టి చెత్తను తొలగించారు. న్యాల్‌కల్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు చాల్కి గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఎన్‌ఎస్‌ఎస్ ప్రాముఖ్యతను చాటారు. ఆయా కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ సుదీప్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు అర్జున్, రాజేందర్‌తో పాటు లెక్చరర్లు యాదగిరి, విప్లవరెడ్డి, కరుణాకర్, శ్రీనివాస్, ఆనంద్, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్యాబ్ ఆపరేటింగ్ సిస్టంపై శిక్షణ

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ నియోజకవర్గంలోని ఏఎన్‌ఎంలకు స్థానిక ఎంపీపీ సమావేశం మందిరంలో గురువారం ట్యాబ్ ఆపరేటింగ్ సిస్టంపైశిక్షణ తరతులను నిర్వహించారు. గర్భిణులల నుంచి ఒకటిన్నర పిల్లల వరకు సంబంధించిన పూర్తి వివరాలను ఈ ట్యాబ్‌లో పొందుపరిచే విషయాలపై హైదరాబాద్ కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన ఐదుగురు శిక్షకులు అవగాహన కల్పించారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని ఒక్కో సబ్‌సెంటర్ నుంచి ఒక్కరి చొప్పున మొత్తం 60 మంది ఏఎన్‌ఎంలు ఒక రోజు శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ప్రహరీలు లేక ఇబ్బందులు



న్యాల్‌కల్(జహీరాబాద్):పంచాయతీ భవనం చుట్టూ ప్రహరీ లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రూ.12లక్షలుతో పంచాయతీ భవనం నిర్మించినప్పటికీ కాంపౌండ్ వాల్ నిర్మించకపోవడం వల్ల పశువులు, వాహనాలు ఆవరణలోకి రావడంతో ఇబ్బందులు పడుతున్నాం. సమావేశాలు నిర్వహించే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పంచాయతీ భవనంతో పాటు పాఠశాల చుట్టూ ప్రహరీ లేక విద్యార్థులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకొని వాటికి ప్రహరీలు నిర్మించాలి.

– రాజప్ప, చాల్కి

వెండితెర



హలో: మోహన్
11.30, 2.30, 6.30, 9.30
ఎంసీప: మహేశ్వరీ
(11.30, 2.30, 6.30; 9.30)
టైగర్ జిందాబాద్: సినిమాక్స్
11.30, 2.30, 6.30, 9.30.
ఇది నీ నా మన ప్రేమకథ:
అనురాగ్ (11.30, 2.30, 6.30, 9.30)

మరుగుదొడ్లకు నిధులు మంజూరు

న్యాల్‌కల్(జహీరాబాద్): మండలంలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.20లక్షలు మంజూరయ్యాయి. ఎంఎస్‌డీపీ పథకం కింద రేజింతల్, మిర్జాపూర్(బి), హద్నూర్, హుస్సెళ్లి పాఠశాలలకు నిధులు మంజూరయ్యాయి. టీఎస్ఈడబ్ల్యూఐడీసీ డిప్యూటీ ఈఈ అన్వార్‌అలీ, ఏఈ సత్యనారాయణరెడ్డి, మిర్జాపూర్(బి) సర్పంచ్ జాహేదాబీ, టీఆర్ఎస్ మండల మైనార్టీ నాయకులు షేక్‌షఫీయోద్దీన్ తదితరులు మరుగుదొడ్ల నిర్మాణాలకు మార్కవుట్ ఇచ్చి పనులు ప్రారంభించారు.

అయుత ధర్మదీక్ష పోస్టర్ విడుదల

జహీరాబాద్ టౌన్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ గజ్వేల్‌లో ఈ నెల 7న నిర్వహించ తలపెట్టిన అయుత ధర్మదీక్ష పోస్టర్‌ను ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా టీఎస్‌సీపీఎస్ఈయూ రాంతీర్థం నర్సింలు మాట్లాడుతూ గజ్వేల్‌లో నిర్వహించ తలపెట్టిన ధర్మదీక్ష సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోల శ్రీనివాస్, నాయకులు వసంత్, కిష్టయ్య, శర్మ, వీఆర్‌ఓల సంఘం అధ్యక్షుడు సంజీవ్, ఆర్ఐ షఫీ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ మినహాయించాలి

టీజేఏసీ ఆధ్వర్యంలో రైతు అధ్యయన యాత్ర

ఝరాసంగం(జహీరాబాద్): పంటసాగులో రైతులు వినియోగించే వ్యవసాయ పరికరాలపై ప్రభుత్వం విధించే జీఎస్టీని తక్షణమే మినహాయించాలని జహీరాబాద్ డివిజన్ చైర్మన్ మొగుడంపల్లి ఆశప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని ఎల్గోయి గ్రామంలో రైతు అధ్యయన యాత్రలో భాగంగా రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకవచ్చారు. రైతుల వ్యవసాయ పరిస్థితులపై తయారు చేసిన ప్రశ్నావళిపై సమాధానాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శిరోమణి, మండల చైర్మెన్ గోపాల్‌రెడ్డి, నాయకులు సాబెర్, నర్సింలు, శంకర్, ఇస్మాయిల్,చారి, అంజయ్య పాల్గొన్నారు.

రైతన్నా.. అదిరింది ఐడియా



ఝరాసంగం రూరల్(జహీరాబాద్): మండల పరిధిలోని సంగం(కె) శివారులో పంటకు రక్షణగా చీరను కంచెగా రైతులు ఏర్పాటు చేశారు. మండలంలో వివిధ గ్రామాల్లో మొక్కజొన్న, ఆలుపంట, చెరుకు పంటలు ప్రస్తుతం సాగు చేస్తున్నారు. జూనేగావ్, జీర్లపల్లి, ఈదులపల్లి, దేవరంపల్లి, ఏడాకులపల్లి, ఇస్లాంపూర్, కమాల్‌పల్లి, నర్సాపూర్, గుంతమర్పల్లి గ్రామాల్లోని పంటలు అడవి పందులు, నెమళ్ల దాడితో పాడవుతున్నాయి. దీంతో రైతులు మూగ జీవాల బెడద నివారణకు పంట చుట్టూ చీరలతో కంచె మాదిరిగా ఏర్పాటు చేశారు.

వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

న్యాల్‌కల్(జహీరాబాద్): ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు వారికి అవగాహన కల్పించ వలసిన బాధ్యత ఆశా వర్కర్లపై ఉందని మిర్జాపూర్(బి)పీహెచ్‌సీ వైద్యుడు సుధాకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని మిర్జాపూర్(బి)పీహెచ్‌సీలో ఆశా వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు సుధాకర్ మాట్లాడుతూ వ్యాధులను నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అయితే ప్రజలు వ్యాధుల బారిన పడకుండా చూడ వలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గ్రామాల్లో వ్యాధుల బారిన పడిన వారిని గుర్తించి వారికి చికిత్సలు నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, అందులో భాగంగానే ప్రతీ గ్రామంలో తిరిగి వైద్య సిబ్బంది సర్వే చేస్తున్నారన్నారు. వ్యాధులు రాకుండా ఉండేందుకు ప్రజలకు ఎలా అవగాహన కల్పించాలో వైద్యుడు వివరించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శ్యామలతోపాటు వివిధ గ్రామాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



ఆశ వర్కర్లకు అవగాహన కల్పిస్తున్న వైద్యుడు సుధాకర్

విద్యాభివృద్ధికి కృషి



స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న కౌసర్ మొహియొద్దీన్

కోహీర్(జహీరాబాద్): మైనార్టీ విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంఐఎం కృషి చేస్తుందని కార్వాన్(హైదరాబాద్) ఎమ్మెల్యే కౌసర్ మొహియొద్దీన్ పేర్కొన్నారు. మండలంలోని కోహీర్ బాలికోన్నత పాఠశాల, దిగ్వాల్ ప్రభుత్వోన్నత పాఠశాలలో గురువారం 10వ తరగతి చదువుతున్న మైనార్టీ విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎంతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తయారు చేసిన ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ 10వ తరగతి పరీక్షల్లో ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఉర్దూ మీడియంలో చదివే మైనార్టీ విద్యార్థులకు ఎంతో భవిష్యత్ ఉందన్నారు. కార్యక్రమంలో నానానగర్ కార్పోరేటర్ నసీరోద్దీన్, కోహీర్, జహీరాబాద్ మండలాల ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, లుక్మాన్, నాయకులు వాజీద్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన టీఆర్ఎస్వీ నాయకులు

జహీరాబాద్ టౌన్: తెలంగాణ రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన ఎర్రోల్ల శ్రీనివాస్‌ను జహీరాబాద్‌కు చెందిన టీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగంగారి సురేష్ తదితరులు కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఎర్రోల శ్రీనివాస్‌కు చైర్మన్ పదవినిచ్చి కేసీఆర్ తగిన న్యాయం చేశారని తెలిపారు. ఆయన కలిసిన వారిలో రమేష్ పాటిల్, మొగుడంపల్లి సురేష్, ఇప్పెపల్లి సురేష్, శ్రీనివాస్, బాల్‌రాజ్, సన్నిలు ఉన్నారు.

గ్రామాలవారీగా దస్త్రాలు ఏర్పాటు

ఝరాసంగంరూరల్(జహీరాబాద్): తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ గ్రామాల వారీగా దస్త్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తహసీల్దార్ రత్నం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు మాసాల నుంచి గ్రామాల్లో నిర్వహించిన భూప్రక్షాళనకు సంబంధించిన రికార్డులను గ్రామాల వారీగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని 35 రెవెన్యూ గ్రామాలకు సంబంధించిన సమగ్ర సమాచారం, వన్‌బీలు క్రమ పద్ధతిలో పొందుపరుస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నయాబ్ తహసీల్దార్ బలరాం, సీనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, వీఆర్‌ఓలు రామారావు, మైతాబ్, నర్సింహులు, కిష్టయ్య, యాదుల్లా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు ముంగిలో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని ముంగి గ్రామంలో శుక్రవారం కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నట్టు జహీరాబాద్ మార్కెట్ కమిటీ కార్యదర్శి దామోదర్ ఒక ప్రకటలో తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్సీ ఎండీ. ఫరీదుద్దీన్ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీతో పాటు జహీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, ఎంపీపీ అధ్యక్షురాలు కమలాబాయి పాటిల్ హాజరు కానున్నారన్నారు.

నేడు టీడీపీ కార్యకర్తల సమావేశం

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని ఉత్తం గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 5న టీడీపీ నియోజకస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ ఇన్‌చార్జి నరోత్తం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే నియోజకవర్గంలోని గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. పలు అంశాలపై సమావేశంలో చర్చిస్తామన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని చాల్కి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం సాయంత్రం హద్నూర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ సుదీప్, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షుడు మహమ్మద్ సమీయోద్దీన్, ప్రధానకార్యదర్శి గంగామోహన్, కమిటీ సభ్యులు నాగప్ప, దివ్యస్వప్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

శ్రీధర్ స్వామి
అంశం: పన్ను వసూలు
కార్యదర్శి, పొట్టిపల్లి



ఝరాసంగం(జహీరాబాద్):

సాక్షి: గ్రామంలో గృహాలెన్ని ఉన్నాయి?
కార్యదర్శి: 328 గృహాలు ఉన్నాయి.
సాక్షి: ఇంటి పన్ను వసూలు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు?
కార్యదర్శి: ముందుగా డిమాండ్ నోటీసులు అందిస్తాం. నోటీసు ఇచ్చిన 15 రోజుల నుంచి పన్ను వసూలు చేస్తాం. గ్రామంలో పూర్తిగా నోటీసులు అందించాం.
సాక్షి: గ్రామంలో ఇంటి పన్ను ఎంత వసూలు చేయాల్సి ఉంది?
కార్యదర్శి: గ్రామంలో ఇంటి పన్ను మొత్తం రూ.27,218 లు వసూలు చేయాల్సి ఉంది.
సాక్షి: ఇప్పటి వరకు ఎంత పన్ను వసూలు చేశారు?
కార్యదర్శి: ఇప్పటి వరకు రూ.9,450లు వసూలు చేశాం.
సాక్షి: ఇంకా ఇతర ఏయే పన్నులు ఉంటాయి?
కార్యదర్శి: ఇంటి పన్ను కాకుండా వృత్తి, వ్యాపార సంస్థల పన్ను ఉంటుంది. గ్రామంలో రూ.2000 వృత్తి, వ్యాపార పన్ను వసూలు చేయాల్సి ఉంది.
సాక్షి: వసూలు చేసిన పన్ను దేనికి కేటాయిస్తారు?
కార్యదర్శి: గ్రామంలో ప్రజల నుంచి వసూలు చేసిన వివిధ రకాల పన్నులు గ్రామ పంచాయతీలో జమచేసి, అభివృద్ధి పనులతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు కేటాయిస్తాం.
సాక్షి: పన్ను వసూలు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?
కార్యదర్శి: ఇదే సంవత్సరం ఫిబ్రవరి చివరి వరకు పన్ను వసూలు పూర్తి చేస్తాం.
సాక్షి: గత సంవత్సరం వందశాతం వసూలు అయ్యిందా?
కార్యదర్శి: గ్రామంలోని ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారంతో 100శాతం పన్ను వసూలు చేశాం.
సాక్షి: "గ్రామ ప్రజలకు మీరిచ్చే సలహా ఏమిటి?
కార్యదర్శి: గ్రామంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించి తప్పనిసరిగా పన్ను చెల్లించాలి. గ్రామ పంచాయతీ వసూలు చేసిన పన్నుతో గ్రామ అభివృద్ధి పనులకు కేటాయిస్తాం. పన్ను వసూలుకు ప్రజలంతా సహకరించాలి.



మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..



వృథాగా మినీ ట్యాంకు

జోగిపేట(అందోల్): అందోల్ మండలం తాలెల్మ గ్రామంలో మినీట్యాంకు నిరుపయోగంగా ఉంది. దాని పక్కనే ఉన్న చేతి పంపు కూడా పనికి రాకుండా ఉండడంతో ఆ ప్రాంతానికి చెందిన వారు నీటి కోసం ఇబ్బంది పడాల్సివస్తోంది. అధికారులు వెంటనే ట్యాంకును వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్ : 84650 19333

న్యూస్ బాక్స్

తాలెల్మ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



పరీక్షలను నిర్వహిస్తున్న మెడికల్ ఆఫీసర్

జోగిపేట(అందోల్): మండలంలోని తాలెల్మ గ్రామంలో ఎన్‌సీడీ స్క్రీనింగ్ క్యాంపును తాలెల్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ నృపేన్ చక్రవర్తి, వైద్య సిబ్బంది శిబిరానికి వచ్చిన రోగులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. తాలెల్మతో పాటు పరిసర గ్రామాలకు చెందిన రోగులు ఈ శిబిరానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అశోక్, మాజీ ఎంపీపీ ఉపాధ్యాక్షులు జీ.లింగాగౌడ్, మాజీ సర్పంచ్ మాణిక్యం గౌడ్‌లతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన సభ్యత్వాలు చేపడతాం

నియోజవకర్గ సీపీఐ కార్యదర్శి నర్సింలు

జోగిపేట(అందోల్): అందోలులో సీపీఐ పార్టీ తరపున సభ్యత్వ కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా నియోజవకర్గ సీపీఐ కార్యదర్శి నర్సింలు మాట్లాడుతూ నియోజవకవర్గంలోని అన్ని గ్రామాల్లో సీపీఐ పార్టీ సభ్యత్వ కార్యక్రమాలను చేపడతామని ఆయన అన్నారు. ప్రజల సమస్యల కోసం నిరంతరం ఉద్యమాలు చేపడుతున్నామని అన్నారు. అందోల్‌లోని పలువురు హమాలీలు సభ్యత్వాన్ని స్వీకరించారు.

అంధ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న దృశ్యం

వట్‌పల్లి(అందోల్): మండలంలోని మర్వెల్లీ ఉన్నత పాఠశాలలో గురువారం అంధుల లిపి వ్యవస్థాపకుడు లూయిబ్రెయిలీ 209వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పాఠశాలలో తెలుగు టీచరుగా పనిచేస్తున్న అంధ ఉపాధ్యాయుడు లవకుశమ్‌ను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులుగా వచ్చిన అంధులు బ్రహ్మచారి, భూమయ్యలను కూడా ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు పద్మ, నవీన్‌కుమార్, ప్రశాంత్, రవీందర్, జైపాల్, లక్ష్మన్, సురేష్, శివకుమార్, స్వప్న, కృష్ణ, సంపత్, కవిత తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యానికి.. నిలువుటద్దం



మన్‌సాన్‌పల్లి గ్రామ శివారులో డంపింగ్ యార్డ్

- **ఎవరికీ పట్టని 'డంపింగ్ యార్డ్స్'**
- మంజూరైనవి 34
- నిర్మాణం పూర్తయినవి 14
- మొత్తం నిధులు రూ. 54,07,570 మంజూరు
- ఇప్పటి వరకు ఖర్చయినవి రూ. 9,31,767
- ముందుకు సాగని పనులు

మునిపల్లి(అందోల్): పారిశుద్ధ్యాన్ని పరిరక్షిస్తే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చనే ఉద్ధేశంతో గ్రామాల్లో చెత్తసేకరణ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం అనంతరం తీసిన చెత్తను ఎక్కడికక్కడే గ్రామాల్లో డంపింగ్ యార్డులను ఏర్పాటు చేసి తరలించేందుకు నిర్ణయించింది. గ్రామాల్లో తీసిన చెత్తను డంపింగ్ యార్డ్స్‌లో వేసేందు కోసం ఉపాధి హామీ పథకంలో కూలీలను ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లతో పాటు గ్రామ సర్పంచ్‌లకు సూచించింది. అంతే కాకుండా చెత్త తరలింపు కోసం రిక్షాలను ప్రతీ గ్రామానికి రెండు లేదా మూడు చొప్పున మంజూరు చేసింది. డంపింగ్ యార్డ్స్ గుంతలను తీయడానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. ఉపాధి హామీ కింద ఈ పనులను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ఆయా గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు తమకు లాభం లేదనే ఉద్ధేశంతో డంపింగ్ యార్డ్స్ గుంతలను తీయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు సర్వత్రా వెలువెత్తుతున్నాయి.

డంపింగ్‌యార్టుల ఏర్పాటుకు వెనుకంజ

మండలంలోని 30 గ్రామాలకు గాను 34 డంపింగ్ యార్డ్స్ మంజూరయ్యాయి. వాటి ఏర్పాటుకు రూ. 53,07,570 లను ఉపాధి హామీ పథకంలో 2016-17 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం మంజూరు చేసింది. డంపింగ్ యార్డ్స్ ఏర్పాటుకు 25 మీటర్ల పొడవు, 15 మీటర్ల వెడల్పు కాగా 2 మీటర్ల లోతు గుంత తీస్తేనే డబ్బులు మంజూరు చేస్తామని సంబంధిత అధికారులు చెబుతున్నారు. కాని ఇప్పటి వరకు ఏర్పాటైనవి మాత్రం 14 మాత్రమే. మిగతా 20 డంపింగ్ యార్డ్స్ ఏర్పాటు చేయడానికి ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. గ్రామాల్లో ఒక రోజు తప్పించి మరో రోజు అంటే సంవత్సరానికి 180 రోజులు మురికి కాలువలు తీయాల్సి ఉంటుంది.ఇందుకుగాను ఆయా గ్రామాల జనాభాను బట్టి ఒకరు లేదా ఇద్దరు కూలీలను ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేయాలని ప్రభుత్వ నిబంధనలున్నాయి.

పెండింగ్ బిల్లులు చెల్లిస్తేనే చెత్త తరలింపు

గ్రామాల్లో చెత్తసేకరణ కోసం ఇప్పటి వరకు 68,187 రూపాయలు మంజూరు చేసినట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. 14 డంపింగ్ యార్డ్స్ ఏర్పాటైన గ్రామాల్లో మురికి కాలువలను తీసేందుకు కూలీలను ఏర్పాటు చేయగా ఆరు నెలలైనా కూలీలకు డబ్బులు మంజూరు కాకపోవడంతో వారు చెత్త తీసేందుకు ముందుకు రావడం లేదనే అరోపణలున్నాయి. తమ కూలీ డబ్బులను సక్రమంగా మంజూరు చేయడం లేదని కూలీలు అధికారుల తీరుపై మండిపడుతున్నారు.

నిరుపయోగంగా చెత్త సేకరణ రిక్షాలు

గ్రామంలోని మురికి కాలువల నుంచి చెత్తను తీసుకెళ్లేందుకు ప్రభుత్వం చెత్త సేకరణ కోసం రిక్షాలను ఆయా గ్రామాలకు మంజూరు చేసింది. కొన్ని గ్రామాల్లో చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహించకపోవడంతో ఆ రిక్షాలు నిరుపయోగంగా మారాయి.

ఏర్పాటు చేస్తే నిధులు



కూలీల పనిదినాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేస్తున్నాం. డంపింగ్ యార్డ్స్ ఏర్పాటు చేసిన గ్రామాలకు నిధులు మంజూరు చేస్తాం. డంపింగ్ యార్డ్స్ ఏర్పాటు చేయడానికి ప్రజా ప్రతినిధులు ముందుకు రావడం లేదు.

– సంతోష్ కుమార్, ఏపీఓ

డంపింగ్ యార్డ్స్‌ను ఏర్పాటు చేయాలి



చెత్తను వేసేందుకోసం డంపింగ్ యార్డ్స్‌ను ఏర్పాటు చేయాలి. డంపింగ్ యార్డ్స్ లేకపోవడంతో మురికి కాలువలలో చెత్త నిండిపోతుంది. దీంతో దుర్గంధం వ్యాపించి ప్రజలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది.

– రమేశ్‌యాదవ్, కంకోల్

ఏపీఓ నిర్లక్ష్యంతోనే..



ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు బిల్లులు చేయడంలో ఏపీఓ నిర్లక్ష్యంతోనే డంపింగ్ యార్డ్స్ ఏర్పాటుకు ప్రజా ప్రతినిధులు వెనక్కి తగ్గారు. డంపింగ్ యార్డ్స్‌లను ఏర్పాటు చేయాలని చెబితే కూలీ డబ్బుల కోసం వారు ప్రజాప్రతినిధుల ఇళ్లకు వస్తున్నారు.

– విఠల్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు

లోకల్ వాయిస్

ఇన్సూరెన్స్ మంజూరు చేయాలి



వట్‌పల్లి(అందోల్): సబ్సిడీపై ప్రభుత్వం గొల్లకుర్మ యాదవులకు పంపిణీ చేసిన గొర్రెల్లో కొన్ని మృతి చెందాయి. మృతి చెందిన గొర్రెలకు ఇన్సూరెన్సు డబ్బులు మంజూరు చేయాలి. పంపిణీ చేసిన గొర్రెలు పలు రకాలైన వ్యాధుల బారీన పడి మృతిచెందుతున్నాయి. మృతిచెందిన వాటికి ఇన్సూరెన్సు డబ్బులను మంజూరు చేస్తామని అధికారులు చెప్పడం తప్ప ఇప్పటివరకు డబ్బులు మంజూరు చేయలేదు. సంబంధిత అధికారులు స్పందించి ఇన్సూరెన్సు డబ్బులు మంజూరు చేయాలి.

– విఠల్,కేరూర్

శబరిమలైకి తరలివెళ్లిన అయ్యప్పస్వాములు



అయ్యప్ప దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న స్వాములు

జోగిపేట(అందోల్): జోగిపేటకు చెందిన అయ్యప్ప స్వాములు ముగించుకొని శబరిమలై యాత్రకు గురువారం తరలివెళ్లారు. స్థానిక హౌసింగ్ బోర్డులోని అయ్యప్ప దేవాలయంలో 45 మంది అయ్యప్పస్వాములకు గురుస్వాములు అల్లె శ్రీకాంత్, సీ.రాజశేఖర్, గోపి ఇరుముడిలు కట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయం స్వామివారి నామస్మరణతో మార్మోగింది. స్థానిక ప్రభు మందిరంలో 10 మంది అయ్యప్పస్వాములకు రాంలాల్ గురుస్వామి ఇరుముడి కట్టారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాలపై స్వాములు తరలివెళ్లారు. సంగారెడ్డి ఆర్డీఓ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దారు నాగేశ్వరరావు, ఎస్‌ఐ పరమేశ్వర్ తదితరులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



వెండితెర



ఎంసీఏ
వెంకటేశ్వర 70 ఎంఎం
11.15, 2.15, 6.15, 9.15

అయుత ధర్మ దీక్ష వాల్ పోస్టర్ ఆవిష్కరణ

రాయికోడ్(అందోల్): కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) విధానాన్ని రద్దు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 7న గజ్వేల్ పట్టణంలో చేపట్టనున్న అయుత ధర్మదీక్ష కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం మండల కేంద్రం రాయికోడ్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఆవిష్కరించారు. టీఎస్‌సీపీఎస్‌ఈయూ నాయకులు, పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు కలిసి వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో టీఎస్ పీసీఎస్‌ఇయూ నాయకులు, ఉపాధ్యాయులు రాంచందర్‌భీంవంశీ, రాములు, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి మండలంలో..

మునిపల్లి(అందోల్): తెలంగాణ టీచర్స్ యూనియన్ నాయకులు ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్‌ను ఎంపీపీ ఈశ్వరమ్మ అవిష్కరించారు. గురువారం ఎంపీపీ తన నివాసంలో ఈ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మక్త క్యాసారం ఎంపీటీసీ శివచంద్రకుమార్ పాటీల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్యదర్శిపై డీపీఓకు ఫిర్యాదు

పుల్‌కల్(అందోల్): పంచాయతీ నిధులతో ఎలాంటి తీర్మానాలు చేయకుండా పనులు చేస్తున్నారని శివంపేట గ్రామ ఉప సర్పంచ్ గీతా నాగమల్లేశం గురువారం జిల్లా పంచాయితీ అధికారి వెంకటేశ్వర్లుకు సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ మేరకు గ్రామంలో జరుగుతున్న పనులు, వాటి నాణ్యతపై విచారణ జరపాలని ఆయన సూచించారు.

విద్యార్థులకు అర్థం కావాలి

మునిపల్లి(అందోల్): విద్యార్థులకు అక్షరాలు అర్థం కావాలని ఇన్‌చార్జి ఎంఈఓ దశరత్ ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం మండలంలోని మల్లిఖార్జునపల్లి ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులతో అక్షరాలు రాయించారు. విద్యార్థులు పాఠశాలకు ఎంతమంది వస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.

టీఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

పుల్‌కల్(అందోల్): మండల పరిధిలోని శివంపేట గ్రామానికి చెందిన టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాములు కుటుంబాన్ని ఎమ్మెల్యే బాబుమోహన్ పరామర్శించారు. నాలుగు రోజుల క్రితం రాములు తల్లి కిష్టమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బుధవారం రాత్రి ఎమ్మెల్యే ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. అయనతో పాటు మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు గోవర్ధన్, సీడీసీ డైరెక్టర్ జయపాల్ నాయక్, మంతూర్ గోపాల్ ఉన్నారు.

జిల్లా మారినా బోర్డు మారదా?



జోగిపేట(అందోల్): అందోలు మండలం తాలెల్మ గ్రామ పంచాయతీ కార్యాలయానికి రాసిన బోర్డులో మెదక్ జిల్లా అని రాసి ఉంది. కొత్త జిల్లాలు ఏర్పడి ఏడాది పూర్తయినా ఇంకా ఇక్కడ జిల్లా పేరు మాత్రం మార్చలేదు. గురువారం పంచాయతీ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆ ఫోటోను వాట్సాప్‌లో పెట్టడంతో అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు విమర్శలు గుప్పించారు.

మూడేళ్లుగా రేషన్ సరుకులకు దూరం

- అధికారులను ప్రశ్నించిన ఎంపీటీసీ,సర్పంచ్‌లు
- అందోలు మండల సర్వసభ్య సమావేశం

జోగిపేట(అందోల్): రేషన్ కార్డులు లేకపోవడం వల్ల గత మూడేళ్ల నుంచి 20 కుటుంబాలకు నిత్యావసర సరకులకు దూరంగా ఉంటున్నారని, పేద వారైన వారు ఎలా బతకాలని డాకూరు ఎంపీటీసీ సభ్యుడు రమేశ్ గౌడ్ ప్రశ్నించారు. గురువారం అందోలు మండల సర్వసభ్య సమావేశం జోగిపేటలోని మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షురాలు సీహెచ్. విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. రేషన్ కార్డుల్లో పేర్లు తొలగించడడంతో ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సూచించడంతో స్పందించిన తహసీల్దారు నాగేశ్వరరావు ఈ నెలాఖరులోగా అందరి పేర్లు వచ్చేలా చర్యలు తీసుకుంటానని హమీ ఇచ్చారు. తాలెల్మ గ్రామం నుంచి కేరూర్ రోడ్డు ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి మంజూరు చేయించాలని సర్పంచ్ అశోక్ సూచించారు. అన్నాసాగర్–దానంపల్లి గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ రాములు సూచించారు. అందోలు మండలంలో కొనసాగుతున్న పంచాయతీ రాజ్ శాఖ పనులను ఏఈ వివరించారు. కేంద్రం సాక్షరభారత్ స్కీంకు డిసెంబర్ 31 వరకు డెడ్‌లైన్ విధించింది, తిరిగి మరికొంత కాలం కొనసాగించే అవకాశం ఉందని ఎంసీఓ భూమయ్య తెలిపారు.

సమావేశం ముగియకుండానే బయటకు

ఎంపీడీఓ చివరగా తనకు సంబంధించిన సమాచారాన్ని చెబుతానని లేవగానే సభ్యులంతా లేచి బయటకు వెళ్లిపోయారు. ఇక గత్యంతరం లేక సమావేశానికి హాజరైన సభ్యులందరికీ కృతజ్ఞతలతో ముగిస్తున్నట్లు ప్రకటించారు.



సమావేశంలో ప్రశ్నిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు

అధికారుల గైర్హాజరీతో సభ్యుల అసంతృప్తి

మండల సమావేశానికి ముఖ్యశాఖల అధికారులు హజరు కాకపోవడంపై సభ్యులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. సమావేశానికి రాని అధికారులపై జిల్లా కలెక్టర్‌కు రాసి పంపాలని సర్పంచ్‌లు రాములు, నర్సింలు, ఎంపీటీసీ రమేశ్‌గౌడ్ కోరగా తప్పకుండా పంపుతానని ఎంపీడీఓ శ్రీనివాసరావు సూచించారు. సమావేశానికి పలుశాఖలకు సంబంధించిన అధికారులు ఎవరూ హాజరు కాలేదని సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశానికి జెడ్పీటీసీ శ్యామమ్మ, ఎంపీపీ ఉపాధ్యక్షుడు రమేశ్, ఎంఈఓ కృష్ణ, తహసీల్దారు నాగేశ్వరరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అక్తర్ ఖాతూన్‌లతో పాటు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

సేంద్రియ సాగు పెంచాలి

రాయికోడ్(అందోల్): సేంద్రియ ఎరువులను వినియోగించి సాగు చేసే పంటల విస్తీర్ణం పెంచాలని మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ రైతులకు సూచించారు. 'పరంపరాగత్ కృషి వికాస్ యోజన'లో భాగంగా మండలంలోని జంమ్గి గ్రామంలో రైతులకు సేంద్రియ వ్యవసాయంపై గురువారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయంతో చేకూరే ప్రయోజనాలను వివరించారు. గ్రామానికి చెందిన 50 మంది రైతులకు సేంద్రియ వ్యవసాయం చేపట్టేందుకు ప్లాస్టిక్ డ్రమ్ములు, బెడ్స్‌లను పంపిణీ చేశారు. జీవామృతం తయారుపై అవగాహన కల్పించారు. పత్తి పంట స్థానంలో ఇతర పప్పు దినుసులు, నూనె గింజల పంటలను సాగు చేసుకోవాలన్నారు. పత్తి సాగు చేసే రైతులు విధిగా నాన్‌బీటీ విత్తనాలను వినియోగించి బీటీ పత్తి పంట మొక్కలను కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా సేంద్రియ వ్యవసాయంతో మెరుగైన దిగుబడులు పొందిన రామాయం పేట మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన ఓ రైతు అనుభవాలను స్థానిక రైతులకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ నవీన్‌కుమార్, ఏఈఓ, రైతులు పాల్గొన్నారు.



సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ ఇస్తున్న ఏఓ

Zone Guide

రేపు గ్రామ సభలు

మునిపల్లి(అందోల్): ఈ నెల 6న మండలంలోని మక్తక్యాసారం, గార్లపల్లి, కల్లపల్లి బెల్లూర్ గ్రామల్లో శనివారం గ్రామ సభ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి గౌస్ గురువారం తెలిపారు. శనివారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు మధ్యాహ్నం 1 నుంచి 3 వరకు గార్లపల్లి, 4 నుంచి 6 గంటల వరకు కల్లపల్లి బెల్లూర్ గ్రామాల్లో గ్రామసభ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల ప్రజలు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

మునిపల్లిలో వైద్య పరీక్షలు



ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మునిపల్లి(అందోల్): మునిపల్లి గ్రామస్తులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వినయ్‌కుమార్ వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. గురువారం మండల కేంద్రమైన మునిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వివిధ రకాల వ్యాధులతో పాటు అసంక్రమిత వ్యాధుల సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, రక్తపోటు, మధుమోహం, పక్షవాతం, క్యాన్సర్‌కు సంబంధించిన వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో మునిపల్లి ఎంపీటీసీ యాదయ్య, వైద్య సిబ్బంది మురళి కృష్ణ, చంద్రభాను పాల్గొన్నారు.

శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలని వినతి

మునిపల్లి(అందోల్): మండలంలోని లింగంపల్లి గ్రామంలో హిందువులకు శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలని బీజేపీ మండల నాయకులు అంజయ్య తహసీల్దార్ పద్మావతికి వినతి పత్రం అందజేశారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో లింగంపల్లి గ్రామస్తులతో పాటు బీజేపీ నాయకులు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. విజయలక్ష్మి, సుమన్, నాగేశ్, జైపాల్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



అర్చన
అంశం: ఉపాధిహామీ పథకం
ఏపీఓ, ఈజీఎస్

జోగిపేట(అందోల్):

ప్రశ్న: మండలంలో ఉపాధి హామీ పథకంలోని కూలీల సంఖ్య ఎంత?
ఏపీఓ: మండలంలో మొత్తం మంది కూలీల సంఖ్య 23,336.
ప్రశ్న: ఈజీఎస్ కింద జాబ్‌కార్డులు ఎంతమందికి జారీ చేశారు?
ఏపీఓ: 10,923 మందికి జాబ్ కార్డులు జారీ చేశాం.
ప్రశ్న: మండలంలో ఎన్ని శ్రమశక్తి సంఘాలున్నాయి?
ఏపీఓ: మండలంలో 865 సంఘాలు ఉన్నాయి.
ప్రశ్న: ఈజీఎస్ పనుల్లో ఎన్ని కుటుంబాలు పనిచేస్తున్నాయి?
ఏపీఓ: 4561 కుటుంబాలు పని చేస్తున్నాయి.
ప్రశ్న: మండలంలో పనులు చేసిన కూలీలు ఎంత మంది?
ఏపీఓ: మండలంలో పనులు చేసినవారు 7,733 మంది.
ప్రశ్న: ఈ పథకంలో పనిచేస్తున్న స్త్రీలు, పురుషులు ఎంత మంది?
ఏపీఓ: స్త్రీలు 4,398 మంది, పురుషులు 3,335 మంది కూలీలు.
ప్రశ్న: మండలంలో మంజూరైన పనుల మొత్తం?
ఏపీఓ: మొత్తం 2,366 పనులు మంజూరయ్యాయి.
ప్రశ్న:మండలంలో వందరోజుల పని పూర్తయిన కుటుంబాలు?
ఏపీఓ: 270 కుటుంబాలకు 100 రోజుల పని పూర్తయ్యింది.
ప్రశ్న: ఈజీఎస్ ద్వారా మరుగుదొడ్లకు చెల్లించిన మొత్తమెంత?
ఏపీఓ: మరుగుదొడ్లకు చెల్లించిన మొత్తం రూ.63.24 లక్షలు.
ప్రశ్న: ఇంకుడుగుంతలు ఎంత మందికి మంజూరయ్యాయి?
ఏపీఓ: ఇంకుడు గుంతలు 1,074 మంజూరయ్యాయి.



మురికి నుడుమ మంచి నీరు



కంగ్టి(నారాయణఖేడ్): మండలంలోని తడ్కల్ ఎడ్లరేగడితండాలో తాగునీటి పైప్‌లైన్‌నే రైతులు పశువులకు నీరందించడానికి తోలుకు వస్తుండడంతో అపరిశుభ్రం నెలకొంది. అధికారులు స్పందించి నీటి తొట్టిని నిర్మించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 90101 44464

ప్రైవేటుకు దీటుగా..పక్కాగా..

- కల్హేర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
- పరీక్షలపై భయం పోయేలా నిత్యం స్లిప్ టెస్టులు
- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ
- గతేడు 98 శాతం ఉత్తీర్ణత
- ఈ ఏడు వందశాతం ఫలితాలే లక్ష్యంగా అధ్యాపకుల కసరత్తు



ప్రత్యేక తరగతుల్లో చదువుతున్న విద్యార్థులు

కల్హేర్(నారాయణఖేడ్): రానున్న ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధించడమే లక్ష్యంగా విద్యార్థులు సన్నద్ధమవుతున్నారు. కల్హేర్‌లో 2008 సంవత్సరంలో ప్రభుత్వ జూనియార్ కళాశాల ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ అసద్ ఫారుఖ్ బమహెది చొరవతో ప్రయివేట్ కళాశాలలకు ధీటుగా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. కళాశాలలో ఇంటర్ మొదటి సవంత్సరంలో 85 మంది సెకండియర్‌లో 92 మంది విద్యార్థులు ఉన్నారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ గ్రూప్‌ల్లో విద్యార్థులు ప్రవేశం పొందారు. వంద శాతం ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక రుపొందించింది. దీని ఆధారంగా విద్యార్థులు నిత్యం పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ఆత్మవిశ్వాసంతో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ముందస్తు అవగాహన..

ఇంటర్ పరీక్షలపై విద్యార్థులకు కళాశాలలో ముందస్తుగా అవగాహన కల్పిస్తున్నారు. ప్రైవేటుకు ధీటుగా ఉదయం, సాయంత్రం అదనంగా గంట సేపు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. ఎలా చదువాలో, ఏ సబ్జెక్ట్‌లో ఎక్కువ మార్కులు సాధించే అవకాశం ఉందో అధ్యాపకులు ఎప్పటికప్పుడు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రతీ రోజు స్లిప్ టెస్టులు నిర్వహిస్తూ పరీక్షలంటే భయం పోగొడుతున్నారు. కళాశాలలో 2015–16లో 92 శాతం, 2016–17లో 98 శాతం విద్యార్థులు ఫలితాలు సాధించారు. ఈ ఏడు వందశాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా విద్యార్థులు కష్టపడుతున్నారు.

ప్రైవేట్‌కు దీటుగా..



కళాశాలలో ప్రైవేట్‌కు దీటుగా ప్రత్యేకంగా స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. వందశాతం ఫలితాలు సాధించి జిల్లాలో గుర్తింపు తెచ్చేందుకు ప్రిన్సిపల్, లెక్చరర్లు శ్రమిస్తున్నారు. అధ్యపకుల నమ్మకాన్ని వమ్ముచేయకుండా చదువుపై దృష్టి పెట్టి ముందుకు సాగుతాం.

జీ.బాలమణి, బైపీసీ ఫస్ట్ ఇయర్

లెక్చరర్ల ప్రోత్సాహంతో..



ఇంటర్‌లో మంచి ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. మంచి మార్కులు సాధిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరేందుకు దోహదపడుతుంది. కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్లు బాగా పోత్సాహిస్తున్నారు.

మురళి, ఎంపీసీ ఫస్ట్ ఇయర్

ప్రత్యేక ప్రణాళికతో..



ప్రత్యేక ప్రణాళికతో ఇంటర్ విద్యార్థులకు స్టడీఅవర్స్ నిర్వహిస్తున్నాం. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేకంగా చదివిస్తున్నాం. నిత్యం ఒక లెక్చరర్‌ని నియమించి తరగతులు నిర్వహిస్తున్నాం. వంద శాతం ఫలితాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం.

అసద్ ఫారుక్ బహహెది, ప్రిన్సిపల్

న్యూస్ బాక్స్

మాజీ ఎంపీ పరామర్శ



పరామర్శిస్తున్న మాజీ ఎంపీ సురేష్ షెట్కార్

నారాయణఖేడ్: పట్టణానికి చెందిన నాయీబ్రాహ్మణ సంఘం నాయకుడు శ్రీనివాస్‌ను మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ గురువారం పరామర్శించారు. శ్రీనివాస్ తండ్రి సత్యనారాయణ ఇటీవల మరణించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు శంకరయ్యస్వామి, శ్రీనివాస్ షెట్కార్ ఉన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నారాయణఖేడ్: స్థానిక కాశీనాథ్ ఆలయంలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సంగారెడ్డి, నాయకులు మాణిక్‌రెడ్డి, పండరిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, గంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బసిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మదుసూధన్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రాంరెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి జైపాల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, సంగారెడ్డి, నర్సింహ్మారెడ్డి, గోపాల్‌రెడ్డి, సంజురెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజీవ్‌చౌక్ నుంచి బస్సులు నడపాలి

నారాయణఖేడ్: ఆర్టీసీ బస్సులను రాజీవ్‌చౌక్ నుంచి నడపాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ వెంకటేశం ఆర్టీసీ అధికారులను కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ..హైదరాబాద్ వెళ్లే బస్సులు రాజీవ్ చౌక్‌కు రావడంలేదన్నారు. శిథిలావస్థకు చేరిన మంగల్‌పేట్ బస్టాండ్‌ను పునఃరుద్ధరిస్తే తమకు అభ్యంతరం లేదన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం రాజీవ్‌చౌక్‌కు బస్సులు నడపాలని అన్నారు. ఈ విషయంపై డీఎంకు కూడా విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు.

పేదలకు దుస్తుల పంపిణీ



పేదలకు దుస్తులు అందిస్తున్న మునిగాల మాణిక్

నారాయణఖేడ్: నారాయణఖేడ్ పట్టణంలోని షిర్డీ సాయిబాబా దేవాలయ ఆవరణలో ఆర్య వైశ్య సంఘం జిల్లా కన్వీనర్ మునిగాల మాణిక్ ప్రభు ఆధ్వర్యంలో దివంగత మునిగాల పెంటయ్య, కిష్టయ్య దంపతుల స్మారకార్థం గురువారం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు ఏసురెడ్డి, వీరయ్య, రఘుపటేల్, మనోహర్, వీరేశంసేట్, కాశీనాథ్, కృష్ణమూర్తి, రాజుసేట్, జగదీశ్వర్‌రెడ్డి, శేఖర్, భూమయ్య, ముత్యం రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఎస్‌ఎంసీ సభ్యులతో సమావేశం



మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీనివాస్

మనూరు(నారాయణఖేడ్): మనూరు ఉన్నత పాఠశాలలో ఎస్‌ఎంసీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భగా ఎంఈఓ నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ..బడి బయట విద్యార్థులను తిరిగి రప్పించే బాధ్యత ఎస్‌ఎంసీలదే అని అన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించేలా చూడాలని సూచించారు.

లోకల్ వాయిస్

పాఠశాలకు నీటి వసతి కల్పించాలి



కంగ్టి(నారాయణఖేడ్): మండలంలోని రాసోల్ ప్రాథమిక పాఠశాలలో తాగునీటి వసతి లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీటి సదుపాయం లేక పాఠశాలలో నిర్మించిన మరుగుదొడ్లు సైతం నిరుపయోగంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలలో నీటి వసతి కల్పించాల్సిన అవసరం ఉంది.

మనోహర్, రాసోల్, కంగ్టి మండలం

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

12

మన నారాయణఖేడ్
సాక్షి సంగారెడ్డి
శుక్రవారం | జనవరి | 5 | 2018

వెండితెర



నారాయణఖేడ్:
షెట్కార్ సువర్ణ: ఖాకీ
11.30, 2.30,6.15, 9.15,
వెంకటేశ్వర : కేరాఫ్ సూర్య
11.30, 2.30,6.15, 9.15,
జోగిపేట :
వెంకటేశ్వర 70 ఎంఎం:
ఖాకీ
11.15, 2.15, 6.15, 9.15

న్యూస్ బాక్స్

కందుల కొనుగోళ్లపై అవగాహన

మనూరు(నారాయణఖేడ్): నాగల్‌గిద్ద మండలంలోని మావినెల్లి పంచాయతీలో కందుల కొనుగోళ్లపై గురువారం మహిళా సంఘాలకు అవగాహన కల్పించినట్లు ఇక్రిశాట్ స్టేట్ కోఆర్డినేటర్ విజయ్‌కుమార్ గురువారం తెలిపారు. నాగల్‌గిద్ద మండలంలోని మావినెల్లి, మనూరు మండలంలోని డోవూర్, రాయికోడ్‌లోని మహిళా సంఘాల సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి కొనుగోలు విధానం అవగాహన కల్పించామన్నారు. సమావేశంలో ఎపీఎం ఆర్‌డీ నాయకులు ఇస్మాయిల్, ఆయా గ్రామాల మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శివస్వాముల మాలధారణ

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలోని జమ్గి(కే) గ్రామ పంచాయతీ పరిధిలోని ఎంపల్లి శ్రీవీరాంజనేయ ఆలయ ఆవరణలో గురువారం శివస్వాములు మాలాధారణ చేశారు. ఆలయంలోని శ్రీకాశీవిశ్వనాథ విగ్రహానికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. కామారెడ్డి జిల్లాలోని కారేగాం, గోద్మేగాం, ఖంబాపూర్ గ్రామాలకు చెందిన స్వాములతో పాటు సిర్గాపూర్ మండలంలోని అంతర్‌గాం, కంగ్టి మండలంలోని జమ్గి, గాంధీనగర్, తడ్కల్ తదితర గ్రామాలకు చెందిన శివస్వాములు దీక్షలు చేపట్టారు. ఖంబాపూర్‌కు చెందిన గురునాథ్ స్వామి దీక్షాదారులకు మాలాధారణ చేయించారు.

కంటి అద్దాలు పంపిణీ

కల్హేర్(నారాయణఖేడ్): సిర్గాపూర్ కస్తూర్బా గాంధీ పాఠశాలలో పీహెచ్‌సీ డాక్టర్ అనిల్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం విద్యార్థినిలకు కంటి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు శ్యాం, పాఠశాల ప్రత్యేకాధికారిణి లలిత పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు

నారాయణఖేడ్: పట్టణంలోని మంగల్‌పేట్, సాయిబాబ కాలనీ, రాయిపల్లి రోడ్‌లో గురువారం పారిశుద్ధ్య నిర్వహణకు పలు కార్యక్రమాలు చేపట్టారు. మురుగు తొలగింపుతో పాటు, మంచినీటి ట్యాంకుల వద్ద లీకేజీలను మరమ్మతులు చేశారు. పారిశుద్ధ్య పనులను సర్పంచ్ నజీబ్, ఈఓ వాసంతి పర్యవేక్షించారు.



నెమలి అప్పగింత..

కల్హేర్(నారాయణఖేడ్): మండలంలోని మాసాన్‌పల్లికి చెందిన రమేశ్ కుక్కల బారి నుంచి ఓ యువకుడు బుధవారం రాత్రి నెమలిని రక్షించాడు. నెమలిని గురువారం ఎస్‌ఐ ఏడుకొండలుకు అందించారు. రమేష్‌ను పోలీసులు అభినందించారు.

ఉచిత వైద్య పరీక్షలు

కంగ్టి(నారాయణఖేడ్): ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నాన్ కమ్యూనికేటివ్ డిసిజెస్ పరీక్షల నిర్వహణ శిబిరం మండలంలోని తడ్కల్, కంగ్టి గ్రామాల్లో గురువారం ప్రారంభించినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంత్ తెలిపారు. 30 ఏళ్లకు పైబడిన వారందరికి వారి ఆధార్ గుర్తింపు సంఖ్య నమోదు చేసుకొని పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రక్త పరీక్షల్లో మధుమేహ పరీక్ష, రక్తపోటు, మహిళలకు రొమ్ము గడ్డలు, గర్భసంచి క్యాన్సర్ తదితర పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పాజిటివ్ ఉన్న రోగులకు ప్రభుత్వం రవాణా ఖర్చులు భరించి జిల్లాలోని సంగారెడ్డి, జహీరాబాద్, పటన్‌చెరులోని ఏరియా ఆసుపత్రుల్లో చికిత్స నిర్వహించనున్నట్లు తెలిపారు. కాగా గురువారం ఒక్క రోజులోనే 15 వందల మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మండలంలో దాదాపు 30వేల మందికి పరీక్షల నిర్వహణ ఈ నెలాఖరు వరకు పూర్తిచేయనున్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ గాలన్న, నర్సులు, హెల్త్ అసిస్టెంట్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

కల్హేర్(నారాయణఖేడ్): అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ కోసం గురువారం సిర్గాపూర్ పీహెచ్‌సీలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పీహెచ్‌సీ డాక్టర్ అనిల్‌రెడ్డి ఆధ్వర్యంలో గుండె, రక్తపోటు, పక్షవాతం, క్యాన్సర్, తదితర వ్యాధులను గుర్తించేందుకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ ఎండీ. షాహెద్, హెల్త్ అసిస్టెంట్ రాంచెందర్ పాల్గొన్నారు.

నాగధర్‌లో..

అసంక్రమిత వ్యాధులను గుర్తించేందుకు కల్హేర్ మండలం నాగధర్‌లో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పీహెచ్‌సీ సీహెచ్ఓ నారాయణ ఆధ్వర్యంలో గుండె, రక్తపోటు, బీపీ, షుగర్, పక్షవాతం, తదితర వ్యాధుల నిర్ధారించేదుకు గ్రామస్తులకు పరీక్షలు జరిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మేరి, ఏఎన్ఎం బాలమణి, ఇందుబాయి, శాంత పాల్గొన్నారు.



కల్హేర్: సిర్గాపూర్‌లో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



కంగ్టి: తడ్కల్‌లో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

విజయసాగర్ సేవలు మరువలేనివి

మనూరు(నారాయణఖేడ్): దివంగత ఉపాధ్యాయుడు విజయ్ సాగర్ విద్యార్థులకి చేసిన సేవలు మరువలేనివని ఖేడ్ ఎంపీపీ డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం మనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలో విజయసాగర్ రెండో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు లయన్స్ క్లబ్ అధ్వర్యంలో నోట్ పుస్తకాలు, పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగారం శ్రీనివాస్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మారుతి రెడ్డి, నాయకులు గంగారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకన్నసాగర్ ఉపాధ్యాయులు సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



విజయ్ సాగర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఖేడ్ ఎంపీపీ సంజీవరెడ్డి

Zone Guide

8 నుంచి క్రికెట్ టోర్నీ

నారాయణఖేడ్: నారాయణఖేడ్ పట్టణంలో ఈనెల 8వ తేదీ నుంచి 13వ తేదీవరకు శివరావుషెట్కార్ మెమోరియల్ క్రికెట్ టోర్నీని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, ఖేడ్ కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు బి.హన్మంతు తెలిపారు. ఆసక్తిగల జట్లు ఈనెల 6వ తేదీ సాయంత్రం 5గంటల లోగా లక్ష్మి ఫోటో స్టూడియోలో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. గెలుపొందిన జట్లకు 13వ తేదీన బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. వివరాలకు 9440880850, 9491448250, 9440498217 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

ఎంఈఓ సమీక్ష



మాట్లాడుతున్న ఎంఈఓ మల్లేశం

కంగ్టి(నారాయణఖేడ్): గురువారం మండల మానవ వనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్లు, సభ్యులతో మండల విద్యాధికారి మల్లేశం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, పాఠశాలలకు మంజూరైన నిధులపై యాజమాన్యాలకు అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



ప్రశాంత్
అంశం : వైద్య పరీక్షలు
వైద్యాధికారి, కంగ్టి

కంగ్టి(నారాయణఖేడ్):

ప్రశ్న: మండలంలో ఉచిత రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారా?
జవాబు: ప్రస్తుతం తడ్కల్, కంగ్టి గ్రామాల్లో గురువారం నుంచి ప్రారంభించాం. త్వరలో అన్ని గ్రామాల్లో నిర్వహిస్తాం.
ప్రశ్న: మండలంలోని అన్ని గ్రామాల్లో కలిసి ఎంత మందికి రక్త పరీక్షలు నిర్వహించనున్నారు?
జవాబు: 30 ఏళ్ల పైబడిన వారందరికి రక్త పరీక్షలు నిర్వహించి రిపోర్టులు ఇవ్వనున్నాం. మండలంలో దాదాపు 30,500ల మందికి రక్త పరీక్షలు చేస్తాం.
ప్రశ్న: రక్త పరీక్షలతో పాటు ఇంకా ఏఏ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారు?
జవాబు: రక్తపోటు, మధుమేహంతో పాటు మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భసంచి క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తాం.
ప్రశ్న: పరీక్షల్లో రోగులకు పాజిటివ్ రిపోర్ట్ వస్తే చికిత్సలు నిర్వహిస్తారా?
జవాబు: పరీక్షల్లో పాజిటివ్‌గా తేలితే జిల్లా కేంద్రం సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తాం.
ప్రశ్న: ఎప్పటి వరకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నారు?
జవాబు: ఈ నెల చివరి వరకు పరీక్షలు నిర్వహించి వ్యాధిగ్రస్తులను గుర్తిస్తాం.
ప్రశ్న: ఈ పరీక్షల ఉద్దేశం ఏమిటి?
జవాబు: గ్రామీణ ప్రాంతంలో నిరక్షరాస్యులైన ప్రజలకు షుగర్, బీపీల గురించి తెలయక పోవడంతో చికిత్సకు దూరంగా ఉంటున్నారు. వారిని గుర్తించి సంచార వైద్య సేవలు (104) వారికి చికిత్సల నిమిత్తం ఆదేశించడం జరుగుతుంది.

హలో సాక్షి..

పటాన్‌చెరు :	9550408956
పటాన్‌చెరుటౌన్:	7207725678
జిన్నారం:	9966540811
రామచంద్రాపురం:	9348222999

సాక్షి
సంగారెడ్డి
శుక్రవారం | జనవరి | 5 | 2018
మన పటాన్‌చెరు





పటాన్‌చెరు:బీరంగూడ గ్రామ పరిధిలో సాయిభగవాన్ కాలనీ వెళ్లేదారిలో నిత్యం డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతోంది. దాంతో ఆ రోడ్డుపై మురుగు గుంతలు ఏర్పడ్డాయి. రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9550408956

నత్తనడకన తెల్లాపూర్ రోడ్డు

- ముందుకు సాగని పనులు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు, ప్రజలు



మరో వాహనానికి సైడ్ ఇస్తూ రోడ్డు పక్కకి ఒరిగిన లారీ (ఫైల్)

రామచంద్రాపురం(పటాన్‌చెరు): మండల పరిధిలోని తెల్లాపూర్ నుంచి కొల్లూరుకు వెళ్లే మార్గం ప్రమాదకరంగా మారింది. గతేడాదిగా తెల్లాపూర్ నుంచి కొల్లూరు వరకు రేడియల్ రోడ్డు పనులు జరుగుతున్నాయి. అవి నత్తనడక సాగడంతో ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రధానంగా కొన్ని కారణాల వల్ల రోడ్డు పనులు నెమ్మదిగా నడుస్తున్నాయి. తెల్లాపూర్ నుంచి ఉస్మాన్‌నగర్ వరకు రోడ్డు అస్తవ్యస్తంగా తయారైంది. పంట పొలాలను ఆనుకుని రోడ్డు పనులు జరుగుతున్నాయి. కాని భారీ వాహనాలు వచ్చినప్పుడు రెండు వాహనాలు ఒకేసారి పో వాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ కారణంగా కార్లు, భారీ వాహనాలు పంట పొలాల్లో కూరుకుపోవాల్సిన పరిస్థితి నెలకొంది. గత కొన్ని నెలలుగా ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులకు గ్రామస్తులు మొర పెట్టుకుంటున్న పట్టించుకున్న పాపాన పోవడంలేదు. దీంతో లారీలు టిప్పర్లు ప్రమాదాల బారిన పడుతున్నాయి. గుంతల్లో వాహనాలు ఇరుక్కొని ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ మార్గం నుంచి వెళ్లాలంటేనే ప్రజలు భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. సదరు రోడ్డు నిర్మించే కాంట్రాక్టర్లు ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లోనైనా కనీసం హెచ్చరిక బోర్డులు పెట్టకపోవడం బాధాకరం. మరీ అనుకొని ప్రాణ నష్టం జరిగితే ఎవరూ బాధ్యత వహిస్తారో చెప్పాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు పనులు నత్తనడకన సాగినా కనీసం హెచ్చరిక బోర్డులైనా ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలంటున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



తాము నిత్యం ఆ మార్గం నుంచే రాకపోకలు సాగిస్తుంటాం. రాత్రిళ్లు రావాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఎప్పుడు ఏమి జరుగుతుందోనని ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

–రమేశ్, రామచంద్రాపురం

త్వరగా పూర్తి చేయాలి



రోడ్డు పనులు త్వరలో పూర్తి చేయడం వల్ల ప్రజలకు ఎంతగానో ఉపయోగంగా ఉంటుంది. తాము ఎక్కువగా మార్గం నుంచే ప్రయాణం చేస్తున్నాం. తెల్లాపూర్ నుంచి ఉస్మాన్‌నగర్ వరకు వెళ్లే రోడ్డు ప్రమాదకరంగా ఉంది. ఏదైనా భారీ వాహనం వచ్చినప్పుడు దానికి సైడ్ ఇవ్వాలంటేనే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

–పాషా, ఎంఐజీ

న్యూస్ బాక్స్

దశాబ్ది ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ




జిన్నారం(పటాన్‌చెరు): ఈనెల 7నహైదరాబాద్‌లో జరుగనున్న తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఉద్యోగుల సంఘం జల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం జిన్నారంమండలంలోని కొడకంచి గ్రామంలో దశాబ్ది ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలకు ఉద్యోగులు, కార్మికులతో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

కేటీఆర్‌ను కలిసిన వెంకటేశంగౌడ్



జిన్నారం(పటాన్‌చెరు):టీఆర్ఎస్ జిల్లా యువత అధ్యక్షులు వెంకటేశంగౌడ్ గురువారం రాష్ట్ర మంత్రి కేటీఆర్‌ను కలిశారు. ఎమ్మెల్సీ శంభీర్‌రాజు, వెంకటేశంగౌడ్‌లు కేటీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.

ఘనంగా జన్మదిన వేడుకలు



పటాన్‌చెరు టౌన్:అమీన్‌పూర్ మండల పరిధిలోని పటేల్‌గూడకి చెందిన టీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు జయ నవీన్ ఆధ్వర్యంలో గురువారం రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, టీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కృష్ణ, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు వెంకటేశం గౌడ్,శివ,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

రైతు సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం



సర్పంచ్‌కు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

రామచంద్రపురం(పటాన్‌చెరు):దేశంలో ఎక్కడలేని విధంగా రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ వి.భూపాల్ రెడ్డిలు అన్నారు. గురువారం హాసీల్దార్ కార్యాలయంలో ఉస్మాన్‌నగర్ గ్రామంలో అసైన్డ్ భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. అందులో భాగంగా మండల పరిధిలోని ఉస్మాన్‌నగర్‌లో ప్రభుత్వం ఐటీ పార్కును అభివృద్ధి పరుస్తుందని వివరించారు. అందులో భాగంగా అసైన్డ్ భూములను ప్రభుత్వం రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసి ఎకరానికి రూ.45లక్షలు నష్టపరిహారాన్ని అందిస్తుందని తెలిపారు. గత పాలకులు ప్రభుత్వ అవసరాల కోసం పట్టాభూములను సైతం లాక్కొని నామమాత్ర ధరలను ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల మనిషి అని, దేశంలో ఎక్కడ లేని విధంగా అసైన్డ్ భూముల రైతులకు కూడా పరిహారం ఇస్తున్నారన్నారు. 68మంది రైతుల నుంచి భూములను తీసుకుంటున్నట్లు తెలిపారు. వారికి ప్రభుత్వం రూ.22.50కోట్లు పరిహారం అందజేస్తామన్నారు.

మంత్రి హరీశ్ కార్యక్రమంలో పాల్గొనాలి

ఎమ్మెల్సీ వెన్నవరం భూపాల్‌రెడ్డి
ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తదితరులు

రామచంద్రపురం(పటాన్‌చెరు):భారతినగర్ డివిజన్‌లో రూ.10కోట్లతో చేస్తున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవానికి శనివారం నీటిపారుదల శాఖా మంత్రి హరీశ్‌రావు ముఖ్యఅతిథిగా వస్తున్నారని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ వెన్నవరం భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిలు అన్నారు. గురువారం ఎల్ఐజీ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. జీహెచ్ఎంసీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అంచలంచెలుగా నెరవేర్చామన్నారు. చాలామంది తాగునీటి సమస్యను ప్రధానంగా ప్రస్తావించారని గుర్తుచేశారు. దీనిని మంత్రి హరీశ్‌రావు, ముఖ్యమంత్రి కేసీఆర్‌ల దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే పటాన్‌చెరువు, రామచంద్రపురంకు కలిపి నీటి సమస్య పరిష్కారం కోసం రూ.120కోట్లు మంజూరు చేశారన్నారు. ఇప్పటికే రిజర్వాయర్ ట్యాంక్‌లను నిర్మించామని, అందులో ఒకటిరెండు త్వరలో పూర్తికానున్నాయని వారు తెలిపారు. దీంతో శాశ్వత తాగునీటి సమస్య తీరుతుందని వివరించారు. శనివారం సుమారు రూ.10కోట్లతో ఎంఐజీ, ఎల్ఐజీ, అన్నమయ్య ఎన్‌క్లేవ్, మార్క్స్‌సొసైటీ , బొంబాయికాలనీ, ఇక్రిశాట్‌పెన్సింగ్ కాలనీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హరీశ్‌రావు, నగర మేయర్ బొంతు రామ్మోహన్, ఎంపీలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వస్తున్నట్టు తెలిపారు.

లోకల్ వాయిస్

బస్సులు లేక ఇబ్బందులు



రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం, బీహెచ్ఈఎల్ మీదుగా ఆర్టీసీ బస్సులు ఎక్కువ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. ఉదయం, సాయంత్రం వేళల్లో ఉద్యోగులు, విద్యార్థులకు సరిపడా బస్సు సర్వీసులను నడపడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారు. గతంలో అనేమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి అదనపు బస్సు సర్వీసులను నడపాలి.

–మల్లేశ్, స్థానికుడు



వెండితెర



ఒక్క క్షణం:
రుక్మిణి 70ఎం.ఎం
(పటాన్‌చెరు)
11.15, 2.15, 6.15, 9.15
ఎంసీఏ మిడిల్ క్లాస్అబ్బాయి:
ఎస్వీ సినీ స్క్వేర్
11.00,2.00,6.00,9.00
ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి:
సంగీత(రామచంద్రాపురం)
హలో:
జ్యోతి 70ఎం.ఎం.
ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి :
జ్యోతి(బొల్లారం)
11.00,2.00,6.00,9.00



రెండు వారాలుగా వృథా

పటాన్‌చెరు టౌన్:మండల పరిధిలోని ముత్తంగి రింగ్ రోడ్డు సమీపంలో మంజీరా నీరు వృథాగా పోతోంది. ఓఆర్ఆర్ సమీపంలో పైపులైన్ పగిలి రెండు వారాలు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే లేడు.నగరవాసుల దాహార్తి తీర్చే నీరు రోడ్డు పాలవుతోందని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

న్యూస్ బాక్స్

శంభీపూర్ రాజును కలిసిన నవీన్



పటాన్‌చెరు:రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును టీఆర్ఎస్వీ అమీన్‌పూర్ మండల అధ్యక్షుడు జాయ నవీన్ గురువారం కలిసి వచ్చారు. ఆయన జన్మదిన సంబరాల్లో నవీన్ పాల్గొన్నారు. నవీన్ ఆయనను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుబబూకాంక్షలు తెలిపారు. నవీన్ మాట్లాడుతూ తమకు రాజు స్ఫూర్తినిచ్చే నాయకుడని తెలిపారు.

అక్రమంగా కుంట పూడ్చివేత

జిన్నారం(పటాన్‌చెరు):జిన్నారం మండలంలోని బొల్లారంగ్రామంలో గల బాలాజీనగర్‌లోని మోత్కూల కుంటను అక్కమార్కులు పూడ్చివేస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు గత కొంత కాలంగా కుంటలోని ఓపక్క నుంచి వ్యర్థఘన పదార్థాలను నీటి ట్యాంకర్‌లతో తెచ్చి పారబోస్తున్నారు. గురువారం టీఆర్ఎస్ మండల అధ్యక్షులు హన్మంత్‌రెడ్డి స్థానికంగాఉన్న ప్రజలతో కలిసి ట్యాంకర్‌ను అడ్డుకున్నారు. పోలీసులకు సమాచారాన్ని అందించారు. దీంతో సంఘటనా స్థలానికి బొల్లారం ఎస్ఐ సాయిరాం చేరుకున్నారు. ట్యాంకర్‌కు గల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాల యాజమాన్యం రూపొందించిన నూతన ఏడాది క్యాలెండర్‌ను గురువారం సర్పంచ్ రోజారాణి ఆవిష్కరించారు. కరస్పాండెంట్ సుక్రుత్‌కుమార్, ప్రిన్సిపాల్‌తో పాటు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాయిబాబా దేవాలయంలో..

బొల్లారంలోని సాయిబాబ దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆలయ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి ఆవిష్కరించారు.

అభివృద్ధికి సహకరించాలి: ఎమ్మెల్యే



టీఎస్ఐఐసీ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పటాన్‌చెరు:పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి టీఎస్ఐఐసీ(తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్) అధికారులకు సూచించారు. పట్టణంలోని ప్రధాన టీఎస్ఐఐసీ రోడ్ల అభివృద్ధికి సహకరించాలన్నారు. గురువారం ఆయన తన నివాసంలో వారితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పాశమైలారంలోని ఇండస్ట్రియల్ పార్కులోని ఖాళీ స్థలాల్లో ప్రజాఉపయోగానికి వాటిని వాడుకోవాలన్నారు. పట్టణంలోని ఇండస్ట్రియల్ ప్రాంతంలో తొమ్మిది చెరువులు ఉన్నాయని వాటిని అభివృద్ధి చేయాలన్నారు. ముఖ్యంగా అంబేద్కర్ కాలనీ నుంచి థియేటర్ వరకు నిర్మాణంలో ఉన్న రోడ్డుకు డివైడర్ ఏర్పాటు చేయాలని, విద్యుత్ దీపాలతో అలంకరణకు సహకరించాలన్నార4.

ఎస్సీ కార్పొరేషన్ నుంచి రూ.50 లక్షలు

పటాన్‌చెరు మండలానికి ఎస్సీ కార్పొరేషన్ కింద రూ.50 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. లబ్ధిదారులకు ఆ మొత్తం రుణాలు మంజూరయ్యాయని వివరించారు. అలాగే బీసీ కార్పోరేషన్ కింద రూ.పది లక్షల యూనిట్లు మంజూరయ్యాయన్నారు. గురువారం స్థానిక ఎంపీపీ కార్యాలయంలో లబ్ధిదారుడు దుర్గయ్యకు కారు అందించారు. ఇందులో ఎంపీపీ శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.

దర్గాను సందర్శించిన ఎమ్మెల్యే

పటాన్‌చెరు పట్టణంలోని దర్గాను ఎమ్మెల్యే సందర్శించారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అక్కడ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుష్పనగేశ్‌యాదవ్ కూడ పాల్గొన్నారు.

కృష్ణకుమార్‌కు అభినందనలు

నారాయణ ఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందిన కృష్ణకుమార్‌ను ఎమ్మెల్యే అభినందించారు. గురువారం రాష్ట్ర లెక్చరర్ల సంఘం ప్రతినిధులు ఆయనను పటాన్‌చెరులో కలుసుకున్నారు. కృష్ణకుమార్ మాట్లాడుతూ తనకు ప్రిన్సిపాల్‌గా పదోన్నతి వచ్చిందన్నారు. అలాగే తాను రాష్ట్ర ప్రిన్సిపాళ్ల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు తెలిపారు. పటాన్‌చెరు ప్రభుత్వ కళాశాలలో పని చేసిన కృష్ణకుమార్ ఎంతో గొప్పగా ఎదిగారని ఎమ్మెల్యే గుర్తు చేశారు.

'కాంగ్రెస్‌తోనే అభివృద్ధి'



బీరంగూడలో ద్విచక్ర వాహనా ల ర్యాలీ

పటాన్‌చెరు:రానున్న రోజుల్లో పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగువేయడం ఖాయమని కాంగ్రెస్ నాయకుడు,జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కాట శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం కొందరు యువత కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. అంతుకుముందు వారు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. బీరంగూడ గుట్ట కమాన్ చౌరస్తాలో నిర్వహించిన సభలో శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కారణంగానే తెలంగాణ వచ్చిందన్న విషయాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలదేనన్నారు. ఆ విషయాన్ని ప్రజల్లోకి తీసుకవెళ్లలేకపోవడంతోనే కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి రాలేదన్నారు. మతతత్వ బీజేపీని, ప్రాంతీయ పార్టీలను ప్రజలు దూరం పెడుతున్నారని గుర్తు చేశారు. పటాన్‌చెరులో కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తామన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్‌తోనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయన్నారు. నియోజకవర్గం పరిధిలో ఎంతో మంది కాంగ్రెస్‌లో త్వరలో చేరనున్నారని తెలిపారు. ప్రజల కష్టసుఖాలు తెలుసుకుని వారికి అందుబాటులో ఉండే నాయకులకు వారి ఆశీర్వాదాలు ఉంటాయన్నారు. ప్రజా బలం ఉన్న నాయకులకు ప్రజలు ఆదరిస్తారని తెలిపారు. అధికారం కోసం ప్రజలకు దూరమయ్యే నాయకులను ప్రజలు దూరం చేస్తారని వివరించారు. స్వార్థం కోసం ప్రజలకు దూరం కావడం మంచిది కాదని హితవు పలికారు కాంగ్రెస్ నాయకులు సుధాకర్‌యాదవ్, ప్రశాంతి ప్రసాద్, స్రవంతి రాజ మల్లేష్‌లున్నారు.

Zone Guide

ఆస్పత్రి సమాచారం

పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం డాక్టర్ కిరణ్‌కుమార్ విధులు నిర్వర్తించనున్నారు.ఉదయం 9 నుండి శనివారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటారు.రోగులు సద్వినియోగం చేసుకోవాలి.

విద్యార్థినికి ఆర్థిక సహాయం



రామచంద్రపురం(పటాన్‌చెరు):బెల్‌టౌన్‌షిప్ లోని జ్యోతివిద్యాలయలో చదువుతున్న పేద విద్యార్థిని కె.శ్రావ్యకు ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి రూ.22వేల ఆర్థిక సహాయాన్ని గురువారం అందించారు.

పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం తగదు

రామచంద్రపురం(పటాన్‌చెరు):పారిశుద్ధ్య విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్ తొంట అంజయ్యయాదవ్ అన్నారు. గురువారం శ్రీనివాస్‌నగర్ కాలనీలో మార్కెట్‌వద్ద స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా కాలనీ ప్రదేశాల్లో మల విసర్జన చేసే ప్రదేశాలలో రంగవల్లి ముగ్గులు వేశారు. శానిటేషన్ సిబ్బంది ప్రవీణ్, కృష్ణ, శ్యామ్, చంద్రకళ, తదితరులు ఉన్నారు.

ఇంటర్వ్యూ



అంశం :విద్యుత్ సమస్యలు
హరిసింగ్
ఏఈ, పటాన్‌చెరు రూరల్

పటాన్‌చెరు:

ప్రశ్న: అమీన్‌పూర్ పంచాయతీ పరిధిలో తరచూ విద్యుత్ అంతరాయాలు ఎందుకు కలుగుతున్నాయి.?

జవాబు: ఇటీవల కొన్ని చోట్ల లోడ్ ఎక్కువ కావడంతో ఆ సమస్య వస్తోంది. విద్యుత్ సిబ్బంది వాటిని గుర్తించి సమస్యలను పరిషరిస్తున్నారు.

ప్రశ్న:లింగమయ్యకాలనీ, టైలర్స్ కాలనీ, మోడీ హోమ్స్ ప్రాంతంలో విద్యుత్ అంతరాయ సమస్యలు వస్తున్నాయి?

జవాబు: అక్కడ ట్రాన్స్‌ఫార్మర్లలో సమస్యలు రావడంతో అంతరాయం ఏర్పడింది. వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిసున్నాం. విద్యుత్ వినియోగం పెరగడంతో లోడ్ ఎక్కువై ట్రాన్స్‌ఫార్మర్లలో ఆ ప్రాంతంలో సమస్య వచ్చిందని గుర్తించాం.

ప్రశ్న: లోడ్ ఎక్కువ కావడానికి గల కారణాలు ఏమిటీ, ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలు ఎందుకు వస్తున్నాయి?

జవాబు: అమీన్‌పూర్, కిష్టారెడ్డిపేట పంచాయతీల్లో కొత్తగా కాలనీలు, ఆవాస ప్రాంతాలు పెరుగుతున్నాయి. ఉదయం పూట గీజర్లు ఇతర ఎలక్ట్రానిక్ వాడకం పెరిగినప్పుడు ఆ సమస్య వస్తోందని భావిస్తున్నాం.

ప్రశ్న: కొత్తగా ఎన్ని చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయనున్నారు.సమస్య పరిష్కారానికి చర్యలు ఏం తీసుకుంటున్నారు?

జవాబు: అమీన్‌పూర్, కిష్టారెడ్డిపేట పంచాయతీల పరిధిలోని కనెక్షన్లకు మూడు వందల యాంప్స్ విద్యుత్ అవసరమని భావించాం. అనుహ్యంగా ఈ ప్రాంతం పరిధిలో విద్యుత్ వాడకం పెరిగింది. ఒక్కొసారి 450 యాంప్స్ వరకు వెళ్తోంది. అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేశాం. కొత్తగా మరో పది ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయనున్నాం.

ప్రశ్న: శాశ్వత పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

జవాబు: గతంలో పోల్చితే ఇప్పుడు విద్యుత్ సమస్యలు బాగా తగ్గాయి. నాణ్య మైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నాం. అలాగే పటేల్‌గూడలో సబ్‌స్టేషన్ నిర్మాణం కొనసాగుతోంది.

హలో సాక్షి..
సంగారెడ్డి టౌన్: 9985489901,
సంగారెడ్డి రూరల్ 7702108156
సంగారెడ్డి అర్బన్: 9573701997
సంగారెడ్డి జోన్: 8501925249
సదాశిపేట:9705347294
సదాశిపేట రూరల్: 9346469540
కొండాపూర్: 9989326068
హత్నూర: 9966910336
సంగారెడ్డి క్రైం 9493537021





సంగారెడ్డి రూరల్ :ఇస్మాయిల్‌పేట నుంచి ఆరూట్లకు వెళ్లే ప్రధాన రహదారి నాసిరకంగా నిర్మించడంతో కోతకు గురైంది. దీంతో నిత్యం ఆ దారి గుండా రాకపోకలు సాగించే వాహనాదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న ప్రమాదం పొంచి ఉంది. అధికారులు స్పందించాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 8501925249

ప్రతిష్టాత్మకంగా 'స్వచ్ఛ సర్వేక్షణ్'

- వందలోపు పాయింట్ల సాధనకు మున్సిపల్ యంత్రాంగం చర్యలు
- ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

సదాశివపేట(సంగారెడ్డి): మహిళల ఆత్మ గౌరవానికి భంగం కలుగకూడదని, బహిరంగ మల, మూత్ర విసర్జనతో వ్యాధుల ప్రబలి ప్రజలు ఆనారోగ్యానికి గురవుతుండడంతో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్‌కు శ్రీకారం చుట్టింది. మూడేళ్ల కితం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు ప్రారంభించింది. వందశాతం నిర్మించుకునేలా ప్రజలను చైతన్యపర్చడం కోసం ఐకేపీ సభ్యులు, విద్యార్థులతో అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించింది.దీంతో ప్రజల్లో గణనీయమైన మార్పు రావడంతో మున్సిపాల్టీలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్ 2018 కార్యక్రమాన్ని మున్సిపల్ యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ పురస్కారం అందుకునేందుకు మున్సిపల్ అధికారులు పకడ్బందీ చర్యలుతీసుకుంటున్నారు. ఈ కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటిలు పోటి పడుతుండడంతో ఎలాగైనా 99 పాయింట్లు సాధించాలనే లక్ష్యంతో అధికారులు, సిబ్బంది పని చేస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో తాము పెట్టుకున్న లక్ష్యం సాధించేందుకు పాలకవర్గంతో పాటు మేధావుల సలహాలు తీసుకుంటున్నారు. ఎక్కడ ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టడం పట్టణంలో ప్రధాన రహదారిలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. పట్టణంలోని 23వ వార్డుల పరిధిలోని అన్ని కాలనీల్లో చెత్తను రోడ్ల వెంట వేయకుండా ప్రజలకు అధికారులు ఎప్పటికప్పుడు చైతన్యం కలిగిస్తున్నారు.



ఇంటింటా చెత్త సేకరిస్తున్న సిబ్బంది

పురస్కారానికి ఎంపిక ఇలా..

స్వచ్ఛసర్వేక్షణ్‌లో పాయింట్లు సాధించాలంటే ప్రజలే కీలకం. సర్వేలో మొత్తం నాలుగువేల మార్కులు ఉంటాయి. జనవరి 4 తరువాత ఢిల్లీ నుంచి ముగ్గురు అధికారులు మున్సిపాలిటీలకు వస్తారు. పట్టణంలోని ఏదోక ప్రాంతానికి వెళ్లి అక్కడి ప్రజ లను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టి నోట్ చేసుకుంటారు. ఆ సమయంలో ప్రజలు ఇచ్చిన సమధానాల ఆధారంగా 1400 మార్కులు వస్తాయి.

ప్రజలు చేయాల్సిన పనులు

మున్సిపల్ స్వచ్ఛ యాప్‌ను ప్లే స్టోర్ నుంచి తమ మొబైల్ ఫోన్లలోకి డౌన్ లోడ్ చేసుకొవాలి. దీని ద్వారా 175 పాయింట్లు వస్తాయి. కేంద్ర ప్రభుత్వం అధికారులు కాలనీల్లోకి వచ్చి ప్రజలకు ఆరు ప్రశ్నలు వేస్తారు, పట్టణంలోని రోడ్లపై ప్రజలు చెత్త వేయకుండా మున్సిపల్ ట్రాక్టర్లు, ఆటోల్లోనే వేయాలి. తమ చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి.స్వచ్ఛ సర్వేక్షణ్ కోసం అధికారులు తీసుకుంటున్న చర్యలు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలి.

ప్రణాళికతో ముందడుగు..



మున్సిపల్ పరిధిలోని 23 వార్డుల పరిధిలో 8500 వందల వరకు గృహాలు ఉన్నాయి. గత డిసెంబర్ నాటికి అనుకున్న లక్ష్యం సాధించాం. ప్రతి వార్డులో స్వచ్ఛ సర్వేక్షణ్ గురించి అవగాహన కల్పించి ఇంటి పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించాం. స్వచ్ఛ సర్వేక్షణ్‌ప్రతిష్టాత్మక పురస్కరం సాధించేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం.

–ఇస్వాక్‌ఆబ్‌ఖాన్, కమిషనర్

న్యూస్ బాక్స్

ప్రారంభమైన శివదీక్షలు



హత్నూర(సంగారెడ్డి): మండల కేంద్రమైన హత్నూర శివారులో గురువారం శివదీక్షలను ప్రారంభించారు. గురుస్వాములు ఆంజనేయులు , కృష్ణల ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుంచి దీక్ష స్వీకరించడానికి వచ్చిన శివభక్తులను మాలధరణ చేశారు. దౌల్తాబాద్, వడ్డేపల్లి, మాల్కాపూర్, పెద్దంపేట, పన్యాల, మాధుర, సిరిపుర, దౌలపూర్ తదితర గ్రామాలకు చెందిన సుమారు 60 మంది శివభక్తులు మాలధరణ స్వీకరించారు. కార్యక్రమంలో గురుస్వాములు శివశంకర్, శంకర్, మల్లేశం, నాగరాజు, రామాస్వామి, కందితో పాటు పలువురు పాల్గొన్నారు.

నేటినుంచి గ్రామాల్లో సర్వే

కొండాపూర్(సంగారెడ్డి):మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం నుంచి 25వ తేదీ వరకు సర్వేలు నిర్వహించనున్నట్లు సీహెచ్‌ఓ విజయ్‌కుమార్ తెలిపారు.గురువారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఆవరణలో ఏఎన్‌ఎమ్‌లకు సర్వేపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ సర్వేలో భాగంగా 30 ఏళ్ల వయసు పైబడిన వారు వ్యాధుల పట్ల అవగాహన లేకపోవడంతో అనేక రోగాలకు గురై అకస్మికంగా మృతి చెందుతున్నారన్నారు.ఇందులో భాగంగా వైద్య బృందం 4 గ్రూపులుగా విడిపోయి గ్రామాల్లోని ప్రధాన వీధుల వద్ద క్యాంపు నిర్వహించి వారికి క్యాన్సర్, బీపీ, షుగర్ వంటి పరీక్షలను నిర్వహించాలన్నారు.వ్యాధి ఉందని నిర్ధారణకు వచ్చిన తరువాత చికిత్సను అందించనున్నట్లు తెలిపారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

కాలనీల్లో టీమాస్ సభ్యుల పర్యటన

సంగారెడ్డి జోన్:మున్సిపల్ పరిధిలోని పలు కాలనీల్లో ఏర్పడిన చెత్త సేకరణ, డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించాలని టీమాస్ పట్టణ చైర్మన్ మల్లయ్య డిమాండ్ చేశారు. రెండు రోజులుగా పట్టణంలోని బాబనగర్, నలందనగర్, కట్టకొమ్ము, నేతాజీ నగర్, రామచంద్రారెడ్డి కాలనీల్లో టీమాస్ ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ రామచంద్రారెడ్డి కాలనీలో రెండు నెలలుగా ఇతర ప్రాంతాల నుంచి సేకరించిన చెత్తను తెచ్చి పారబోస్తూ తగలబెడుతున్నారన్నారు. దీంతో పొగ వ్యాప్తి చెంది ఊపిరి పీల్చుకోవడం కష్టంగా మారి చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎల్‌బీ నగర్‌లో బోర్లు ఉన్న విద్యుత్ కలెక్షన్‌లు లేదని సీసీ రోడ్లు, ఆసరా పెన్షన్‌లు అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మెరుగ్గైన వైద్య సేవలందించాలి

సంగారెడ్డి రూరల్:కంది ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌళికసదుపాయాలు కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించాలని టీమాస్ స్టీరింగ్ కమిటీ సభ్యులు జయరాజు డిమాండ్ చేశారు. గురువారం కంది ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలో 17 గ్రామాలతో పాటు 65వ నెంబర్ జాతీయ రహదారిపై ప్రమాదాలు చోటుచేసుకుంటే ప్రథమ చికిత్సకు ఇక్కడికి వస్తుంటారన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో రోగులకు సరిపడ పడకలను ఏర్పాటు చేయడంతో పాటు 24 గంటల పాటు సేవలు అందించేలా వైద్యులను, సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. టీమాస్ నాయకులు సాయిలు, ఉమారాణి, మంగమ్మ, భరతమ్మ , అనసూయ తదితరులు పాల్గొన్నారు.



వైద్య సేవలపై ఆరా తీస్తున్న టీమాస్ సభ్యులు

ఫసల్‌వాడిలో ..

మంజీర పరివాహక ప్రాంతానికి కూతవేటు దూరంలో ఉన్న తాగటానికి చుక్క నీరు కూడా రావడం లేదని టీమాస్ జిల్లా నాయకులు సాయిలు ఆరోపించారు. ఫసల్ వాదిలో టీమాస్ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. నాయకులు నగేష్,రమేష్, సీతారాంనాయక్ ఉన్నారు.

లోకల్ వాయిస్

దోమలను నియంత్రించాలి



సంగారెడ్డి టౌన్:ఇప్పటికే పట్టణ ప్రజలు ఆరోగ్య సమస్యలతో సతమతమవుతుండగా దోమల బెడద తీవ్రమైంది. మరిన్ని రోగాలు వచ్చే అవకాశం ఉంది. మలేరియా, డెంగ్యూ వ్యాధి లక్షణాలు రెండు నెలల క్రితం బయటపడినందున సంబం.దిత శాఖ అధికారులు ఫాగింగ్, స్ప్రే చేయాలి.

–శ్రీధర్, స్థానికుడు

మన సంగారెడ్డి
సాక్షి సంగారెడ్డి
శుక్రవారం | జనవరి | 5 | 2018

వెండితెర



ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి:
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
2 కంట్రీస్
నటరాజ్ 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00
హలో: సితార
ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి:
జ్యోతి 70ఎం.ఎం.
(సదాశివపేట) 11.15, 2.15,
6.15, 9.15

న్యూస్ బాక్స్

రోడ్లపై కేజ్‌వీల్స్ నడపొద్దు

ఎస్‌ఐ రాజేశ్‌నాయక్



హత్నూర(సంగారెడ్డి) : రోడ్లపై కేజ్‌వీల్‌లతో ట్రాక్టర్లను నడిపిస్తే రూ.5 వేల జరిమానతో పాటు కేసులు నమోదు చేస్తామని ఎస్‌ఐ రాజేశ్‌నాయక్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ బీటీ రోడ్లపై కేజ్‌వీల్‌తో ట్రాక్టర్లు నడువడం వల్ల రోడ్డు ధ్వంసమై గుంతలు ఏర్పడతాయన్నారు. రూ.కోట్లు వెచ్చించి నూతనంగా రోడ్డు వేస్తున్నప్పటికి కేజీ వీల్‌తో ట్రాక్టర్‌ను రోడ్డుపై నడపడంతో ధ్వంసమవుతున్నాయని ఎస్‌ఐ తెలిపారు.

ఘనంగా పడిపూజ



సంగారెడ్డి టౌన్: పట్టణంలోని బైపాస్ రోడ్డు పరిధిలోని షిర్డీ సాయిబాబా దేవాలయంలో భక్తుడు వీరేందర్ ఆధ్వర్యంలో అయ్యప్ప పడి పూజ ఘనంగా నిర్వహించారు. శ్రీశైలంగౌడ్ గురుస్వామి పర్యవేక్షించారు. అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహానికి అభిషేకం నిర్వహించిన అనంతరం పడి వెలిగించారు. అయ్యప్ప స్వాముల శరణుఘోషలు , ప్రత్యేక భజనలు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రకాశ్ గురుస్వామి, సతీష్‌స్వామి, తదితరులు పాల్గొన్నారు.

వర్మీబెడ్ల పంపిణీ

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): సీఎం కేసీఆర్ సేంద్రియ వ్యవసాయానికి అధిక ప్రాధ్యాన్యం ఇస్తూ రైతులను ప్రోత్సహిస్తున్నారని రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఖాలీద్ బాబా, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు రాములు తెలిపారు.గురువారం ఎన్కేపల్లిలో పరంపరాగత్ కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా రైతులకు డ్రమ్ములు,వర్మీబెడ్లు పంపిణీ చేశారు ఏఓఅనిత, ఏఈవోలు సౌమ్య,అంజన్న,సన్నిత్‌రెడ్డి, రైతులున్నారు.



పచ్చదనం ఆహ్లాదం

హత్నూర(సంగారెడ్డి): మండలంలోని దౌల్తాబాద్ గ్రామంలోని ప్రభుత్వ బాలుర వసతిగృహ సముదాయంలో మొక్కలు ఏపుగా పెరిగాయి. హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈ మొక్కలను నాటారు . అవి నేడు పెరిగి పలువురికి ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. చూపరులకు ఆకట్టుకుంటున్నాయి.

'గ్రామాల్లో అభివృద్ధి శూన్యం'

కొండాపూర్(సంగారెడ్డి): తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మూడున్నరేళ్లు పూర్తి అయినా గ్రామాల్లో మాత్రం అభివృద్ధి శూన్యమని టీ మాస్ మండల కన్వీనర్ రాంచెందర్ అన్నారు. గురువారం టీ మాస్ ఫోరం ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు గుంతపల్లి, తేర్పోల్, శివన్నగూడెం గ్రామాల్లో సర్వే నిర్వహించారు. టీ మాస్ మండల కన్వీనర్ రాంచెందర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. మదిర గ్రామాలు సమస్యలకు నిలయాలుగా మారాయన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ మారుస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని రాంచెందర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో టీ మాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు యాదగిరి ,టీ మాస్ నాయకులు రాజయ్య,సతీష్,మల్లేశం, శ్రీనివాస్,బాబురావు,ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



సమస్యలను తెలుసుకుంటున్న రాంచందర్

ఫయాజ్‌నగర్‌లో టీమాస్ సభ్యుల పర్యటన

సదాశివపేట(సంగారెడ్డి): ఫయాజ్‌నగర్ కాలనీ సమస్యలను పరిష్కరించాలని టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు వి. ప్రవీణ్‌కుమార్, పట్టణ చెర్మన్ కె. రాందాస్‌లు డిమాండ్ చేశారు. టీమాస్ అధ్వర్యంలో గురువారం పట్టణ ఫరిధిలోని ఫయాజ్‌నగర్ కాలనీలో పర్యటించి ప్రజాసమస్యలను పరిశీలించారు. కార్యక్రమంలో టీమాస్ నాయకులు ఎస్కే, మౌలాలి, అనిల్, సుధాకర్, పాష, అబ్దుల్ రషిద్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీపీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



సదాశివపేట(సంగారెడ్డి): టీపీఆర్టీయూ నూతన డైరీ, క్యాలెండర్‌ను గురువారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆవిష్కరించారు. టీపీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు అమరకుల లచ్చిరెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షుడు సంజీవయ్య, నాయకులు చంద్రారెడ్డి, నాగిరెడ్డి, లక్ష్మినర్సమ్మ, అంజిరెడ్డి, నర్సింహారెడ్డి, కనకరాజు, డెబోరా, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

సదాశివపేట(సంగారెడ్డి): మండల పరిధిలోని వెంకటాపూర్, ఆత్మకూర్ గ్రామాలకు చెందిన ఇద్దరు లబ్దిదారులకు గురువారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.44వేల విలువగల చెక్కులను అందజేశారు. మండల పరిధిలోని వెంకటాపూర్, ఆత్మకూర్ గ్రామాలకు చెందిన అరట్ల కృష్ణ, తుల్జన్న కుటుంబసభ్యులకు చెక్కులు పంపిణీ చేశారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

సంగారెడ్డి జోన్: నిబంధనలను అతిక్రమించి శబ్ద కాలుష్యంతో పాటు తోటి ప్రయాణికులకు ఇబ్బందిగా మారిన సైలెన్సర్‌లను ట్రాఫిక్ పోలీసులు గురువారం తొలగించారు. సీఐ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ వాహన చట్టాలను అతిక్రమించి ప్రమాణాల మేరకు కాకుండా అదనంగా శబ్ద కాలుష్యానికి పాల్పడే వాహనయాజమానులకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైన అతిక్రమించి వాహనాలను నడిపితే చర్యలు తప్పవన్నారు.

మున్సిపాలిటీలో విలీనం వద్దు

కొండాపూర్(సంగారెడ్డి): మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం కాకుండా గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. మల్కాపూర్‌లో సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.

Zone Guide

రేపటినుంచి ఉర్సు ఉత్సవాలు

సంగారెడ్డి రూరల్: పట్టణ శివారులోని సరస్వతీ శిశు మందిరం వద్ద గల ఇర్ఫానీదర్గా 15వ ఉర్సు ఉత్సవాలను ఈ నెల 6 నుంచి ప్రారంభమవుతున్నాయని దర్గా పీఠాధిపతి హకీం ఉమర్‌బీమ్ అహ్మద్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలన్నారు.

హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

హత్నూర(సంగారెడ్డి): గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య వైద్యపరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ప్రమీలనాయక్ అన్నారు. గురువారం మండలంలోని చింతలచెరువు , దౌల్తాబాద్, హత్నూర గ్రామాల్లో ఆయా ప్రాథమిక ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ఎంపీడీఓ ప్రారంభించారు. సర్పంచ్‌లు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్



సంగారెడ్డి రూరల్ : జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డిని గురువారం పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ సుమంగళి చంద్రశేఖర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో బాధ్యతలు చేపట్టిన అనంతరం శాంతిభద్రతలు నెలకొని నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరస్తులను త్వరితగతిన గుర్తించి కేసులను ఛేదిస్తున్న పోలీసులను అభినందించారు.

విద్యార్థుల శ్రమదానం

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని నందికంది గ్రామంలో గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ సేవా పథకంలో భాగంగా శ్రమదానం చేశారు.గ్రామంలో గల చోళుల కాలం నాటి రామలింగేశ్వర ఆలయ పరిసరాలలో పిచ్చిమొక్కలను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు.

ఇంటర్వ్యూ

అంశం: గ్రామీణ నీటి పారుదల



శ్రీనివాస్‌గౌడ్
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

హత్నూర(సంగారెడ్డి) :

ప్రశ్న: మండలంలో మిషన్ భగీరథ పథకం పనులు ఎలా జరుగుతున్నాయి? వివరించగలరు?

జవాబు: మండలంలో 33 గ్రామాలకు పైపులైన్‌లు రాగా 10 గ్రామాల్లో ప్రస్తుతం పైపులైన్ పనులు జరుగుతున్నాయి.

ప్రశ్న: ఎప్పటి వరకు తాగునీరు అందిస్తారు?

జవాబు: డిసెంబర్ వరకు అన్ని గ్రామాల్లో తాగునీటి పనులు పూర్తి అవుతాయి. ఆ తర్వాత ఇంటింటిని నల్లనీళ్లు ఇస్తాం.

ప్రశ్న: కొత్తగా ఎన్ని రక్షిత నీటి ట్యాంకులు నిర్మిస్తున్నారు?

జవాబు: 39 ట్యాంకులు మంజూరు అయ్యాయి. ప్రస్తుతం 23 ట్యాంకుల నిర్మాణం పనులు జరుగుతున్నాయి.

ప్రశ్న: మండలంలో తాగునీటి సమస్య ఎక్కడైన ఉందా?

జవాబు: తాగునీటి సమస్యలు లేవు. ఏదోక గ్రామంలో సమస్యలు ఉంటాయి. వాటిని సర్పంచ్‌లు చేయిస్తున్నారు.

ప్రశ్న: శిథిలావస్థలో చేరిన ట్యాంకులు ఉన్నాయా?

జవాబు: కల్పనూర్, గోవిందరాజ్‌పల్లి, సికింద్లాపూర్, కాసాల గ్రామాల్లో ట్యాంకులు శిథిలావస్థకు చేరాయి. వీటి స్థానంలో నూతనంగా నిర్మించేందుకు మంజూరు వచ్చాయి.